ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, సెప్టెంబర్ 1, 2015

TUESDAY, THE 1st SEPTEMBER, 2015

14వ శాసన సభ 5 వ సమావేశం, వాల్యూం– 9 నంబరు– 2

14TH L.A. V – SESSION, VOL- IX NO.-II

శక సంవత్సరం–1937, శ్రావణ–18

18- Sravan, 1937 – S.E.

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు– 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS, NAMPALLY
HYDERABAD - 500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ కె.సత్యనారాయణ రావు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి శ్రీ కె.రాజకుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి శ్రీ పి.నరసింహ శ్రీ బి.కమలాకర్ శ్రీమతి డా.వై.కామేశ్వరి శ్రీ ఇ. సంజీవరావు శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)
(ఐదవ సమావేశము : రెండవ రోజు)

మంగళవారం, సెప్టెంబర్ 1, 2015
సభ ఉ.గం.**09.00.**లకు ప్రారంభమైనది
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

			పుట సంఖ్య
1.	సభ సమావేశం (ఉ.గం.9.00.)	.....	5
2.	సభా కార్యక్రమం	.....	5–15
3.	సభ ముందు ఉంచిన పత్రములు	.....	16
4.	సంతాప తీర్మానాలు	.....	17 & 18
5.	స్పెషల్ స్టేటస్‌పై ప్రతిపాదన, చర్చ మరియు ఆమోదం	.....	18–106
6.	సభ వాయిదా(మ. 2.36గంటలకు)	.....	106

అనుబంధం

ప్రశ్నలు & సమాధానములు

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

14వ శాసన సభ, 5వ సమావేశము

మంగళవారం, 01వ తేది, సెప్టెంబర్, 2015

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR.SPEAKER: Now the Question Hour.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి " మీ ఓటుకు కోట్లు కోసం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను తాకట్టు పెడతారా?" ప్రత్యేక హోదా సాధిస్తామని మీ కేసుల కోసం దిల్లీలో సాగిల పడతారా?" " ప్రత్యేక హోదా ఇవ్వము అని చెప్పినా పదవుల్లో కొనసాగడానికి సిగ్గులేదా.. " " మీకు పదవులు కావాలా? రాష్ట్ర ప్రయోజనాలు కావాలా? "ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతున్నా కేంద్రంలో మీ మంత్రులను కొనసాగిస్తారా?", "అన్ని పక్షాలు ప్రత్యేక హోదావైపు,తెలుగుదేశం పార్టీ ఎటువైపు?" అని రాసివున్న ప్లకార్డులను సభలో ప్రదర్శించసాగారు)

మిస్టర్ స్పీకర్ ః మీరు సభలో పదే పదే ప్లకార్డులను ప్రదర్శించడాన్ని మానేయాలండి. It is against the rules and against the values of the House. అది కరెక్ట్ కాదు. మీరు ప్లకార్డులను తీసేయాలి సభలో ప్రదర్శించకూడదు. సభలో మీరు మాట్లాడొచ్చు కానీ ప్లకార్డులను, ప్లెక్సీలను ప్రదర్శించడం కరెక్ట్ కాదు. You are spoiling the sanctity of the House.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ నెం.1332 మినిస్టర్ ఫర్ లేబర్..

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః (మైకు లేకుండా) మేము దేని కోసం ప్లకార్డులను ప్రదర్శిస్తున్నామో చెప్పాలి కదా సార్.

మిస్టర్ స్పీకర్ ః ప్లకార్డుల ప్రదర్శనే తప్పంటుంటే, ఎందుకు ప్రదర్శిస్తున్నామో చెబుతామంటారేంటీ? That itself is wrong. Display of Placards itself is wrong. Please.

(అంతరాయం)

మీరు ఓటుకు కోట్లు అన్నారు. ఈ అంశం కూడా మీరు అజెండాలో ఇచ్చారు. We will take it at the appropriate time. దానికి మీరే కాదు, ట్రెజరీ బెంచెస్ వారు కూడా ఇచ్చారు. So, we will take it in the appropriate time. Please.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి ః(మైకు లేకుండా) మా వర్షన్‌ని మేము వినిపించాలి కదా సార్.

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. Let us go to the Question hour. ఇంకొకటి I appeal to all the members. దయచేసి వినండి.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి ః(మైకు లేకుండా) మా వర్షన్‌ని మేము వినిపించాలి కదా సార్.

మిస్టర్ స్పీకర్ ః వినిపించే అవకాశం ఉంది కదండీ. సబ్జెక్ట్ మీద మీకు మాట్లాడే అవకాశం వస్తుంది. అప్పుడు మాట్లాడండి. Not now, పైగా నిన్న క్వశ్చన్ అవర్ మాకు లేకుండా చేశారని, గౌరవ సభ్యులు చాలా మంది చెప్పారు.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి ః(మైకు లేకుండా) ఎవరు సార్?

మిస్టర్ స్పీకర్ ః రాజు గారూ.. Yesterday, you are happy for postponing the questions.

(అంతరాయం)

అట్లా కాదండీ, నిన్న ఆలస్యమైనా క్వశ్చన్ అవర్ జరగాలని కొందరు సభ్యులు కోరారు. ఇవాళ కూడా ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి. ఇంపార్టెంట్ అవకాశాలు మీకు వస్తాయి. అది కూడా మీరు కాదనుకుంటే చేయగలిగేదేముంది. దయచేసి క్వశ్చన్ అవర్‌ని నడపనివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః శ్రీకాంత్‌రెడ్డి గారూ..Yes. What do you want to say? Please be seated. Let him say something.

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి ః అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌ను వాంటెడ్‌గా పోగొట్టాలన్నది మా ఉద్దేశం కాదు. నిన్న రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులు ఏ రకంగా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రజలు ఏమి కోరుకుంటున్నారు. ప్రత్యేక హోదా వస్తే ప్రజలకు మేలు చేకూరుతుందనే దాని పైన మేము అడగటం మొదలు పెట్టాం సార్. వాంటెండ్‌గా నిన్న మధ్యాహ్నం 1.20 నిమిషాల వరకు సభను

జరగనివ్వకుండా చేసింది ఎవరు సార్? వాళ్లు చెప్పిన విధంగా (అధికార పక్షం వైపు చెయ్యి చూపుచూ) సభను నడిపించారు సార్. ఇప్పుడు కూడా మేము ఏమంటున్నాం. మా డిమాండ్ ఏదైతే ఉందో ప్రత్యేక హోదా మీద క్లారిటీనివ్వడం లేదు. ఆ క్లారిటీ అన్నది సక్రమంగా రాలేదు. ఆ క్లారిటీలో స్టేట్‌మెంట్ అన్నారు. కనీసం ముఖ్యమంత్రి గారు చదివేటప్పుడు ఆ స్టేట్‌మెంటును ముందుగా తెలియజేయకుండా, ఆ స్టేట్‌మెంటులో చదివిన అంశాల పైన మేము అడుగుతున్నాం. రెండో అంశం. ఈ రోజు కూడా మీరు స్టేట్‌మెంట్లో తీర్మానం అన్నారు. ఆ తీర్మానం అన్నది స్టేట్‌మెంట్లో కనిపించలేదు. ఒక ప్రక్కన కేంద్రంలో మంత్రులను కొనసాగిస్తూ మేము ఇక్కడి నుంచి పోరాటం చేస్తామంటే ఏ రకంగా కుదురుతుంది సార్?

మిస్టర్ స్పీకర్ ః శ్రీకాంత్‌రెడ్డి గారూ.. ప్రభుత్వం ఏం చెయ్యాలో.. ఆ పార్టీ ఏమి చెయ్యాలో మీరు చెప్పాల్సిన అవసరం లేదు.

(అంతరాయం)

దయచేసి వినండి, రెండోదేమంటే మీ వర్షన్‌ని మీరు చెప్పుకోండి, you will get your time. మీరు మాట్లాడండి మీరు చెప్పండి. కాకపోతే క్వశ్చన్ అవర్ అనేది valuable item కాబట్టి అది మిస్ కాకుండా చూడమని నా సలహా మీకు.

(అంతరాయం)

నేను చెప్పేదేమంటే, వాళ్లు చెప్పేది వాళ్లు చెబుతారు మీరు చెప్పేది మీరు చెప్పండి అంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల)ః (మైక్ లేకుండా) అది చెప్పే అధికారం మీకు లేదు. ఎంత సేపు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా మీరు మాట్లాడుతున్నారు తప్ప స్పీకర్‌గా మీరు మాట్లాడటం లేదు.

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్‌రెడ్డి గారూ.. నా బాధ్యతలను గురించి మీరు గుర్తు చెయాల్సిన అవసరం లేదు. నా బాధ్యతలను నేను సక్రమంగా నెరవేరుస్తాను. మీకు motives attribute చెయ్యడం అలవాటైపోయింది. దయచేసి అలాంటివి చెయ్యొద్దని నా సలహా. ఎందుకంటే ట్రెజరీ బెంచీల సభ్యులు వారి ఇష్యూస్ గురించి వాళ్లు మాట్లాడతారు, మీ ఇష్యూస్ గురించి మీరు మాట్లాడండి. You will get your time. నిన్న క్వశ్చన్ అవర్ జరగనివ్వనందుకు చాలా మంది సభ్యులు బాధపడ్డారు. క్వశ్చన్ అవర్‌ని జరపాల్సిందిగా నిన్న చాలా మంది సభ్యులు కోరారు.

(అంతరాయం కొనసాగింది)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): ఇంతకంటే ఘోరం మరొకటి లేదు అధ్యక్షా నిన్న కూడా క్వశ్చన్ అవర్ జరగలేదు. చాలా ఇంపార్టెంట్ మొత్తం మిస్ అయిపోయాయి. ఈరోజు కూడా బోగాపురం విమానాశ్రయం గురించి ఈ క్వశ్చన్స్ అన్నీ ఉన్నాయి. ఈ పార్టీ కావాలని, ఇది వరకు తల్లి కాంగ్రెస్ పిల్ల కాంగ్రెస్ అంటే డిఫరెంట్ డిఫరెంట్ పార్టీలు అనుకున్నాను. కానీ ఇప్పుడు చూస్తే ఈ రెండు పార్టీలు ఒకే కోవకు చెందినవనేది నా ఉద్దేశం. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదు. ఇదేంటి అధ్యక్షా క్వశ్చన్ అవర్ జరగనివ్వకపోవడం ఏమిటి? రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి, ఆ సమస్యల మీద స్పందించకుండా, ఈ క్వశ్చన్ అవర్‌ని ఆపడం ఇదెక్కడి దౌర్భాగ్యం అధ్యక్ష. ఇంతకంటే ఘోరం మరొకటి లేదు. వీళ్ల మీద చాలా తీవ్రమైన చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇది చాలా అన్యాయం. చట్టసభలో చాలా అవమానకరమైన పరిస్థితిని క్రియేట్ చేస్తున్నారు. ఇది ఏ మాత్రం సహించం, మేము భారతీయ జనతా పార్టీ తరఫున దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. నిన్న ఏదో జరిగింది, ప్రత్యేక హోదా గురించి మాట్లాడటానికి సమయం ఉంది. దానికి సమయాన్ని కేటాయించారు. ఆ కేటాయించిన సమయాన్ని వాడుకోవాలి తప్ప, ఈ విధంగా క్వశ్చన్ అవర్‌ను పాడుచేయడం ఎంతమాత్రం సబబు కాదు. తమరి ద్వారా జగన్మోహన్‌రెడ్డి గారిని కోరేదేమంటే, దయచేసి క్వశ్చన్ అవర్‌ని కంటిన్యూ చేసిన తర్వాత ప్రత్యేక హోదా మీద చర్చ జరపడానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ విధంగా చేయాల్సిందిగా నేను కోరుతున్నాను. ప్రజలందరూ చూస్తున్నారు. వీళ్లేదో హీరోలు అయిపోవాలని చూస్తే జీరోలు అయిపోతారు. ఆంధ్రప్రదేశ్ పౌరులు ప్రతి ఒక్కరు చూస్తున్నారు. ప్రత్యేక హోదా అనేది ఇవ్వడమో, ఏమి చేస్తారో అని వేచి చూడవలసిన అవసరం ఉంది. అంతేగాని ఆ పేరు చెప్పి ఈ సభను జరగకుండా చేసి అప్రతిష్టపాలు చేయడమనేది ఏ మాత్రం సబబు కాదు. దయచేసి దీనిని మీరు చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ మాత్రం దీనిని సహించడం కుదరదు. ఎందుకంటే నిన్న కూడా చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్స్ ఉన్నాయి. ఈ రోజు కూడా వాళ్లు వేసిన క్వశ్చన్ ఉంది. వారి సభ్యుడు సుజయ్ కృష్ణ రంగారావు గారు వేసిన ప్రశ్న ఉంది. ఆ ప్రశ్నను మానేసి..

(అంతరాయం)

అరే.. కొంత టైమ్ ఇవ్వండి. ఒక half an hour time ఇవ్వండి. మీరు గొడవ చేసుకోవాలంటే బయటకు వెళ్లి గొడవ చేసుకోవచ్చు. అంతేగాని సభలో గొడవ చేయడం ఏమిటి? చాలా అన్యాయం. దీని మీద మీరు తీవ్రమైన చర్య తీసుకోకపోతే, ఇలా చూస్తూ ఉంటే ఈ సభ అయిదు రోజులు కూడా సాగేటట్లు లేదు. 15 రోజులు కావాలని అడిగిన ప్రయోజనం లేదు. ప్రత్యేక హోదా మీద స్పందించాల్సిన అవసరం ఉంది స్పందిస్తారు. ప్రభుత్వం స్పందిస్తుంది. భారతీయ జనతా పార్టీ తరఫున మేము కూడా స్పందిస్తాం. ఇది వరకు

చట్టసభల్లో లోక్ సభలో కామ్‌గా కూర్చొని ఏమీ చేయకుండా ప్రత్యేక హోదా అనేది రాష్ట్ర విభజన బిల్లులో చేర్చకుండా, ఈ రోజు వచ్చి, ప్రత్యేక హోదా గురించి ఈ రోజు తెలిసిందా?

2/9-10 AM

రాష్ట్ర ప్రభుత్వానికి ఏది చెయ్యాలో, ఏది చెయ్యకూడదో అనే విషయాన్ని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రత్యేక హోదానా, ప్రత్యేక ప్యాకేజీనా అనే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. లేదంటే ప్రత్యేక హోదాతో పాటు ప్రత్యేక ప్యాకేజీ రెండు కలిపి కూడా వచ్చే అవకాశాలను కూడా కొట్టిపారేయలేం. రెండు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కేందుకు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోది గారు ఇచ్చే అవకాశాలున్నాయి. అంతేగానీ ఈ చట్టసభల్లో ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన అన్ని విషయాలు చర్చించడానికి అవకాశం ఉన్నప్పటికీ కూడా ఈ విధంగా క్వశ్చన్ అవర్‌ను అడ్డుకోవడమనేది గౌరవ ప్రతిపక్షనాయకుడైన శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి గానీ, వారి పార్టీ సభ్యులకు గానీ ఏ విధంగా సమంజసం కాదు. క్వశ్చన్ అవర్‌ను అడ్డుకోవడమనేది చాలా అన్యాయం. దీనిపైన మీరు ప్రత్యేక దృష్టిసారించి స్పందించాల్సిన అవసరముంది.

("1. మీ ఓటుకు కోట్లు కేసు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తాకట్టు పెడాతారా? 2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా కేంద్రంలో మీ మంత్రులు కొనసాగతారా? 3. ప్రత్యేక హోదా సాధిస్తామని మీ కేసుల కోసం దిల్లీలో సాగిలపడతారా? 4. ప్రత్యేక హోదా ఇవ్వమని చెప్పినా పదవుల్లో కొనసాగడానికి సిగ్గులేదా? 5. మీకు పదవులు కావాలా..... రాష్ట్ర ప్రయోజనాలు కావాలా? 6. అన్ని పక్షాలు ప్రత్యేక హోదా వైపు తెలుగుదేశం ఎటువైపు?" అని వ్రాసిన ప్లకార్డ్స్ చేతబూని ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, సి.రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి, శ్రీమతి ఉప్పులేటి కల్పన, శ్రీమతి గౌరు చరితా రెడ్డి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి వి. కళావతి, శ్రీమతి వి.రాజేశ్వరి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, కొడాలి వెంకటేశ్వరరావు (కొడాలి నాని), డా. ఎ.సురేష్ , చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పోడియం వద్దకు చేరి "కేంద్రంలోని మంత్రులు రాజీనామా చేయాలి", "We want Justice" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి రామకృష్ణుడు గారు.....

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక శాఖామంత్రి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షానికి మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాం. దయచేసి క్వశ్చన్ అవర్‌ను నడవనివ్వండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి అంతరాయం కొనసాగింపు)

క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత నిన్నటి స్టేట్‌మెంట్ ఏదైతే ఇన్‌కంప్లీట్ ఉందో, ఆ స్టేట్‌మెంట్‌ను కూడా కంప్లీట్ చేయడం జరుగుతుంది. తరువాత ఆ స్టేట్‌మెంట్ పైన డిబేట్ ఉంటుంది. ఆ డిబేట్ జరిగే సందర్భంలో గౌరవ ప్రతిపక్షనాయకుడు మాట్లాడవచ్చు. నిన్న కూడా ఈ విధంగానే ప్రవరిస్తూ సభను అడ్డుకున్నారు. మళ్లీ ఈరోజు కూడా అదే విధంగా సభలో ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ నినాదాలు చేసి సభకు అంతరాయం కల్గిస్తున్నారు. ప్రతిపక్ష సభ్యులకు అది తగదు. మరొకసారి మీ ద్వారా అప్పీల్ చేస్తున్నాను. దయచేసి క్వశ్చన్ అవర్‌ను జరగనివ్వండి. కనీసం ముందస్తు నోటీస్ కూడా ఇవ్వకుండా ఈ విధంగా "వెల్" లోకి వచ్చి సభలో గందరగోళం సృష్టించాలనుకోవడం ఏ విధంగాను సబబు కాదు. వైఎస్ఆర్‌సీపి ఒక గందరగోళం పార్టీ. పబ్లిక్ ఇష్యూస్ పైన డిస్‌కస్ చేయాలనే ఆలోచన ఈ గందరగోళం పార్టీకి లేదు. కానీ, పబ్లిక్ ఇష్యూస్‌ను కనుక సభలో డిస్‌కస్ చేస్తే గతం లోని వీళ్ల బండారమంతా బయటకు వస్తుందనే భయం గుప్పిట్లో ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపి పార్టీ ఉంది. నిన్న కూడా క్వశ్చన్ అవర్‌ను జరగనివ్వకుండా అడ్డుపడ్డారు. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక హోదా అంశంపైన ప్రభుత్వం తరపున స్టేట్‌మెంట్ ఇచ్చే సందర్భాన్ని కూడా అడ్డుకున్నారు. మళ్లీ అదే విధమైన విధానాన్ని ఈరోజున కూడా కంటిన్యూ చేస్తున్నారు. చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్స్, సబ్జక్ట్స్ చర్చకు ఉన్నాయి. సభలోని అందరు సభ్యులకు సంబంధించిన క్వశ్చన్స్ అజెండాలో ఉన్నాయి. కానీ, క్వశ్చన్ అవర్‌ను కూడా అడ్డుకునే ప్రయత్నం గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు చేస్తున్నారు. క్వశ్చన్ అవర్‌ను అడ్డుకోవడం తగదు. కనీసం ముందస్తుగా ఒక నోటీస్ అయినా ఇవ్వకుండా ఈ విధంగా "వెల్" లోకి వచ్చి సభను అడ్డుకోవడమనేది సభా సాంప్రదాయాలకు వ్యతిరేకం.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి అంతరాయం కొనసాగింపు)

అందుచేత సభా సాంప్రదాయాలను కూడా గౌరవించేటటువంటి పార్టీ ఈ ప్రతిపక్షపార్టీ కాదు. సభ సజావుగా జరగడానికి కూడా సహకరించేటటువంటి పార్టీ ఈ ప్రతిపక్షపార్టీ కాదు. ఇదొక గందరగోళం పార్టీ తప్ప మరొకటి కాదు. దయచేసి సభ సజావుగా జరగడానికి కోఆపరేట్ చేయండి. క్వశ్చన్ అవర్ కంప్లీట్ కాగానే మళ్లీ నిన్న ఇన్‌కంప్లీట్‌గా ఉన్న స్టేట్‌మెంట్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు కంప్లీట్ చేస్తారు. దాని మీద మీరు డిబెట్ చేయండి. అందుకు తగ్గట్టుగా మేం ఆన్సర్ కూడా చెబుతాం.

అధ్యక్షా, ఈరోజున సభలో గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులు చేసే గందరగోళాన్నంతా కూడా ప్రజలు చూస్తున్నారు. సరైన సమయంలో సరైన విధంగా ప్రజలు ప్రతిపక్షానికి గుణపాఠం చెబుతారు. ఇప్పటికే ప్రజలు మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఆ ప్రతిపక్షంలో కూర్చున్నందుకు కూడా ఆ స్థానానికి విలువలేకుండా మీరు ప్రవర్తించడమనేది మంచి సాంప్రదాయం కాదు. మీ ప్రవర్తన రాజ్యాంగానికి, ఈ హౌస్ యొక్క సాంప్రదాయానికి

వ్యతిరేకంగా ఉంది. సాంప్రదాయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి పార్టీ ప్రతిపక్షపార్టీ. ఈ విధమైన గందరగోళం సృష్టించేందుకు ప్రతిపక్షపార్టీ ప్రయత్నం చేస్తే ప్రభుత్వం కూడా అందుకు తగ్గట్టుగా సరైనటువంటి సమాధానం చెప్పే సమయం వస్తుంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: దయచేసి వినండి. అసెంబ్లీ రెగ్యులర్ అజెండాలో క్వశ్చన్ అవర్ చాలా ముఖ్యమైనది. ప్రతి ప్రశ్న, ప్రతి సమాధానం చాలా ముఖ్యం. ఒక స్పీకర్‌గా ఒకరిని అపోజ్ చెయ్యాల్సిన అవసరం, ఒకరిని సపోర్ట్ చెయ్యాల్సిన అవసరం నాకు లేదు. దయచేసి స్పీకర్ స్థానానికి motives attribute చెయ్యొద్దని కోరుతున్నాను. వారి పట్ల ఎంత బాధ్యత ఉందో మీ పట్ల కూడా అంతే బాధ్యత నాకు ఉంటుంది. కాబట్టి మీరు క్వశ్చన్ అవర్‌ను నడవనివ్వండి. క్వశ్చన్ అవర్ తరువాత సంతాప తీర్మానం ఉంది. పేపర్స్ లెయిడ్ చెయ్యాల్సిన అవసరముంది. ఆ తరువాత స్టేట్‌మెంట్ కంప్లీట్ చెయ్యాల్సి ఉంది. నిన్న స్టేట్‌మెంట్ ఇన్‌కంప్లీట్‌గా ఉంది. స్టేట్‌మెంట్ కంప్లీట్ అయిన తరువాత మీరు మాట్లాడండి. You will have your time. ఎన్నో అంశాలు మీరిచ్చే అజెండాలో ఉన్నాయి. కానీ, ఒక అంశాన్ని కూడా మీరు చర్చకు రానీయకుండా చెయ్యాలనుకోవడం వల్ల ఎవరికి కూడా ప్రయోజనం చేకూరదు. దయచేసి నా మాట వినండి. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత పోడియం వద్ద నుంచి అంతరాయం కొనసాగింపు)

ఏమైనా మీరు మాట్లాడతారా? మీరెవరైనా మాట్లాడతారా? Do you want to speak anything?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి జగన్మోహన్ రెడ్డి గారు.....

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియంను వదిలి వారి వారి స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ప్రత్యేక హోదా అనే అంశం రాష్ట్రాన్ని కుదిపేస్తున్న అంశం. నిజంగానే ఇదేదో ప్రత్యేక హోదా కోసం మేం పోరాటం చేస్తుంటే ఏదైనా అడ్వాంటేజ్ వచ్చేది మీకే. అయినా కూడా స్పందించడం లేదు. మీకే అడ్వాంటేజ్ వస్తుందని తెలిసినా కూడా రాజకీయాలకు అతీతంగా మేం సహకరిస్తున్నాం. ముందుండి మేం పోరాటం చేస్తున్నాం.

అధ్యక్షా, నిన్నటి రోజున అసెంబ్లీ సమావేశాలు మొదలైనాయి. కానీ, ప్రత్యేక హోదా అంశంపైన సభలోచర్చ జరిగింది కేవలం అర్ధగంట సేపు మాత్రమే. నిన్న మధ్యాహ్నం గం.1.30ని.లకు చంద్రబాబునాయుడుగారు వచ్చారు. గం.1.30ని.లకు చర్చ మొదలుపెట్టారు. 2.00 గంటలకు అసెంబ్లీని మూసేశారు. ఒక రోజంతా అయిపోయింది. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన మాటలకు, ఆయనిచ్చిన నోట్‌కు సంబంధమే లేదు. నోట్‌లో ఉన్న అంశాలు వేరే, ఆయన మాట్లాడిన అంశాలు వేరే. ఇవాళ కూడా నేను ఏమి చెబుతున్నానంటే, సభ జరిగేది, మనకుండేది కేవలం ఐదే ఐదు రోజులని మీరే అంటున్నారు. ఇప్పటికే ఒక రోజు అయిపోయింది. ప్రత్యేక హోదా అనే సబ్జక్ట్ చాలా ఇంపార్టెంట్ సబ్జక్ట్ కాబట్టి దయచేసి, suspend everything else and start with discussion on 'Special Category Status to the State of Andhra Pradesh.' ఆయనని స్టేట్‌మెంట్‌ను చదవమని చెప్పండి. ఆయన ఇచ్చే స్టేట్‌మెంట్ పూర్తిఅయ్యాక, దానిపైన చర్చలోకి పోదాం. ఈ టాపిక్ అయిపోయిన తరువాతనే మిగిలిన ఏ టాపిక్‌నైనా పట్టుకుందాం. ఇంతకన్నా crystal clearగా చెప్పే పరిస్థితి మరొకటి ఉండదు. కానీ, ఇక్కడేమి జరుగుతుందంటే ప్రత్యేక హోదా అనే టాపిక్‌ను సభలో జరగనివ్వకుండా, ప్రత్యేక హోదా అనే అంశాన్ని చివరి టాపిక్‌గా అజెండాలో తీసుకుపోయి, చివరి అర్ధగంట సేపు మాత్రమే ఆ టాపిక్‌కు కేటాయించి, ఆ అర్ధగంట సమయంలో కూడా అవాకులు, చవాకులు పేలుతూ, చివరకు అసలు చర్చే లేకుండా ఇలా ఎన్ని రోజులు చేస్తారు? దయవుంచి, Our demand is to suspend everything else and take up this topic for discussion. ప్రత్యేక హోదా అనే అంశంపైన చంద్రబాబు నాయుడు గారిని స్టేట్‌మెంట్‌ను చదవమని చెప్పండి. ఆ స్టేట్‌మెంట్ పూర్తి అయిన వెంటనే చర్చలోకి వెళ్లిపోదాం. Suspend everything else. క్వశ్చన్ అవర్ గానీ, ఇంకొకటి గానీ అవసరం లేదు. మీరిచ్చింది ఐదే ఐదు రోజులైనప్పుడు ఎలా అన్నీ సాధ్యమవుతాయి. లేదంటే ఐదు రోజుల సమయానైనా పెంచండి. ఐదు రోజులను కాస్తా పదిహేను రోజులు సభ జరిగేట్టుగా మీరు చూడవల్సిందిగా మేం డిమాండ్ చేస్తున్నాం. పదిహేను రోజులకైనా సభా సమయాన్ని పెంచండి. లేదా suspend everything else and start of this discussion. ఏదో ఒకటి చేయండి.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు..... ఐదు రోజులు కాదు, పదిహేను రోజులు కాదు, ఇరవై రోజులు సభను నడపాలన్నా బి.ఎ.సి.లో మీరు వచ్చి మాట్లాడిన తరువాత బి.ఎ.సి. ఏది డిసైడ్ చేస్తుందో అన్ని రోజులు సభను నడపడానికి నాకేమి అభ్యంతరం లేదనేది మొదటి అంశం. రెండవది ఇవాళ మీకు ప్రత్యేక హోదా అనే అంశం ప్రధానమైనది. అ అంశం కేవలం మీకే కాదు, ఈ హౌస్ మొత్తానికి కూడా ప్రధానమైన అంశమే. ప్రత్యేక హోదా అనే అంశం ప్రజలందరికి కూడా అవసరమే. అందులో ఎటువంటి డిస్‌ప్యూట్ లేదు. కానీ, ఇవాళ మీకు మాట్లాడేందుకు sufficient time ఉంది. క్వశ్చన్ అవర్ జరిగితే చాలా మందికి చాలా అంశాలకు సంబంధించిన సమాచారం దొరుకుతుంది. క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత ప్రత్యేక హోదా అనే అంశం పైన మీరు ఎంత సమయమైనా మాట్లాడవచ్చు. కాబట్టి ప్రభుత్వం

ఈరోజున ప్రత్యేక హోదా పైన స్టేట్‌మెంట్ ఇస్తుంది. ఆ తరువాత మీకు మాట్లాడే అవకాశం పూర్తిగా ఉంటుంది. దానికి అంత పట్టింపు, పట్టుదల అవసరం లేదనేదే మీకు నా సూచన.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: మాట్లాడండి ఫైనాన్స్ మినిస్టర్ గారు.....

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు సభలో మాట్లాడేటటువంటి విధానం కూడా మార్చుకోవాలి. "అవాకులు, చవాకులు" అనేటటువంటి మాటలు unparliamentary language. ప్రతిపక్ష నాయకులకు అది కూడా తెలియకపోతే ఎట్లా?

అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడికి మన బిజినెస్ రూల్స్ తెలియవు. కౌల్ అండ్ షక్టర్ పుస్తకంలో ఉన్నటువంటి సారాంశం తెలియదు. అదే విధంగా ప్రవర్తన తెలియదు. మాట్లాడటం తెలియదు. అదే విధంగా ఈ విధంగా ఉండే ప్రతిపక్ష నాయకులు సభలో ఉండటమనేది చాలా బాధాకరమైనటువంటి విషయం.

రెండవది మీకు తెలుసు. వారికి కూడా తెలుసు. గౌరవ సభ్యులందరికి సంబంధించినది క్వశ్చన్ అవర్ అనేది. ఆ విషయం అందరికి తెలుసు. క్వశ్చన్ అవర్ ఉండాలా లేదా అనే అంశంపైన గౌరవ సభ్యులందరి అభిప్రాయం తెలుసుకోండి. మాకు క్వశ్చన్ అవర్ అవసరం లేదని చెప్పడానికి ఈయనకేం అధికారం ఉంది? This is the property of the House. Question Hour is the property of the House. హౌస్ డిసైడ్ చేయాల్సిందే తప్ప వీళ్లు కాదు. మాకు క్వశ్చన్ అవర్ అవసరం లేదని ప్రతిపక్ష నాయకులు చెబుతున్నారు. క్వశ్చన్ అవర్ అవసరం లేకుంటే బయటకు వెళ్లండి. క్వశ్చన్ అవర్ మాకు కావాలి. మేం చేసుకుంటాం. మళ్లీ కావాలనుకుంటే ప్రత్యేక హోదా అనే అంశంపైన ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు హౌస్‌కు మీరు రండి. అంతేగాని, మీరు క్వశ్చన్ అవర్ అవసరం లేదని చెప్పడానికి వీలుపడదు. ఈనాటి క్వశ్చన్స్‌లో మీ పార్టీకి చెందినవి కేవలం రెండే క్వశ్చన్స్. మిగిలిన ఎనిమిది క్వశ్చన్స్ తెలుగుదేశం పార్టీ సభ్యులకు సంబంధించినవి. రూలింగ్ పార్టీకి సంబంధించిన క్వశ్చన్స్. అందువల్ల మీకు క్వశ్చన్స్ అవసరం లేదనుకుంటే మానేయండి. అంతేగాని, సభ్యులందరికి కూడా అవసరం లేదని చెప్పడానికి మీరెవరు? No. You can't take the right of the Members. This House has got the every right to discuss the Question Hour. మాకు క్వశ్చన్ అవర్ పెట్టండి. క్వశ్చన్ అవర్‌లో డిస్‌కస్ చేయండి. క్వశ్చన్ అవర్ పూర్తి అయినాక, స్పెషల్ స్టేటస్ అనే అంశంపైన ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది. మేమంతా మీకు కోఆపరేట్ చేస్తాం. తద్వారా మీకే అడ్వాంటేజ్ జరుగుతుంది.

అధ్యక్షా, మీకంటే ఎక్కువగా మేం స్పెషల్ స్టేటస్ గురించి ప్రయత్నాలు చేశాం. మీరు అందుకు ప్రయత్నం చేయడం లేదు. కానీ, ఎప్పటికైనా మేం సాధించడానికి ప్రయత్నాలు చేస్తాం. జీరో అవర్ అవసరం లేదు, క్వశ్చన్ అవర్ అవసరం లేదంటూ మీలాగా మేం అనడం లేదు. మీరెవరు చెప్పడానికి? మీ సలహా మాకు అక్కర్లేదు. మీదంతా కుమ్మక్కయ్యేటటువంటి సలహా. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి 11 Charge sheets ను కప్పిపుచ్చుకోవడానికి మీరు చేసేటటువంటి ప్రయత్నాల్లో ఇది ఒకటి కాదా అని నేను ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. కాబట్టి, Question House is our right. క్వశ్చన్ అవర్‌ను కంప్లీట్ కానివ్వండి. ఆ తరువాత స్పెషల్ స్టేటస్ పైన గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు.

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ కె.సర్వేశ్వరరావు, ఎ.సురేష్, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీమతి ఉప్పులేటి కల్పన తదితరులు పోడియం వద్దకు చేరి "We want justice" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్: గౌరవ సభ్యులందరికి కూడా నేను ఒకటే చెబుతున్నాను. మీ లీడర్ మాట్లాడితే మీరందరూ కూర్చుంటారు. అదే స్పీకర్ గానీ, అధికార పార్టీ సభ్యులు గానీ మాట్లాడితే మీరు అడ్డుకుంటున్నారు. ఇదేం పద్ధతండి? Please, go and sit. Please go back to your seats.

ఇందాక జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడేటప్పుడు అందరు కూడా విన్నారు. ఇప్పుడు నేను మాట్లాడుతున్నప్పుడు కూడా మీరు వినాలి కదా? ఈ విధంగా మీరు ప్రవర్తిస్తే ఎట్లాండి? చెప్పండి మీరు? ఇది పద్ధతి కాదు.

3/9-20 AM

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ः గౌరవ సభ్యులందరకీ చెబుతున్నాను, మీ లీడరు మాట్లాడితే అందరూ కూర్చుంటారు. స్పీకరు కాని, సభ్యులు కాని మాట్లాడితే అడ్డుకుంటారు. ఇది ఎట్లా పద్ధతండీ, ప్లీజ్.. దయచేసి కూర్చోండి. Please go and sit. Please go back to your seats. దయచేసి కూర్చోండి.

(ప్రత్యేక హోదాపై చర్చజరగాలి అంటూ పోడియం ముందున్న సభ్యులచే సభకు అంతరాయం. "We want justice, we want justice" అంటూ నినాదాలు చేయసాగారు.)

MR.SPEAKER: Please go back to your seats. దయచేసి కూర్చోండి. జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడేటప్పుడు చివరిమాట వరకు విన్నారు. వీళ్లు కూడా మాట్లాడితే వినాలి కదా మీరు. ఇది ఎట్లా పద్ధతో? మీరు వినండి, ప్లీజ్..

(అంతరాయం)

అన్నీ మాట్లాడుదాం, దయచేసి కూర్చోండి. ప్లీజ్.. ప్లీజ్.. బుచ్చయ్యచౌదరి గారు..

శ్రీ జి.బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి–రూరల్)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు జగన్మోహన్‌రెడ్డి గారికి తమద్వారా విషయాన్ని గుర్తుచేస్తున్నాను. గత శాసనసభ సమావేశాల్లో మేము కొన్ని ప్రశ్నలు లేవనెత్తాం. దురదృష్టవశాత్తు వారి Adjournment Motion గొడవల్లో ప్రశ్నలకు సమాధానం చేయబడలేదు. ఆ తరువాత ఇండ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై వివరణ కావాలని మేము కోరాం. ఆరోజు వివరణ ఇచ్చిఉంటే, అవకతవకలపై విచారణ జరిపి సరిచేసేందుకు వీలుండేది.

(అంతరాయం)

కాని, తరువాత వ్రాత పూర్వక సమాధానాలు వచ్చాయి. అందులో అవునూ, కాదు.. విజిలెన్స్ కమీషన్ విచారణ చేసి కొన్ని వేలకోట్ల రూపాయలు దోపిడీ జరిగిందని తెలిపితే, మాకు వచ్చిన సమాధానాలలో ఎక్కడా అన్యాయం జరుగలేదని వచ్చింది.

MR.SPEAKER: Please.

శ్రీ జి.బుచ్చయ్యచౌదరి ః అదే డిబేట్ జరిగి ఉంటే, సక్రమంగా విచారణ జరిగి ఉంటే, అవకతవకలన్నీ సరిచేసేదానికి వీలుండేది. అందువలన ప్రశ్నోత్తరాలు అనేది అందరి శాసనసభ్యుల హక్కు. దానిని హరించడం సరైనది కాదు. రోజూ ఇదేవిధంగా వాయిదా తీర్మానమనో, ప్లకార్డులు తీసుకొచ్చే పోడియంను చుట్టుముట్టి ప్రశ్నోత్తరాల సమయాన్ని దుర్వినియోగం చేయడం దుర్మార్గం, ఇంతకంటే అక్రమ కార్యక్రమం మరొకటి లేదు.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్.. దయచేసి కూర్చోండి.

MR.SPEAKERः Now, the House stands adjourned for 15 minutes.

(The House then adjourned at 9-22 AM for 15 minutes)

4/10-10 AM

(విరామం తర్వాత సభ ఉ.10.18 నిమిషాలకు మరల సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

* * *

MR. SPEAKER: All questions are deemed to have been answered. (Enclosed as Annexure)

All Papers included in the agenda are deemed to have been laid and placed on the Table.

PAPERS LAID:

1) A copy in each of the 40th, 41st and 42nd Annual Reports of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the years 2010-11, 2011-12 and 2012-13 as required under Sections 619-A(3) of the Companies Act, 1956.

PAPERS PLACED:

1) A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 31st August, 2015.

(ఈ సందర్భంలో భారతీయ జనతాపార్టీ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ప్రశ్నోత్తరాల సమయాన్ని తీసేయడమనేది అంత మంచి సంప్రదాయం కాదు. నిన్న కూడా ప్రశ్నోత్తరాల సమయం లేకుండా అయిపోయింది. ఈరోజు ఆల్‌మోస్ట్ గం.1.18 నిమిషాలు డిబేట్‌తోనే సరిపోయింది. మనం సాధించినది ఏమీ లేదు. దయచేసి రేపట్నుంచి అయినా ప్రశ్నోత్తరాల సమయం ఉండేటట్లుగా చర్యలు తీసుకోవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాము. అట్లాగే, ప్రతిపక్ష నాయకుడు గౌరవనీయులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని కూడా సభ సజావుగా సాగటానికి సహకరించవలసిందిగా కోరుతున్నాము. ఎందుకంటే నిన్న కూడా చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. ఇవాళ కూడా మంచి ప్రశ్నలున్నాయి. ఇవాళ కూడా మంచి ప్రశ్నలు మిస్సయిపోయాయి. ప్రశ్నోత్తరాల సమయాన్ని ఈవిధంగా తీసేయడం అనేది మేము వ్యతిరేకిస్తున్నాము.

(ప్రతిపక్షం నుంచి క్వశ్చన్ అవర్ తీసేయలేదు అన్న మాటలు వినిపించాయి)

మిస్టర్ స్పీకర్ః అజెండాలో ఉన్న ఐటమ్స్ మొత్తం జరపాలన్నదే నా ఉద్దేశం. దానికి మీ సహకారం కూడా కావాలి. ఎవరికున్న రీజన్స్ వాళ్లకుంటాయి. Now, let us take up the Condolence Motions.

5/10-20 AM

సంతాప తీర్మానాలు (సభాపతి స్థానం నుండి)

1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ రాంభూపాల్ చౌదరి గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ రాంభూపాల్ చౌదరి గారు 1983-84, 1985-89 మరియు 1989-94 కాలంలో కర్నూలు జిల్లా కర్నూలు శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. 2015వ సంవత్సరం, ఏప్రిల్ 8వ తేదీన పరమపదించారు.

2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మద్దుకూరి నారాయణ రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ మద్దుకూరి నారాయణ రావు గారు 1972-78 కాలంలో ఒంగోలు జిల్లా, మరియు 1978-83 కాలంలో ప్రకాశం జిల్లా పరుచూరు శాసనసభ నియోజకవర్గాల నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. 2015వ సంవత్సరం, మే 5వ తేదీన పరమపదించారు.

3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పట్రా ప్రకాశరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ పట్రా ప్రకాశరావు గారు 1989-94 మరియు 2004-09 కాలంలో నెల్లూరు జిల్లా గూడూరు శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2015వ సంవత్సరం, మే 5వ తేదీన పరమపదించారు.

4) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పసల పెంచలయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ పసల పెంచలయ్య గారు 1989-94 కాలంలో నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు.

వీరు 1977వ సంవత్సరంలో తిరుపతి నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి గారి మంత్రివర్గంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. వీరు 2015వ సంవత్సరం, జూన్ 8వ తేదీన పరమపదించారు.

5) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ బాట్టం శ్రీరామమూర్తి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ బాట్టం శ్రీరామమూర్తి గారు 1962-67, 1972-78 మరియు 1978-83 కాలంలో విజయనగరం మరియు పరవాడ శాసనసభ నియోజకవర్గాల నుండి ప్రాతినిధ్యం వహించారు. శ్రీ పి.వి.నరసింహారావు, శ్రీ జలగం వెంగళరావు,శ్రీ టి.అంజయ్య మరియు శ్రీ కోట్ల విజయ భాస్కర రెడ్డి గారి మంత్రివర్గంలో విద్య, సాంస్కృతిక, ఎస్సీ మరియు ఎస్టీ సంక్షేమం మరియు దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు వహించారు. వీరు 1984 సంవత్సరంలో విశాఖపట్నం నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు పత్రికా రంగంలో కూడా విశేష కృషి చేశారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. 2015వ సంవత్సరం, జూలై 6వ తేదీన పరమపదించారు.

6) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కురచా రామునాయుడు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ కురచా రామునాయుడు గారు 1978-83 కాలంలో విశాఖపట్నం జిల్లా మాడుగుల శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. 2015వ సంవత్సరం, ఆగస్టు 26వ తేదీన పరమపదించారు.

వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి మృతికి సంతాప సూచకంగా ఈ సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తుంది.

(వారి మృతికి సంతాప సూచకంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

MR. SPEAKER : Now, Statement by the Hon'ble Chief Minister.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఈ స్పెషల్ స్టేటస్ పైన నిన్న మనం చర్చ ప్రారంభించుకోవడం, కొంతవరకు నేను మాట్లాడిన తర్వాత, కొన్ని కారణాల వల్ల మధ్యలో నిలిచిపోవడం జరిగింది. అందువల్ల ఇప్పుడు దానిని కంటిన్యూ చేయడం జరుగుతున్నది.

అయితే ఈరోజు రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ రాదనే ఆవేదనతో, భవిష్యత్ కూడా దెబ్బ తింటుందనే బాధతో ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వచ్చింది. అలాంటి వారందరికీ కూడా నేనొక విజ్ఞప్తి చేస్తున్నాను. అన్నివిధాలా ప్రయత్నం చేస్తాం. దయచేసి మీరందరూ కూడా ఎమోషన్స్‌కు లోనుకాకుండా సంయమనం పాటించాల్సిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే మాదిరిగా ఈరోజు ఈ స్పెషల్ స్టేటస్ గురించి, అదేవిధంగా ఈ స్పెషల్ స్టేటస్ అన్న అంశం ఎందుకొచ్చిందీ, విభజనలో ఏం చెప్పారు, విభజన జరిగిన తీరు..., ఇవన్నీ కూడా ఒక్కసారి ఆలోచించుకుంటే తప్ప మొత్తం కాంప్రిహెన్సివ్ పిక్చర్ రాదు. ఇక్కడ సభలో ఉండే సభ్యులకు, అదేవిధంగా రాష్ట్రంలో ఉండే ప్రజలకు కూడా ఈ సమస్యపైన పూర్తి అవగాహన రావల్సిన అవసరముంది. అందుకనే మీరు ఒకసారి చూస్తే, నేను ఎన్నోసార్లు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఒక హేతుబద్ధత లేకుండా, ఒక పద్ధతి లేకుండా, ఇష్టానుసారంగా ఆరోజు విభజన చేశారు. నేను బ్రీఫ్‌గానే చెబుతున్నాను. ఆరోజు ప్రజలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోలేదు. ఇంతవరకు భారతదేశంలో విభజన జరిగినప్పుడు అందరి స్టేక్‌హోల్డర్స్‌ని, కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవడం, వారి సమస్యలను వినడం, ఆ తర్వాతనే అందరికీ న్యాయం చేసి, విభజన చేశారు తప్ప, ఏకపక్ష నిర్ణయం ఎప్పుడూ జరగలేదు. అలాంటిది ఫస్ట్ టైమ్ మన రాష్ట్రంలో జరిగింది. ఇంకోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి ఆలోచిస్తే, ఒకప్పుడు తమిళనాడులో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్‌ని, పొట్టి శ్రీరాములుగారు ఆరోజు త్యాగం చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారంటే, స్టేక్‌హోల్డర్స్ అందరితో మాట్లాడారు. ఒకసారి కాకుండా, అనేకసార్లు మాట్లాడిన తర్వాత, ఆ విభజన జరిగింది. ఇటీవల మూడు రాష్ట్రాల విభజన జరిగితే, ఉత్తరాంచల్ గానీ, జార్ఖండ్ గానీ, చత్తీస్‌ఘడ్ గానీ..., ఈ మూడింటి విషయంలో కూడా అదే పాలసీని evolve చేశారు. మొట్టమొదటిసారిగా యు.పి.ఎ. ప్రభుత్వం ఆర్టికల్-3 ని ఉపయోగించారు. ఇవన్నీ కూడా మనకు తెలిసినవే. అందరం గట్టిగా ఫైట్ చేశాం, పోరాడాం, కానీ మొండి వైఖరితో రాజకీయ ప్రయోజనాల కోసం ఆరోజు చేశారు తప్ప ఇంకొకటి కాదు. ఆ సందర్భంలో నా వంతుగా నేనేమి చెయ్యాలో అన్ని ప్రయత్నాలు నేను చేశాను.

సీరీస్ ఆఫ్ వైట్ పేపర్స్ రిలీజ్ చేశాం. రాబోయే నష్టాల గురించి చెప్పాం. ఈరోజు మనం ఏ నష్టాలైతే ఫేస్ చేస్తున్నామో, ఆ బిల్లును చూసిన తర్వాత 8 రోజులు 8 వైట్ పేపర్స్ రిలీజ్ చేసి, దానివల్ల repercussions ఆరోజే నేను చెప్పడం జరిగింది. అదేమాదిరిగా సమన్యాయం. నేను ఆరోజు ఒకటే కోరాను. ఆరోజూ, ఈరోజూ, రేపూ నేను ఒకటే కోరుతున్నాను, తెలుగుదేశం పార్టీ తెలుగువారి కోసం పెట్టిన పార్టీ, తెలుగు జాతి కోసం పెట్టిన పార్టీ, ఎన్టీ రామారావు గారు తెలుగు జాతికి అన్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో ఆరోజు తెలుగుదేశం పార్టీని పెట్టారు. నేను ఆరోజు కూడా చెప్పింది ఏమిటంటే రెండు రాష్ట్రాలు కావాలని కోరుకుంటున్నారు. తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతున్నప్పుడు, మీరు ఒకటిగా పెడతారా, లేకపోతే రెండు రాష్ట్రాలు ఇస్తారా? ఒకవేళ ఒకటిగా పెడితే, తెలంగాణాను కన్విన్స్

చేయండి. లేదూ, రెండుగా విడదీయాలనుకున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి, కాన్ఫిడెన్స్‌లోకి తీసుకున్న తరవాతనే మీరు విభజన చేయండి అని పదే పదే నేను చెప్పాను.

నేను సమన్యాయం అన్నాను. సమన్యాయం అంటే, చాలా మంది ఆరోజు వెకిలి చేశారు. అదెక్కడుందని అడిగారు. ఇలాంటివన్నీ చూసి, అధ్యక్షా, ఈరోజు మనం అనుకుంటున్నవన్నీ కూడా ఆరోజు చెప్పిన విషయాలే. అధ్యక్షా, ఒక్కసారి విభజనను చూస్తే, ఎంత దారుణంగా చేశారంటే, ఆస్తులన్నీ భౌగోళికంగా చేశారు. రాష్ట్రం విడిపోయిన తరువాత 60 సంవత్సరాలు ఇక్కడుండి, ఆస్తులన్నీ ఎస్టాబ్లిష్ చేసిన తరువాత, ఆస్తుల పంపకం సక్రమంగా చేయలేదు. ఒక కుటుంబం విడిపోతేనే ఇద్దరో, ముగ్గురో పిల్లలుంటే, ముగ్గురినీ కూర్చోబెట్టి, గ్రామ పెద్దలు, ఇంటి పెద్దలు అందరూ కూర్చుని, అందరికీ న్యాయం చేస్తారు. అలాంటి మినిమమ్ ప్రాసీజర్ కూడా ఫాలో అయిన పరిస్థితి లేకుండాపోయింది. ఇందులో మీరు చూస్తే ఆస్తులు భౌగోళికంగా ఎక్కడ ఆస్తులుంటే వాళ్ళకే ఇస్తామని చెప్పడం కరెక్ట్ కాదు.

6/10-30

అప్పులు–జనాభా గురించి చెప్పాల్సివస్తే అప్పులు ఎందుకు చేస్తారు అధ్యక్షా? అప్పులు చేసేది ఆస్తులు సంపాదించుకోడానికి, ఖర్చులు పెట్టుకోడానికి చేస్తారు. ఆస్తులను భౌగోళికంగా విభజించడం, అప్పులు మాత్రం జనాభా ప్రాతిపదికపై విభజించడం ఏం పద్ధతి ఇది? విద్యుచ్ఛక్తి వినియోగం ప్రకారం, ఐదు సంవత్సరాలు per capita consumption ఎలా ఉందో వాటి ప్రకారం చేశారు.రిటైర్ అయిన వారికి పెన్షన్లు జనాభా ప్రాతిపదికపై చేశారు. ఆనాటి లెక్కల ప్రకారం 59 శాతం జనాభా ఉండే ఆంధ్రప్రదేశ్‌కు 47 శాతం ఆదాయం వచ్చింది. 41.3 శాతం జనాభా ఉండే తెలంగాణ ప్రాంతానికి 53 శాతం ఆదాయం వచ్చింది. ఇందులో హేతుబద్ధత ఏదని ఆనాడే నేను ప్రశ్నించాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేదు. మన రాష్ట్రానికి చుట్టుప్రక్కల ఉన్న కర్ణాటక రాష్ట్రానికి బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానులుగా ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఎక్కడైతే పట్టణీకరణ ఎక్కువగా ఉందో, పెద్ద నగరాలు ఉన్నాయో అక్కడే రాష్ట్రానికి ఆదాయాలు వస్తాయి. మునుపటి కొన్ని రాష్ట్రాల విభజనలు చూస్తే మాకు అన్యాయం జరుగుతుందని వేరే ప్రాంతాలుగా విభజన చేయండని ఉద్యమాలు జరిగితే రాష్ట్రాల విభజనలు జరిగాయి. కాని రాజధాని ఉన్న ప్రాంతం ఎప్పుడూ విడిపోవాలని కోరలేదు. 59 శాతం జనాభా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తన రాజధానిని వదలిపెట్టి వెళ్లడం చరిత్రలో ఇదే మొదటిసారి. ఎలాంటి హేతుబద్ధత, పద్ధతి లేకుండా ఇష్టానుసారంగా అప్పటి యుపిఎ ప్రభుత్వం తెలుగు జాతి ప్రజలను అవమానించి ఈ రాష్ట్ర విభజన జరిపింది.

ఆరోజు జరిగిన విభజన పరిస్థితులను వివరిస్తాను. ప్రత్యేక ఫ్లైట్‌లో విభజన బిల్లు పంపించారు. ప్రజల మనోభావాలను ఎందుకు దెబ్బతీస్తున్నారని, బిల్లును అంత తొందరగా పంపించాల్సిన అవసరం ఏముందని, అది కూడా డిఫెన్స్ ఫ్లైట్‌లో పంపించారని ఆనాడే నేను

ప్రశ్నించాను. ఆనాడు దిల్లీలో 'వార్ రూం' పెట్టారు. ఇప్పుడు మాకు కావలసింది వార్ రూం కాదు 'పీస్ రూం' కావాలని, పరిష్కారం కావాలని, అందరినీ కలపాలని, ఐకమత్యంతో ఉండాలని, విభజనను ఇష్టానుసారంగా చెయ్యడానికి వీలులేదని నేను ఆనాడే చెప్పాను. రాష్ట్ర విభజనకు ముందు రోజుల తరబడి పార్లమెంట్‌ను స్తంభింపచేశారు. ఆనాడు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న మోదుగుల వేణుగోపాల్ రెడ్డి గారు ఇప్పుడు ఈ సభలో సభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర విభజన చట్టం బిల్లు పార్లమెంట్‌కు వచ్చినపుడు పార్లమెంట్ తలుపులు మూసి, టీవీలన్నీ ఆఫ్ చేసి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి 40 నిమిషాలలో బిల్లు పాస్ చేశారు. ఇవన్నీ జరిగిన తరువాత కాంగ్రెస్ పార్టీని ఓడించారంటే ప్రజలలో ఎంత కోపం ఉందో అర్థం అవుతుంది. Andhra Pradesh Re-orgnization Act ప్రతిఒక్కరికీ అర్థం కావల్సిన అవసరం ఉంది. ఈ చట్టం సెక్షన్ 46 క్లాజ్ (2) ప్రకారం Resource Gap was estimated. ఆనాడు పెద్దలందరూ కూర్చుని ఆంధ్రప్రదేశ్‌లో2014-15 సంవత్సరానికి రూ.15,300 కోట్లు లోటు వస్తుందని అంచనా వేశారు.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాలు వాదోపవాదాలు చేసుకున్నారు)

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఇది (తన దగ్గర ఉన్న నోట్ ప్రతిని సభకు చూపిస్తూ) చంద్రబాబు నాయుడు గారు మాకు ఇచ్చిన నోట్. ఆయన (సభా నాయకున్ని ఉద్దేశించి) ఏమి చెబుతున్నారో, ఈ నోట్ ఏమిటో ఒక్క రవ్వ కూడా అర్థం కావడం లేదు.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

స్టేట్‌మెంట్ అంటే మాకు ఇచ్చిన నోట్‌ను చదవడం. నోట్‌లో ఉన్న అంశాలు వారు (చంద్రబాబునాయుడు గారిని ఉద్దేశించి) చదువుతుంటే మేము కూడా నోట్‌ను అనుసరిస్తుంటే సమంగా, సబబుగా ఉంటుంది. ఆయన మాట్లాడేది, నోట్‌లో ఉండేవి సరిపోవడం లేదు. ఈ నోట్‌ను మాకు ఎందుకు ఇచ్చారో అర్థం కావడం లేదు. ఇది నిజంగా చర్చ అయినట్లైతే వాటిపైనే చర్చిద్దాం. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మేము మాట్లాడుతాం. దీనిని 'నోట్' అనే ముసుగులో ఎందుకు నడిపిస్తున్నారు? ఏదైనా పద్ధతి ప్రకారం చేయాలనుకుంటే ఆ పద్ధతి ప్రకారం చెయ్యండి. కాని, నోట్ ఎందుకు ఇచ్చారు? నోట్ ఇచ్చి అందులోని అంశాలు ఏమీ చెప్పడం లేదు. నోట్‌ను మాకు ఎందుకు ఇచ్చారు? ఆయన ఏమేమో చెబుతున్నారు మేము వింటూ ఉన్నాం.

రాష్ట్రం ఏర్పడి 15 నెలలు అయ్యిందని, ప్రత్యేక హోదాపై ఏమి మాట్లాడాలో, ఏమి చెయ్యబోతున్నారో మాట్లాడమని మేము అడుగుతుంటే, గతంలో జరిగిన విషయాలు చెబుతున్నారు. ఆనాటి విషయాలు ప్రజలందరికీ తెలుసు. నోట్‌కు పరిమితమై మాట్లాడితే బాగుంటుంది. ఈ నోట్ అధికార పార్టీ వారు ఇచ్చారు కాని మేము ఇచ్చిన నోట్ కాదు. వేరే విషయాలు మాట్లాడితే 'స్టేట్‌మెంట్' అన్న పదానికి అర్థమే ఉండదు.

(ఇరుపక్షాల వాదులాటలతో సభకు అంతరాయం కలుగసాగింది)

(ఈ సందర్భంగా గౌ. ముఖ్యమంత్రి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సభ్యులు ఒకటి గుర్తు పెట్టుకోవాలి. సభలో చాలా సంప్రదాయాలున్నాయి. నోట్‌ను సమాచారం కోసం ఇచ్చిన తరువాత ఆ స్ఫూర్తితో మొత్తం నోట్‌ను చదివే సంప్రదాయం ఉంది. మొదటిసారిగా శాసనసభ్యులుగా ఎన్నికైన వారికి స్టేట్‌మెంట్ గురించి అవగాహన ఉండకపోవచ్చు. What is a statement అని? నేను స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత సభ్యులకు మాట్లాడే అవకాశం ఉండదు కాని, క్లారిఫికేషన్ అడగవచ్చు. దానికి సమాధానం చెప్పడానికి మా సభ్యులు సిద్ధంగా ఉన్నారు. ఒక స్టేట్‌మెంట్ ద్వారా నేను సమాచారం ఇచ్చాను. అందులో ఉండే విషయాలు చెప్పిన తరువాత చర్చ చెయ్యడానికి సులువుగా ఉంటుంది. ఈరోజు చర్చ చెయ్యాలనుకుంటున్నారా లేదా నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌పై క్లారిఫికేషన్ అడగడానికి మాత్రమే అవకాశముంటుంది. రూల్‌ను ఒకసారి మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) చదవండి. ముఖ్యమైన సమస్యను అనవసరంగా నిరుత్సాహ పరచకండి. ఇది మంచి పద్ధతి కాదు. శాసనసభలో ఏమి జరుగుతుందో రాష్ట్రం మొత్తం చాలా ఆవేశంతో, ఆవేదనతో చూస్తున్నారు. నేను ఈ సభకు మాత్రమే జవాబుదారితనం కాదు, రాష్ట్రంలోనున్న ప్రజలకు కూడా జవాబుదారితనం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

(ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Let him complete. జగన్మోహన్ రెడ్డి గారూ, మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. మీరు సమయాన్ని నోట్ చేసుకోండి. మీ సమయాన్ని మీకు కేటాయిస్తాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ः వారికి (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) సబ్జెక్ట్‌పై ఆసక్తి లేకుంటే వారి ఇష్టం. నేను సబ్జెక్ట్‌పై చాలా సీరియస్‌గా ఉన్నాను. ఎందుకంటే ఈ రాష్ట్రానికి న్యాయం జరగాలి, ప్రత్యేక హోదాపైనే గాక, రాష్ట్ర విభజన చట్టంలో ఉన్నవన్నీ చర్చించుకోవాలని, వాటిని అమలుచేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. ఈ విషయాలు ప్రతిపక్ష నాయకుడు, ప్రతిపక్ష సభ్యులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేను ఇచ్చిన నోట్‌ను చదివి వినిపించమంటే వినిపిస్తాను. స్టేట్‌మెంట్‌ను ఇచ్చిన తరువాత సప్లిమెంట్‌ను మాత్రమే అడగవచ్చు, దానికి సిద్ధంగా ఉంటే నాకు ఏ బాధా లేదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ నుంచి సభకు అంతరాయం)

నెహ్రూగారూ... సభ సంప్రదాయాలు తెలుసుకోండి. నేను 11 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. నాకు సభా సంప్రదాయాలు తెలుసు. ఎన్నో వందల, వేల స్టేట్‌మెంట్లు ఇచ్చాను. స్టేట్‌మెంట్లు ఇవ్వడం నాకు కొత్త కాదు. మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) కొత్త కావచ్చు, ఈ సభ నాకు కొత్త కాదు, ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. సభలో హుందాగా ప్రవర్తించడం నేర్చుకోవాలి. ఒక పద్ధతి ప్రకారం సభ నడుస్తుంది.

మిస్టర్ స్పీకర్ः ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు పాయింట్స్ నోట్ చేసుకోండి. మీరు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) మాట్లాడే అవకాశం వచ్చినపుడు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ः పాయింట్స్ నోట్ చేసుకోండి, మీరు అడిగిన వాటికి సమాధానం చెబుతాం. అంతేగాని, ఇష్టానుసారంగా ప్రవర్తించడం పద్ధతి కాదు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రత్యేక హోదానే కాకుండా, ఆనాడు విభజన చట్టంలోని లొసుగులను గత 15 నెలలుగా మనం అనుభవిస్తున్నాం.

7/10-40

ఆ చట్టంలో ఏమేమి ఉన్నాయి? ఏమేమి సాధించుకోవాలి? ఒకటి, చట్టంలో ప్రత్యేక హోదా గురించి మాట్లాడారు. చాలా సంతోషం. ప్రత్యేక హోదాతో సమానంగా రాష్ట్ర విభజన చట్టంలో పెట్టిన ప్రతిపాదనలు ఉన్నాయి. అవి కాకుండా రెండు రాష్ట్రాలకు సంబంధించిన విషయాలు చాలా ఉన్నాయి. అంతేకాకుండా రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు కూడా ఉన్నాయి. వాటిలో శాంతిభద్రతల సమస్యలు, కొన్ని ఉద్యోగ సమస్యలు ఉన్నాయి. అవి మీకు పట్టవా? సభలో ఆ సమస్యలను చర్చించుకోవలసిన అవసరం సభకు లేదా? అన్ని విషయాలు చర్చించుకోవాలి కాబట్టి ఈవిషయం చెబుతున్నాను. అందుకని వాటిపై మీకు ప్రతిరోజు

వివరంగా ప్రత్యేక హోదాపై సమాచారం ఇచ్చి, మిగిలిన విషయాలను కూడా మీకు వివరిస్తున్నాను. ఇవన్నీ ఎన్నోసార్లు మనం మాట్లాడుకున్నాం.

అధ్యక్షా, మొదటిది రెవెన్యూ రిసోర్స్ గ్యాప్. రెవెన్యూ రిసోర్స్ గ్యాప్. ఆరోజే మనకు 2014-2015 సంవత్సరానికి రూ.15,300 కోట్లు డెఫిసిట్ ఉంటుందని ఎస్టిమేట్ చేశారు. ఈ విషయమై గ్యారెంటీ ఇచ్చారు. ఈ సంవత్సరం ఈ డబ్బులు ఇస్తాం. భవిష్యత్తులో 14వ ఆర్థిక సంఘం వస్తుందని చెప్పి ఆ రోజు చట్టంలో పెట్టారు. దానిపై హామి కూడా ఇచ్చారు. దాని ప్రకారం Accountant General of Andhra Pradesh ఎస్టిమేట్ చేస్తే, ప్రిలిమినరీ రిపోర్ట్ 2014-15 సంవత్సరానికి రూ.14,409కోట్లు లోటు ఉందని అంచనా వేశారు. దీనికి గాను కేంద్రప్రభుత్వం ఇప్పటికీ రూ.2,300కోట్లు ఇచ్చారు. ఇంకా రూ.12,109కోట్లు రావలసిన అవసరం ఉంది.

ఇకపోతే Special Development Package విషయానికొస్తే Special Development Package రాయలసీమకి, ఉత్తరాంధ్రకి రెండిటికి కూడా పెట్టారు. ఆ రోజు స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజ్ పెట్టినపుడు Hon'ble Prime Minister సభలో గట్టిగా చెప్పారు. "Special Development Package will be on the lines of the K-B-K (Koraput-Bolangir-Kalahandi) Special Plan in Odisha and Bundelkhand, Special Package in Madhya Pradesh and Uttar Pradesh" అని చెప్పారు. స్పెషల్ ప్యాకేజ్ ఇస్తామని. బుందేల్‌ఖండ్ తరహా స్పెషల్ ప్యాకేజ్‌ని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు ఇచ్చిన సిమిలర్ ప్యాకేజ్ ఇస్తామన్నారు. దాని ప్రకారం చూస్తే రూ.7,266 కోట్లు బుందేల్‌ఖండ్‌కి డెవలప్‌మెంట్ ప్యాకేజ్ ఇచ్చారు. అక్కడ 1.2కోట్ల జనాభా ఉంది. వారికి 5 సంవత్సరాలకు ఇచ్చారు. మన దగ్గర 2.38కోట్ల జనాభా ఉంది. దీని కోసం మనం అడిగింది ఒక్కొక్క జిల్లాకు రూ.300కోట్లు చొప్పున 5 సంవత్సరాలు ఇమ్మన్నాం. 5 సంవత్సరాలంటే ఒక్కొక్క జిల్లాకు రూ.1500కోట్లు వస్తుంది. అలా 7 జిల్లాలకు వస్తుంది. దీనిని చాలా స్పష్టంగా అడిగాం. ఈరోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మొదటి సంవత్సరం రూ.50కోట్లు ఇచ్చారు.

మూడవది అధ్యక్షా, నూతన రాజధాని విషయం. ఆరోజును మనందరం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. నేడు నూతన రాజధాని కట్టాలంటే, అంటే హైదరాబాదు లాంటి రాజధాని రావాలంటే కనీసం 20 సంవత్సరాలు పడుతుంది. రూ.5 లక్షల కోట్లు అవుతుందని చెబితే ఆనాటి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీ దిగ్విజయ్ సింగ్ అవసరమైతే హైదరాబాదు కంటే బ్రహ్మాండంగా రాజధాని కడతామని చెప్పారు. ఈరోజు బిల్‌లో పెట్టింది రాజ్‌భవన్, హైకోర్టు, గవర్నమెంట్ సెక్రటేరియట్, లెజిస్లేటివ్ అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ మరియు మిగిలిన essential infrastructure items పెట్టారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని మనం కోరేది, నేను కోరింది- ఇప్పటికీ రూ.1500కోట్లు ఇచ్చారు. ఇది చాలదు, ఒక సిటీ రావాలి. దీనికోసం 20 సంవత్సరాలు పడుతుంది. మీరు నిధులు ఇవ్వాలి. మాములుగా రాజధాని అంటే ఒక

అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్సే కాదు, ఒక ఎకనమిక్ సిటీ కావాలి. ఆర్థికంగా పెద్దఎత్తున అభివృద్ధి కావాలి. ఇది జరగాలంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉండాలి. దీనికి ప్రత్యేక నిధులు ఇవ్వమని కోరాం.

రెండవది హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఇచ్చిన స్పెషల్ ప్యాకేజీ కూడా ఈ సిటీకి ఇవ్వమని మనం కోరాం. ఇంకొక పక్క Industrial incentives 91-A and 94-1. దాంట్లో క్లియర్‌గా "The Central Government shall take appropriate fiscal measures, including tax incentives to promote industrialization and economic growth" ఇవి చాలా స్పష్టంగా చెప్పిన తరువాత ఇప్పటికీ మనకి ఇచ్చింది 15% additional accelerated depreciation for 5 years, and 15% capital allowance for 5 years.. ఇచ్చారు. ఇది చాలదు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు ఇచ్చినట్లుగా 100% income-tax exemption ఇవ్వండని చెప్పి మనం అడుగుతున్నాం. 46 (3) ప్రకారం చాలామందికి కొన్ని అనుమానాలున్నాయి. స్పెషల్ స్టేటస్ వస్తే ఇండస్ట్రీస్ ఇన్సెంటివ్స్ ఆటోమేటిక్‌గా వస్తాయా లేదా అని. ఆ విషయంపై వివరణ లేదు. అది మనం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. Special incentives for industries and special status వేరు వేరు. ఆ విషయాలలో అందరికీ క్లారిటీ ఉండవలసిన అవసరం ఉంది. 46 (3) లో చెప్పారు. "The Central Government shall while considering the Special Development Package for the Successor State of Andhra Pradesh, provides adequate incentives particularly for Rayalaseema and North Coastal Region of that State." ఇది కూడా 46 (3) లో చాలా స్పష్టంగా మెన్షన్ చేశారు. అయితే ఇంతవరకూ మనం అడుగుతున్నది వెనుబడిన ప్రాంతం, రాయలసీమ జిల్లాలో ఇబ్బందులున్నాయి. ఉత్తరాంధ్ర కూడా బాగా వెనుకబడి ఉంది. ఈ రెండు ప్రాంతాలలో కూడా Special incentives for industries మీరు ఇవ్వాలి. ఏవైతే హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాంచల్ రాష్ట్రాలకు ఇచ్చారో ఆ విధంగా ఇవ్వమని చెప్పి మనం డిమాండ్ చేస్తున్నాం. ఇది కాకుండా P.M's Assurance on the Floor of the House. ఆరోజు ప్రధానమంత్రిగారు చెప్పింది చాలా క్లియర్‌గా... "For the purpose of Central assistance, Special Category Status will be extended to the successor State of Andhra Pradesh comprising 13 districts, including the four districts of Rayalaseema and the three districts of North Coastal Andhra, for a period of five years. This will put the State's finances on a firmer footing." అని ఆరోజు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దీంట్లో కూడా మనం స్పెషల్ స్టేటస్ గురించి మాట్లాడుకోవచ్చు . ఏదైతే ఇ.ఐ.పి ఉందో 9-10శాతం సెంట్రల్‌గవర్నమెంటు ఇచ్చే assistance కింద ఆ 9-10శాతం వస్తుంది. ఇంకొక పక్కన ఎ.ఐ.బి.పి కింద 9-10శాతం వస్తుంది. క్రోనలాజికల్‌గా చూస్తే ఒకప్పుడు ఉండే ఇన్సెంటివ్స్ చాలా వరకూ తగ్గించే పరిస్థితికి వచ్చారు. ఇది ఆ రోజు ఇచ్చినటువంటి హామి.

ఆ రోజు ఇచ్చిన హామీలు మీకు ఒకసారి చదివి వినిపిస్తాను. అందులో చెప్పిన ఇనిస్టిట్యూషన్స్ అధ్యక్షా, Sechdule (13) of A.P Reorganisation Act ప్రకారం ఆ రోజు

ఇచ్చిన హామీలలో అనేక ఇనిస్టిట్యూషన్స్ ఇచ్చారు. ఇప్పటికీ వచ్చింది ఐ.ఐ.టి, ఐ.ఐ.ఎస్.ఈఆర్.కి తిరుపతిలో ఫౌండేషన్ వేశాం. ఐ.ఏ.ఎమ్ విశాఖపట్నంలో ఫౌండేషన్ వేశాం. ఎన్.ఐ.టి తాడేపల్లిగూడెం, ఎన్.ఐ.డి.ఎం రాజధానిలో పెట్టుకున్నాం. ఇంకా సెంట్రల్ యూనివర్శిటీ అనంతపూర్‌కి రావాలి. ట్రైబల్ యూనివర్శిటీ విజయనగరంకి రావాలి. అగ్రికల్చర్ యూనివర్శిటీ రాజధాని అమరావతిలో రావాలి. పెట్రోల్ యూనివర్శిటీ తూర్పుగోదావరికి రావాలి. ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్) రాజధానిలో రావలసిన అవసరం ఉంది. ఇవికాకుండా ఒకటిరెండు మీరు చూస్తే కస్టమ్స్ ఇనిస్టిట్యూట్ ఒకటి అనంతపూర్‌కి ఇవ్వడం జరిగింది.

అదేమాదిరిగా పోలవరం. పోలవరం చాలా స్పష్టంగా బిల్లులో పెట్టారు. పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది. ఇది సెంట్రల్ ప్రాజెక్ట్ అని చాలా స్పష్టంగా మెన్షన్ చేశారు. అయితే మెన్షన్ చేసిన తరువాత ఏవైతే పోలవరం ప్రాజెక్టు కింద ముంపుకు గురయ్యే 7 మండలాలు మాత్రం తెలంగాణా రాష్ట్రంలో పెట్టారు. ఆరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీగారు ప్రధానిగా అవుతూనే నేను వారిని ఒకటే అడిగాను. ఇప్పుడు కానీ మీరు చెయ్యకపోతే రెండు రాష్ట్రాలు ఏర్పడిన తరువాత తిరిగి స్టేట్ అసెంబ్లీకి వెళ్లాలి. దానికి చాలా ప్రొసీజర్ ఉంది ఇది చరిత్రలో ఎప్పుడూ జరగదు కలగా మిగిలిపోతుంది అని అంటే ఆనాటి ప్రధానమంత్రిగారు నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే తన మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో పోలవరం ముంపుకు గురయ్యే గ్రామాలకు సంబంధించి ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా consent వచ్చిన తరువాతనే నెక్స్ట్ ప్రొసీజర్‌కి వెళ్లారు.

(అధికార పక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.)

ఆ తరువాత పార్లమెంటును సమన్ చేశారు. పార్లమెంటు సమావేశాలు పెట్టారు. అధ్యక్షా, మనం గుర్తుపెట్టుకోవల్సింది ఆరోజు పోలవరంలోని 7మండలాలు రాకపోయి ఉంటే అది ఒక కలగా మిగిలిపోయేది. ఈరోజు ధైర్యంగా చెప్పగలుగుతున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలవరం పూర్తి చేసుకునే శక్తి, సామర్థ్యాలు మన ప్రభుత్వానికి ఉన్నాయి.

(అధికార పక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.)

పోలవరం ప్రాజెక్టు మనకు జీవనాడి, అది ప్రజల ఆకాంక్ష కూడా. దానిని మనం తప్పకుండా సాధించుకుంటాం. కేంద్రం కూడా పూర్తిగా సహకరిస్తుందని ఆశ ఉంది. సహకరించే విధంగా చేసుకోవలసిన అవసరం కూడా మనకి ఉంది. ఈ ప్రాజెక్టులో 200పైన గ్రామాలకు పునరావాసం కావాలి. లక్ష ఎకరాల భూమిని ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకోవాలి. ఇప్పటికీ కూడా వేరే రాష్ట్రాలు, ఒకపక్క ఒడిసా, ఛత్తీస్‌ఘడ్ సమస్యలను సృష్టిస్తున్నాయి.

అయినా కూడా ఈ ప్రాజెక్టును మనం పూర్తిచేసుకోవలసిన అవసరం ఉంది. ఇదికాకుండా ఆరోజు పెట్టిన బిల్లులో చూస్తే ఆంధ్రప్రదేశ్‌కి రైల్వే జోన్ ఇస్తామని, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాలలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ చేస్తామని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్స్ చేస్తామని, దుగ్గరాజపట్నం పోర్టు ఎస్టాబ్లిష్ చేస్తామని, ఐఓసి, హెచ్‌పిసిఎల్ రిఫైనరీ క్రాకర్ యూనిట్ మన రాష్ట్రంలో పెడతామని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏదైతే వుందో దాన్ని సెయిల్ ద్వారా ఫీజిబిలిటీ రిపోర్టు తయారు చేసి ఏర్పాటు చేస్తామని చెప్పారు.

8/10-50 AM

విశాఖపట్నం చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడం కోసం ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు వారు దగ్గరదగ్గర ఐదు వేల కోట్ల రూపాయలు లోన్ శాంక్షన్ చెయ్యడానికి ముందుకొచ్చారు. మెట్రోరైల్ ఫార్ విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తెనాలి ఏరియాలో పెట్టడం కోసం రోడ్ కనెక్టివిటీ కోసం రాయలసీమ జిల్లాలనుండి రాజధానికి రోడ్డు కనెక్టివిటీ కూడా ఏర్పాటు చేస్తామని యాక్ట్‌లో స్పష్టంగా పెట్టారు.

సెక్షన్ 10 కింద ఏవైతే ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నాయో వాటిలో చాలావరకు రీసర్చ్ అండ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ కూడా ఉన్నాయి. ఇవన్నీ ఏవిధంగా సార్టవుట్ చెయ్యాలో చేస్తామని షెడ్యూల్ టెన్‌లో పెట్టారు. రాజధానిలో మనకు ల్యాండ్స్ లేవు కాబట్టి ఫారెస్ట్ ల్యాండ్స్‌ను డీఫారెస్టేషన్ చేసి రాజధాని నిర్మాణం కోసం ఇస్తామని ఆ రోజు చెప్పడం జరిగింది. అవన్నీ బైఫర్‌కేషన్ యాక్ట్‌లో పొందుపరచినటువంటి సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన విషయాలు. అవి కాకుండా రెండు రాష్ట్రాలకు సంబంధించి, కేంద్రానికి సంబంధించి కూడా కొన్ని విషయాలున్నాయి. అందులో మనం చూస్తే కామన్ కేపిటల్. కామన్ కేపిటల్‌గా హైదరాబాదు ఉంది. ఇక్కడ అందరూ వున్నారు. ఆ రోజున చాలా చర్చ జరిగింది. ఇంతవరకు భారత దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదు. చండీఘర్ పంజాబ్, హరియానా రెండు రాష్ట్రాలకు రాజధానిగా ఉంది. అది యూనియన్ టెరిటరీగా ఉంది. అలాగే ఏ రాష్ట్రానికి సంబంధించిన రాజధాని ఆ రాష్ట్రంలో ఉంది. కాని మొట్టమొదటిసారిగా తెలంగాణా రాష్ట్రమేర్పడ్డాక హైదరాబాదును కామన్ కేపిటల్‌గా పెట్టారు. దాని ఉద్దేశమేమంటే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రెండు రాష్ట్రాలు ఇక్కడ లొకేట్ అయివున్నాయి కాబట్టి, ఒక రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆధీనంలో వున్న ప్రాంతంలో ఇంకొక రాష్ట్ర ప్రాంతం వుండడానికి వీలు లేదు కాబట్టి దీనిని కామన్ కేపిటల్‌గా పెట్టి ఇక్కడి లా అండ్ ఆర్డర్‌ను గవర్నర్ గారికివ్వడం జరిగింది. ఇందులో కూడా "The Governor is vested with the special responsibility for the security of life, liberty and property of those who reside in Common Capital Area, internal security and security of vital installations, management and allocation of government buildings in common capital area." మొత్తం ఈ బిల్డింగుల ప్రొటెక్షన్ కాని, బిల్డింగులలో వుండే ప్రజల ప్రొటెక్షన్ కాని కామన్ కేపిటల్‌లో పూర్తిగా గవర్నర్‌కిచ్చారు. వారికి ఇద్దరు అడ్వైజర్స్‌ను ఇచ్చారు. వాస్తవంగా ఏం జరిగిందంటే యాక్ట్‌లో చెప్పినట్లుగా ఏమీ జరిగే పరిస్థితి

లేదు. అందువల్ల లేనిపోని సమస్యలొస్తున్నాయి. ఒక రాష్ట్రంలో ఇంకో రాష్ట్రం పెత్తనం చెయ్యడానికి లేదు. ఎందుకంటే రెండూ కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సావెరిన్ ప్రభుత్వాలే. కానీ ఇటీవల చూస్తే ఇక్కడ చాలా మంది మాకు సెక్యూరిటీ లేదనే పరిస్థితికొచ్చారంటే ఆ విషయాన్ని కూడా మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. నేను కాంట్రవర్సీకి పోవడం లేదు కానీ ఇంకోపక్కన ఇటీవల జరిగిన పరిణామాలు చూస్తే ఒక ప్రభుత్వంపై ఇంకో ప్రభుత్వం స్పైయింగ్ చేసే పరిస్థితికొస్తున్నారంటే చాలా బాధాకరం. ఇక సెక్షన్ 48 విషయానికొస్తే మీకివన్నీ కనపడవు. మీరేమి చేశారో అన్ని విషయాలూ మాట్లాడదాం. (వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు) ఏంబాధ లేదు. నా జీవితంలో ఏ తప్పూ చెయ్యను. ఎవ్వరికీ భయపడను. ఆ విషయం మీకు తెలుసు. నాతో పెట్టుకున్న వారు ఏమయ్యారో మీరూ చూస్తున్నారు. నాపక్కన ధర్మం ఉంది కాబట్టి నేనెవ్వరికీ భయపడే అవసరం లేదు. భయపడే సమస్య అంతకంటే లేదు. ఎవ్వరి కోసమైనా భయపడతానంటే పబ్లిక్ కోసం భయపడతాను తప్ప ప్రజల కోసం భయపడతాను తప్ప ఇంకొకటి కాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. మీలాంటి వాళ్లు కొంతమంది రెండు కొంటే ఒకటి ఫ్రీ అన్నట్లు ఇద్దరు పోతే ఇంకొకరిని పంపించుకున్నారు. అదీ మీ సరుకు. మీరు మమ్మల్ని గురించి మాట్లాడతారు. సమస్య లేదు. పోరాటం విషయంలో రాజీ లేదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం పోరాడడంలో తెలుగుదేశం పార్టీగా ముందువరసలో ఉంటాం. కాపాడతాం. ఎట్టి పరిస్థితుల్లో ప్రొటెక్ట్ చేసి తీరతాం.

అధ్యక్షా, నేను ఈ రోజు సెక్షన్ 8 గురించి చెబితే మీకు సెక్షన్ 8 మాత్రం కనపడడం లేదు. ప్రత్యేక హోదా మాత్రమే కనపడుతోంది. దాన్ని బట్టే మీరు రాజకీయంగా ఎంత దివాళా తీశారన్నది అర్థమవుతున్నది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. అన్నీ డిస్కస్ చెయ్యాలి. అన్ని సమస్యలు పరిష్కారం కావాలి. మన హక్కులు కాపాడుకోవాలి. యాక్ట్‌లో ఇచ్చిన హామీలను కాపాడుకోవాలి. యాక్ట్‌లో పెట్టిన హక్కులను కాపాడుకోవాలి. ఎవరెవరు ఏ విధంగా పోరాడుతున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరముంది.

సెక్షన్ 48 విషయానికొస్తే కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉండే ప్రాపర్టీస్ ఔట్‌సైడ్ ఎక్కడున్నా వాటిని జనాభా ప్రాతిపదికన ఫైనలైజ్ చెయ్యాలి. ఢిల్లీలోని గెస్ట్‌హౌస్‌కు నేనే వాజ్‌పాయ్ గారి దగ్గర గట్టిగా మాట్లాడి ఒప్పించి ల్యాండిప్పించాను. ఢిల్లీలో హైదరాబాద్ హౌస్ పేరుతో నిజాం ప్రాపర్టీ ఉండేది. హైదరాబాద్ హౌస్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు తీసుకున్నారు కాబట్టి మళ్లీ మాకు హైదరాబాద్ హౌస్ అన్నా ఇవ్వండి లేకపోతే దానికి బదులుగా ఇతర ల్యాండివ్వండి అంటే ఆ రోజున ల్యాండ్ వచ్చింది. కాని ఈ రోజు వరకూ దానిని పంచుకునే పరిస్థితి లేదు. అంటే కంబైన్డ్ రాష్ట్రంలో యాక్ట్‌లో పెట్టింది జనాభా ప్రకారం 59 శాతం మనకు, 41 శాతం తెలంగాణాకు ఇవ్వాలంటే ఒక సంవత్సరం మూడు నెలల తరువాత కూడా దానిని డివైడ్ చేసుకునే పరిస్థితి లేదు. ఇంకోపక్క కమర్షియల్ ఇండస్ట్రీస్ విషయానికొస్తే

Section 53: “This Section provides for apportionment of Assets and Liabilities” relating to commercial industrial undertakings.

సెక్షన్9లో పొందుపరచిన హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే ప్రాపర్టీస్ అన్నీ మావని వాళ్లు, మనకు కూడా రావాలని మనం, మాట్లాడే పరిస్థితి వస్తోంది. రెండు రాష్ట్రాల మధ్య విభేదాలొచ్చినప్పుడు యాక్ట్‌లో కూడా చాలా స్పష్టంగా ప్రొవైడ్ చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇంటర్వీన్ కావాలి. వాళ్లు సార్టవుట్ చెయ్యాల్సిన అవసరముంది. ఇంతవరకు ఈ సమస్య పరిష్కారం కాలేదు.

SECTION: 82

This Section provides for determining the modalities for distributing the personnel between two successor States by schedule 9 institutions in one year from the appointed day. దీని విషయంలో ఏం జరుగుతోంది అధ్యక్షా? ఈ సమస్య కూడా ఇంతవరకు పరిష్కారం కాలేదు. పరిష్కారం కానందువల్ల ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన 1253 మంది ఉద్యోగులను ఉన్నఫలంగా వెనక్కి పంపించారు. కోర్టుకెళ్లారు. ఢిల్లీకెళ్లారు. సెంట్రల్ గవర్నమెంటు చెప్పింది. కోర్టు ఆదేశాలిచ్చింది. ఇంతవరకు తెలంగాణా ప్రభుత్వం వారు యాక్సెప్ట్ చేసే పరిస్థితిలో లేరు. ఈ విషయం కూడా మనందరం ఆలోచించాల్సిన అవసరముంది. మీరు ఏదైతే స్పెషల్ స్టేటస్ కావాలని కోరుతున్నారో దానిలో అనుమానం లేదు. కానీ మీకు ఈ సమస్యలన్నీ కనపడలేదా? కనపడినా డెలిబరేట్‌గా కూర్చున్నారా? ఈ విషయం కూడా మనం ఆలోచించుకోవలసిన అవసరముంది. అందుకే మనం కోరేది ఏవైతే జనాభా ప్రాతిపదికన పంచాల్సిన ఆస్తులున్నాయో వాటిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు నోటిఫై చెయ్యాల్సిన అవసరముంది. ఇంకోపక్కన సెక్షన్ 50, 51, 56లను చూస్తే ఒకదానికొకటి కాంట్రడిక్టరీగా ఉన్నాయి. సెక్షన్ 50, 51 చెప్పేదేమిటంటే The Anomaly in the Andhra Pradesh Re-organization Act, the section 56 provides for refund of taxes on population basis, contrary to Section 50, 51 which provides for recovery of loans and tax arrears, based on locations, అంటే ఇండస్ట్రీస్ చాలామంది పెట్టారు. వాళ్లకు డెఫర్డ్ ట్యాక్సెస్ ఇస్తాం. అలా ఇచ్చిన తరువాత ఆ రోజు కంబైన్డ్ స్టేట్‌లో రెండు రాష్ట్రాలకు జనాభా ప్రాతిపదికన రావాలి. ఒక సెక్షన్ ఇది చెబుతుంది. ఒక సెక్షన్ లొకేషన్‌ను బట్టి ఇస్తామంటారు. దీని వల్ల తెలంగాణా ప్రభుత్వం ఒప్పుకునే పరిస్థితి లేదు. దాని వల్ల రూ. 3800 కోట్లు లాస్ వచ్చే పరిస్థితి వస్తోంది. సెక్షన్ 10లోని ఇన్‌స్టిట్యూషన్స్ విషయానికొస్తే సెక్షన్-75లో చాలా స్పష్టంగా ఏముందంటే సంవత్సరంలోపల ఇవన్నీ సార్టవుట్ కావాలని ఉంది. అందులో పొందుపరచిన మొత్తం 142 ఇన్‌స్టిట్యూషన్స్‌కు గాను 123 హైదరాబాదు మరియు దాని సరౌండింగ్స్‌లో ఉన్నాయి. కానీ ఈ రోజు ఒక సెక్షన్‌కు ఒక సెక్షన్‌కు కాంట్రడిక్షన్ ఉంది. సెక్షన్ 75, సెక్షన్ 64కు కాంట్రడిక్షన్ ఉంది. దానివల్ల ఇటీవల కాలంలో మనం చూస్తే ఏపీ స్టేట్ కౌన్సిల్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ తెలంగాణా గవర్నమెంటుకు ఫేవర్‌గావచ్చిందని మొత్తం ఆస్తులన్నీ మావే అనే పరిస్థితికొచ్చారు.

9/11-00 AM

కానీ, డివిజన్ యాక్ట్ ప్రకారం, 75 లో చూస్తే, అన్నీ కూడా successor State of Andhra Pradesh కు వస్తాయి. వచ్చిన తరువాత ఏవిధంగా డివైడ్ చేసుకోవాలనే ఇంకొక కాంట్రడిక్షన్ ఉంది. దీనిపైనా హైదరాబాదులో ఉండే యూనివర్సిటీస్ గానీ, మేజర్ ప్రాపర్టీస్ అన్నీ మొదట ఆంధ్రప్రదేశ్‌కు చెందుతాయని ఉంది. ఇదోక కాంట్రొవర్శీ. ఇలాంటి కాంట్రొవర్శీల వల్ల చాలా సమస్యలు వచ్చే పరిస్థితి వచ్చింది. ఇంకొక ప్రక్కన 371డి. 371డి ఎందుకు పెట్టారు? ఆరోజు రాష్ట్రంలో బ్యాక్‌వర్డ్ ఏరియాలున్నాయి. 371డి ద్వారా జిల్లా లెవల్‌లో రిజర్వేషన్స్ ఉండాలి. లోకల్–నాన్ లోకల్ 85:15 నిష్పత్తిలోనూ, జోనల్ పోస్ట్‌లు 70:30 నిష్పత్తిలోనూ,అదే మాదిరిగా స్టేట్ పోస్టులు 100శాతం చొప్పున ఉండాలంటే ఈరోజు ఏమి జరిగింది? 371డి పెట్టారు. దీనివల్ల అదిలాబాదులో ఉండేవాళ్ళు పోయి, శ్రీకాకుళంలో ఉద్యోగాలు చెయ్యొచ్చు. శ్రీకాకుళంలో ఉన్నవాళ్ళు పోయి, వరంగల్‌లో ఉద్యోగాలు చెయ్యొచ్చు. అంటే రెండు రాష్ట్రాలు విభజన జరిగిన తరువాత ఆరోజు కేంద్రప్రభుత్వం ఇది Amend చెయ్యాలంటే, Constitutional Amendment అవసరం. దాన్ని కూడా 2/3 స్టేట్స్ రాటిఫై చెయ్యాలి. Special Constitutional Amendment అవసరం. ఆరోజు Special Constitutional Amendment చెయ్యకుండా as it is గా పెట్టారు. దీని వలన ఏమైంది? హైదరాబాదులో కొంతమంది చదువుకున్నారు. మూడేళ్ళు, నాలుగేళ్ళు చదువుకున్నారు. తరువాత ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి వస్తే నాన్‌లోకల్. మొన్నొకతను ఉద్యోగం గురించి అప్లై చేశాడు. ఉద్యోగానికి అప్లై చేస్తే, నాన్ లోకల్ కాబట్టి మేము ఇవ్వమంటే, ఆయన ఆత్మహత్యా ప్రయత్నం చేసుకునే పరిస్థితికి వచ్చాడు. అంటే ఎంత అనాలోచిత ధోరణిలో కేంద్ర ప్రభుత్వంలోని వారు వ్యవహరించారు. రాజకీయ లబ్ధి కోసం ఎంత దుర్మార్గం చేశారు అనే దానికి ఇవన్నీ ఉదాహరణలు.

అధ్యక్షా, సంవత్సరం మూడు నెలలు అయ్యింది. ఈ సమస్యలన్నీ వచ్చాయి. దీని వలన చాలా సమస్యలు మన రెండు రాష్ట్రాల మధ్య వచ్చాయి. నేను పదే, పదే తెలంగాణా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. మనం కూర్చుందాం. మనం పరిష్కారం చేసుకుందాం. మన వల్ల పరిష్కారం కానివి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుకుందాం. రెండు రాష్ట్రాలు తెలుగు మాట్లాడే వాళ్లం. మొత్తం అన్నదమ్ములం. గొడవలు అవసరం లేదు. ఇద్దరం సయోధ్యతో ముందుకుపోదామని అనేక సార్లు అప్పీల్ చేశాను. కానీ ముందుకు రాలేదు. ఇప్పుడు ఇద్దరికీ ఇబ్బంది వచ్చే విధంగా ఈరోజు మీరు చూస్తే ఆల్‌మట్టీ పేరుతో కర్నాటకలో ఇష్టానుసారంగా ప్రాజెక్టు కట్టేస్తున్నారు. దానివలన మనకి నీళ్లు రాని పరిస్థితి వస్తుంది. ఎప్పటి నుండో రావలసిన నీళ్లు ఏవైతే ఉన్నాయో అవి వచ్చే పరిస్థితి లేదు. కృష్ణా డెల్టాకు నీళ్లు లేవు, ఇంతవరకు శ్రీశైలంకు నీళ్లు రావడం లేదు. అదే మాదిరిగా మన ప్రక్కన ఉన్న నాగార్జునసాగర్‌కు నీళ్లు రావడం లేదు.

పైనున్న జూరాలకు నీళ్లు రావడం లేదు. ఇంకాపైన ఆల్‌మట్టికీ పూర్తిగా నీళ్ళు రాని పరిస్థితికి పోయింది. మొత్తం వాళ్లకు వచ్చే నీళ్లు అక్కడ నిలుపుకుంటే, ఈరోజు రెండు రాష్ట్రాలు దెబ్బతింటున్నాయి. నేను అందుకనే అనేక సందర్భాలలో కోరింది ఒక్కటే. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు సయోధ్యగా ముందుకు పోవాలి. విభజన జరిగిన తర్వాత కొన్ని సమస్యలు ఉన్నాయి. సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలి. అవసరమైతే మన వల్ల పరిష్కారం కాకపోతే కేంద్ర ప్రభుత్వానికి వద్దాం. పెద్ద మనుషుల్ని అడుగుదాం. పెద్ద మనుషుల్ని అడిగి అన్ని విధాలా ప్రయత్నం చేసుకోవడం కోసం మనం ముందుకు పోదామని చాలా స్పష్టంగా నేను కోరాను. అదే సందర్భంలో, ఇప్పుడు కూడా, మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. మన ఇద్దరం కూర్చొందాం. రెండు రాష్ట్రాలు సయోధ్యతో ముందుకు పోదాం. సమస్యలు పరిష్కారం చేసుకుందాం. మనవల్ల కాకపోతే కేంద్రప్రభుత్వ సహకారం తీసుకుందాం. వాళ్లు కూడా పూర్తిగా సహకరించాల్సిన అవసరం ఉంది. నేను తెలంగాణాకి ఇచ్చే బెనిఫిట్స్ తీయమని చెప్పడం లేదు. కానీ, ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది.

(అధికారపక్ష సభ్యులచే హర్షధ్వానాలు)

ఒక పెద్దరికంతో మీరు ఆరోజు చేశారు. ఆరోజు మీరు ఏదైతే విభజన చేశారో, అది మేము కోరుకున్న విభజన కాదు. ఇలా విభజన చేసినప్పుడు, మీరు మాకు ఎంతో చెయ్యాల్సిన అవసరం ఉందని నేను స్పష్టంగా కోరాను. ఆరోజు పవర్ విషయంలో చూస్తే 22.5 మిలియన్ యూనిట్స్ పవర్ డెఫిసిట్ ఉంది. కరెంట్ లేని పరిస్థితి ఆరోజు కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకున్నాం. మన కరెంట్ ఉత్పత్తిని పెంచుకున్నాం. పిఎల్ఎఫ్ పెంచాం. బొగ్గు ఇవన్నీ చేసుకున్నాం. అల్టిమెట్‌గా జరిగింది. ఈరోజు 24x7 అని నినాదం కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చి వారు సహకరించారు. ఈరోజు పవర్ సర్‌ప్లస్‌కు రీచ్ అయ్యాం. ఇదొక చరిత్ర అని మీకు తెలియజేస్తున్నాను. ఈ సమస్యలన్నీ ఒక ఎత్తైతే, ఆరోజు లోక్‌సభలో విభజన చట్టంపై చర్చ జరిగిన తర్వాత ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. ప్రజల మనోభావాలు దెబ్బతిన్న తర్వాత కాంగ్రెస్‌పార్టీ వారు భయపడ్డారు. రాజ్యసభకు బిల్లు వచ్చింది. రాజ్యసభకు బిల్లు వచ్చినప్పుడు కాంగ్రెస్‌పార్టీకి మెజారిటి కూడా లేదు. అలాంటి సందర్భాలలో రాజ్యసభలో అపోజిషన్ పార్టీస్‌ను అడిగి, మళ్లీ ఏదైనా కావాలంటే చేస్తామన్నప్పుడు, ప్రధానమంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. ఈ స్టేట్‌మెంట్ చూస్తే ..I have listened very carefully to the views expressed by the Leader of the Opposition and all the other Members who have spoken, especially, those from Andhra Pradesh. The Home Minister has already mentioned the specific steps our Government will take to address the concerns of all the regions of the State, particularly of Seemandhra.

I would like to make a few further announcements in this regard. First, for the purpose of Central assistance, Special Category Status will be

extended to the successor state of Andhra Pradesh comprising 13 districts, including the four districts of Rayalaseema and the three districts of north coastal Andhra, for a period of fiver years. This will put the state's finances on a firrmer footing." చాలా స్పష్టంగా ఆనాటి ప్రధానమంత్రి చెప్పారు. ఆ తరువాత దీనిపైన కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్లానింగ్ కమీషన్‌కి పంపించారు. ప్లానింగ్ కమీషన్‌లో రిజెక్టు అయ్యింది. ఆరోజు పార్లమెంట్‌లో చెప్పిన దానిని, ఆనాటి అరుణ్‌జెట్లీ గారు, వెంకయ్య నాయుడు గారు గట్టిగా పోరాడి ఆరోజు పెట్టించారు. ఇది అమలు చెయ్యండి అని మనం మొదట్నించి కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కోరుతున్నాం. ఇందులో ఎక్కడా కూడా రాజీ పడలేదు. మళ్లీ మనం ఈ సభ ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కోరుతున్నామని మీకు తెలియజేస్తున్నాను. Secondly, the Bill already stipulates that the Central Government shall take appropriate fiscal measures, including offer of tax incentives to the successor states in order to promote industrialization and economic growth in both the states. These incentives will be along the lines extended to some other states. ఇక్కడ రెండు స్టేట్‌లకు ఇచ్చారు. 46(3) ప్రకారం రాయలసీమ, ఉత్తరాంధ్రకు ఇచ్చారు. Third, the Bill already provides for a special development package for the backward regions of the successor state of Andhra Pradesh, in particular for the districts of Rayalaseema and North Coastal Andhra Pradesh. This development package will be on the lines of the K-B-K (Koraput-Bolangir-Kalahandi) Special Plan in Odisha and the Bundelkhand special package in Madhya Pradesh and Uttar Pradesh. Fourth, I would like to reassure Honourable Members that if any further amendments are needed to facilitate smooth and full Rehabilitation & Resettlement (R&R) for the Polavaram project, they will be given effect to at the earliest. Our government will execute the Polavaram project-let there be no doubt about it. Fifth, the appointed day for the formation of the new State will be so fixed in relation to the notified date so as to enable preparatory work relating to personnel, finance and distribution of assets and liabilities to be completed satisfactorily. ఆరోజు అవసరమైతే appointed date late చేసి మొత్తం ఇవన్నీ sort out చేసిన తర్వాత చేస్తామని తొందర పెట్టి, ఎలక్షన్స్ ఉన్నాయి కాబట్టి చేసి, ఈరోజు కాంట్రొవర్సి తీసుకువచ్చే పరిస్థితికి తీసుకువచ్చారు. Sixth, the resource gap that may arise in the successor state of Andhra Pradesh in the very first year, especially during the period between the appointed day and the acceptance of the 14th Finance Commission recommendations by the Government of India, will be compensated in the Regular Union Budget for 2014-15 అని చెప్పి, I hope these additional announcements will demonstrate our steadfast commitment to not just the creation of Telangana but also to the continued prosperity and welfare of Seemandhra. ఇది ఆరోజు చెప్పింది. దీనిపైన ఇటీవల డిల్లీ వెళ్లినప్పుడు ప్రధానమంత్రి గారికి ఒక లేఖ ఇచ్చాను. నా లేఖలో మెన్షన్ చేసిన మొట్టమొదట ఐటమ్ కింద స్పెషల్ స్టేటస్ గురించి నేను గంటన్నర మాట్లాడినప్పుడు స్పెషల్ స్టేటస్ ఇంపార్టెన్స్ చెప్తూనే, ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రజల మనోభావాలు చెప్తూనే, జరిగిన అన్యాయం జరిగింది.., ప్రజలు చాలా బాధలలో ఉన్నారు.., ఇప్పుడు ఈ మాత్రమైనా చెయ్యకపోతే, ప్రజలు ఇంకా అపార్థం చేసుకుంటారు,

మనం చెయ్యాలి అని వాళ్లకు చెప్పినప్పుడు, నేను ఏవిధంగా చెయ్యాలో examine చేసి అన్నీ విషయాలు ఆరోజు చెప్పడం జరిగింది. ఇది ఒక్కటే కాదు, ఇప్పుడు చదివి వినిపించిన అన్ని విషయాలూ, దాదాపు గంటన్నర సేపు వివరించాను.

10/11-10

మాకు జరిగిన అన్యాయం గురించి ఈరోజు నేను చెప్పడమే కాదు, 14వ ఆర్థికసంఘం కూడా పరిగణనలోకి తీసుకొంది. మన రాష్ట్రానికి రూ.15వేల కోట్లు లోటు ఉంది, భవిష్యత్తులో కూడా ఉంటుందని చెప్పింది. రాబోయే 5 సంవత్సరాల తర్వాత కూడా భారతదేశంలో లోటు బడ్జెట్ ఉండే రాష్ట్రం ఉంటుంది అంటే అది ఆంధ్రప్రదేశ్ అని 14వ ఆర్థికసంఘంలోని నిపుణులు కూడా ఒప్పుకున్నారు. ఆ విషయం కూడా వారికి చెప్పాను. రాష్ట్ర విభజన మనం కోరుకున్నది కాదు. మా మీద బలవంతంగా పెట్టిన విభజన. రాష్ట్ర విభజన హేతుబద్ధంగా చేసి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. రెండు రాష్ట్రాల మధ్య తగాదా పెట్టవద్దు, అందరూ కలిసి సమస్య పరిష్కారం చేయండని, మరల రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధిలో ముందుకు వెళ్లేందుకు దోహదం చేయమని కూడా వారిని చాలా స్పష్టంగా కోరాం. సెక్షన్ 9 గురించి ఇంతకు ముందుపే చెప్పాను, రాష్ట్ర విభజన జరిగి 15 నెలలైనా అందులోని సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. అలాగే సెక్షన్ 10లో కూడా చాలా సమస్యలున్నాయి. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఉన్నతవిద్య పొందాలంటే, వారు హైదరాబాదుకు వస్తే ఇక్కడ ప్రవేశాలు కల్పించడంలేదు. అలాంటి సమస్యలు చాలా వచ్చాయి. అదే విధంగా రెండు భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నుంచి నీటి పంపకంలో చాలా సమస్యలు వస్తున్నాయి. ఇంకొకపక్క ప్రభుత్వోద్యోగులను రెండు రాష్ట్రాలకు విభజించడం పూర్తి కాలేదు. ఆ విధంగా మనకు ఒకటి రెండు సమస్యలు కాదు, అనేక సమస్యల వలన మనం ఇబ్బందిపడే పరిస్థితి వచ్చింది. ఎట్టి పరిస్థితుల్లో కూడా విభజన చట్టంలో పొందుపరచినవే కాకుండా అన్ని హామీలు అమలుచేయాలి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్‌కు వచ్చేవరకు మన పొరుగున ఉన్న తమిళనాడు, కర్ణాటక, తెలంగాణతో సమానంగా పైకి వచ్చేవరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. మన రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతూ, చివరకు ప్రత్యేక ప్యాకేజ్ గానీ ఇవ్వమని కోరాం.

అదే విధంగా గత 15 నెలల కాలంలో నేను దిల్లీకి 17సార్లు వెళ్లి ప్రధానమంత్రిగారిని, కేంద్ర మంత్రులను కలిశాను. రాజధాని కోసం, ఆర్థికలోటు భర్తీకోసం రూ.2300కోట్లు మంజూరు చేపించుకున్నాం. మరొకపక్క వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం రూ.350కోట్లు మంజూరు చేయించుకున్నాం. రాజధానికి రూ1500కోట్లు, 15శాతం అడిషనల్ డిప్రిషియేషన్, 15శాతం పరిశ్రమల అభివృద్ధికోసం కేపిటల్ అలవెన్స్ మంజూరు చేయించుకొన్నాం. కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 13వ ఆర్థికసంఘం నుంచి పాలకులు పూర్తిగా నిధులు తెచ్చుకోలేకపోయారు. వాటిని కూడా ఈ సంవత్సరంలో కొంతవరకు తెచ్చుకొన్నాం కాబట్టి దానివలన మనకు కొంత వెసులుబాటు వచ్చింది. తద్వారా కొంతవరకు పనులు చేయగలుగుతున్నాం.

14వ ఆర్థికసంఘం రిపోర్టు గురించి కూడా కొంత గుర్తుపెట్టుకోవాలి. 14వ ఆర్థిక సంఘం తన రిపోర్టులో కూడా చాలా స్పష్టంగా మన రాష్ట్రంలో ఆర్థికపరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అవార్డు ఇస్తామని, కాబట్టి అన్ని విషయాలు దృష్టిలో పెట్టుకుంటామని చెప్పారు తప్ప ప్రత్యేక హోదా ఇవ్వవద్దని ఎక్కడా చెప్పలేదు. ఇతర రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని ముడిపెట్టవద్దని, ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు వేరు, మా రాష్ట్ర ఆర్థికపరిస్థితులు వేరు, మా రాష్ట్రాన్ని విభజించిన తరవాత మాకు అన్నీ ఇబ్బందులే ఉన్నాయని, రాజధాని లేదని, విద్యాసంస్థలు లేవని, పరిశ్రమలు లేకపోవడంతో ఉపాధి లేదని, ఆ విధమైన పలు సమస్యలున్నాయని చెప్పాను. మాకు ప్రత్యేక హోదా ఇస్తే తప్ప మేం బాగుపడే పరిస్థితి లేదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర రాష్ట్రాలతో పోటీ పెట్టవద్దని 14వ ఆర్థిక సంఘం ముందు చెప్పాం, మాకు న్యాయం చేయమని కోరాం. కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటాను 32శాతం నుంచి 42శాతానికి పెంచడంవలన 2019-20నాటికి ఒడిశా, బిహార్, రాజస్థాన్ రాష్ట్రాలు ఇంతకు ముందు మనకంటె వెనుకబడి ఉన్న రాష్ట్రాలు కూడా మిగులు బడ్జెట్‌లోకి వస్తాయి. కానీ 2019-20నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం లోటు బడ్జెట్‌లోనే ఉంటుంది. అలాంటి పరిస్థితులలోకి మనం నెట్టివేయబడ్డాం.

ఇంకొకపక్క మన రాష్ట్రంలో వెనుకబాటుతనం ఎక్కువగా ఉంది. మానవాభివృద్ధిలో మనం వెనుకబడిపోయాం. ఉత్తరాంధ్ర, రాయలసీమలలో వెనుకబాటుతనం ఉంది. 67.67శాతం అక్షరాస్యతలో దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 35వ స్థానంలో ఉంటే మనం 31వ స్థానంలో ఉన్నాం. అదే విధంగా మహిళా అక్షరాస్యత దేశంలో 64.6శాతం ఉంటే మనం చాలా దిగువన 60శాతంతో చాలా వెనుకబడి ఉన్నాం. అదే విధంగా బడిమానివేసిన పిల్లల విషయంలో మనం మొదటిస్థానంలో ఉన్నాం. మరొకపక్క గర్భిణీస్త్రీలు, శిశుమరణాల రేటులో మనం చాలా వెనుకబడి ఉన్నాం. వెయ్యి జననాలకు శిశుమరణాల రేటు 39 ఉంది. మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలలో శిశుమరణాల రేటు చాలా తక్కువగా ఉంది. ఆసుపత్రులలో మౌలికసౌకర్యాలలో కూడా మనం బాగా వెనుకబడి ఉన్నాం.

అవి కాకుండా ఇటీవల భారత ప్రభుత్వం 14వ ఆర్థికసంఘం ఏర్పాటైన తర్వాత 13 కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలను ఉపసంహరించింది. కేంద్ర ప్రభుత్వం సహాయం అందించే పథకాలు 25 ఉంటే వాటిని కూడా వదలివేశారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వానికి వచ్చే పన్నుల వాటాలో గతంలో రాష్ట్రాలకు 32శాతం ఇస్తుండగా, ప్రస్తుతం దానిని 42శాతానికి పెంచడంతో మీరే కార్యక్రమాలు చేపట్టమని చెప్పే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ చూసిన తరవాత మనకు చాలా ఇబ్బందులున్నాయి. అయితే మనకు ప్రత్యేక ప్యాకేజీ కావాలని ఈ సందర్భంగా గుర్తుపెట్టుకోవాలి. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకోవాలి, రాజధాని నిర్మించుకోవాలి, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, విద్యాసంస్థలు మన రాష్ట్రంలో స్థాపించుకోవాలి. వాటినన్నింటినీ పూర్తి చేసుకోవాల్సిన అవసరముంది. అయితే ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ టైం

ప్రత్యేక ప్యాకేజ్‌ను పూర్తిగా డైల్యూట్ చేశారు. ఒకప్పుడు ప్రత్యేక హోదా ద్వారా వచ్చే సౌకర్యాలను చాలావరకు డైల్యూట్ చేసినందువలన ప్రత్యేక హోదా వచ్చినా అన్ని సమస్యలు పరిష్కారం కావు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలన్నీ కూడా పూర్తిగా అమలుచేయాలి. విభజన బిల్లు సమయంలో పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలు కూడా అమలుచేయాలి. పొరుగు రాష్ట్రాలతో సమానంగా మన రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మనం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ వచ్చేవరకు అన్ని విధాలుగా సహకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ సందర్భంగా ఈ సభలో ఒక తీర్మానం చేసేందుకు రెండు, మూడు విషయాలు మీద్వారా ప్రజలకు తెలియజేయాలి. This House unanimously resolves to request Government of India to accord Special Category Status to the State of Andhra Pradesh and further resolves to recommend Government of India to implement all the provisions contained in the A.P.State Reorganisation Act, 2014 and assurances made by the then Prime Minister of India on the Floor of Rajya Sabha on 20th February, 2014 which include fiscal measures like tax incentives to promote industrialization and economic growth, special financial support for the new capital, special development package, release of balance grant to bridge the revenue deficit, establishment of all educational institutions, and provision of infrastructure facilities provided in Schedule XIII, implementation of Section 8, early completion of Polavaram Irrigation Project and all other commitments made in the Act and assurances made in the Parliament to enable the state to achieve level playing field on par with neighbouring states. కేంద్ర ప్రభుత్వం సమగ్రంగా అన్ని విధాలుగా సహకరిస్తే తప్ప మన రాష్ట్రాభివృద్ధి సాధ్యం కాదని కోరుతున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. గుడివాడలో ఇటీవల ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకుంటూ అతను రాసిన సూసైడ్ లేఖలో "మన ఆంధ్రప్రదేశ్‌కు స్వాతంత్ర్యం వస్తుందా? అది మనకు సాధ్యమేనా? మనం అన్యాయమైపోయాం. సోనియమ్మ మనకు అన్యాయం చేసింది. ఈ రాజకీయాలు ఎపుడు మారుతాయి? వీటన్నింటికి పాలకులు సమాధానం ఇస్తారా?" అని లేఖలో రాసి అతను చనిపోయాడు. దీనినిబట్టి మనకు అర్థమవుతున్నదేమంటే ప్రజల మనోభావాలు, ప్రజల జీవితాలతో రాజకీయాలు చేయడం మంచిది కాదు. ప్రజలకు నమ్మకం కలిగించి, వారిలో కాన్ఫిడెన్స్ కలిగించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆలోచించాలి తప్ప ఇంకొకటి కాదు. భారత ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు ఎదురైన సమస్యలను పరిష్కారం చేయాల్సిన వాటి అన్నింటి పరిష్కారానికి కృషి చేశాం. గడచిన సంవత్సరం కేంద్రంనుంచి కొంతవరకు నిధులు తెచ్చుకొనగలిగాం. ఆ వెసులుబాటుతో మనం ముందుకు వెళుతున్నాం. జూన్ 2వ తేదీన మనం రాష్ట్రావతరణ దినం జరుపుకోవాలి కానీ నవనిర్మాణ దీక్ష పేరుతో మరల గుర్తుచేసుకొని ఏవిధంగా పని చేయాలి, ముందుకు వెళ్లాలని, ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేశాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మన పొరుగు రాష్ట్రాలతో సమానంగా పైకి వచ్చేవరకు ప్రతి సంవత్సరం నవనిర్మాణ దీక్ష చేస్తాం.

రెండోది జూన్ 8వ తేదీన నేను ప్రమాణస్వీకారం చేసిన రోజున మహాసంకల్ప దీక్ష చేపట్టాం. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌ని నెం.1 రాష్ట్రంగా చేసే వరకూ ఈ దీక్ష ఆగదు, ఈ పట్టుదల ఆగదు. బైఫర్‌కేషన్ యాక్టులో కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన స్పెషల్ స్టేటస్ గానీ, వాళ్లిచ్చిన హామీలు గానీ ఇవన్నీ తీసుకుంటూ ముందుకు పోతామని నేను చాలా స్పష్టంగా కోరాను. నిన్న నేను ఒక విషయం మాట్లాడితే కొంతమంది నాయకులు తెగ బాధపడిపోయారు. కానీ ప్రజలకు మనం సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ఆరోజు ఎందుకు మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ విత్‌డ్రా చేసుకున్నారు, మీకు అవసరమేమొచ్చింది? రాష్ట్రం కుతకుతలాడుతుంటే మీరు ఆరోజు నో కాన్ఫిడెన్స్ మోషన్ నోటీసు ఇచ్చి ఎందుకు విత్‌డ్రా చేసుకున్నారో చెప్పాలి గదా? ఆ రోజున పార్లమెంటులో మీరు ఇద్దరు మెంబర్లున్నారు. ఒకటి జగన్మోహన్ రెడ్డి గారు ఆరోజు పార్లమెంటులో ఉన్నారు. రెండవది ఇక్కడున్న వేణుగోపాల్ రెడ్డి గారు కూడా అక్కడున్నారు. ఏమి జరిగిందో చెప్పండి. మీరేమి సాధించారో చెప్పండి. తెలుగుదేశం పార్టీ ఏమి పోరాడిందో, మీరు ఏ విధంగా పోరాడారో ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. మనమే తెలివైన వాళ్లమనుకుంటే మాత్రం ప్రజలు మనకంటే తెలివైన వాళ్లు. ఆ విషయం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఇక్కడున్న నాయకులకుందని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వాళ్లు(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మాట్లాడితే నా విషయం మాట్లాడుతున్నారు. నేను ఎక్కడా రాజీపడను. రాజీపడే సమస్యే ఉండదు. నాకు ఎలాంటి ప్రలోభాలు గానీ, ఎలాంటి బలహీనతలు గానీ లేవు. ఆ విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. గతంలో వాజ్‌పేయి గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మా పార్టీ తరఫున ఒక్క మంత్రిని కూడా తీసుకోకుండా పూర్తిగా సహకరించామంటే రాష్ట్ర ప్రయోజనాల కోసం సహకరించాం తప్ప ఇంకొకటి కాదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. ఈరోజు కూడా కేంద్రంలో మా పార్టీ నుంచి ఇద్దరు మంత్రులున్నారంటే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకుంటాం. విభజన వల్ల ఇబ్బందులు వచ్చాయి. ఆ విభజనలో ఇబ్బందులను పరిష్కరించుకోవాలంటే, అందరితో సమానంగా ముందుకు పోవాలంటే కేంద్ర సహకారం అవసరముందనే ఉద్దేశంతో రెండు పార్టీలు కలిసి ఎన్నికల ముందు పొత్తుపెట్టుకున్నాం. ఈరోజున మా పార్టీకి చెందిన సభ్యులు అక్కడ మంత్రులుగా ఉన్నారు. బిజెపి మంత్రులు ఇక్కడున్నారు.

(శ్రీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: వేణుగోపాల్ రెడ్డి గారూ దయచేసి కూర్చోండి. మీరు తరువాత మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఒక ముఖ్యమంత్రిగా ఏదైతే ప్రజల అవసరాల కోసం, విభజన జరిగిన తరువాత చాలా ఇబ్బందులుంటాయి, ఈ ఇబ్బందులను అధిగమించాలి అందుకే కేంద్రం కూడా సహకరిస్తే తప్ప ఈ ఇబ్బందులను అధిగమించలేపనే ఉద్దేశంతో ఎన్నికల కంటే ముందే మేము బిజెపితో పొత్తు పెట్టుకున్నాం. ఈరోజున ఈ నాయకులు ప్రతీసారి మీరెప్పుడు రాజీనామా చేస్తారని అడుగుతున్నారు. ఇది అలవాటైపోయింది. "నాకు జ్యోతిష్యం చెప్పారు, నేను ముఖ్యమంత్రి అయిపోతాను" అంటున్నారు. ఇదేంటి సార్? జ్యోతిష్యానికి..... మంత్రాలకు చింతకాయలు రాలవు అధ్యక్షా? ఎక్కడకు పోతున్నారు? ఒక బాధ్యత కలిగిన నాయకులు మాట్లాడే మాటలా ఇవి? మీరు కాన్ఫిడెన్స్ పెట్టుకోండి. "రేపు మంచి రోజు వస్తుంది, ఎల్లుండి శుభవార్త వస్తుంది" అంటున్నారు. ఆ శుభవార్తలేమిటో నాకైతే అర్థం కాలేదు. పగటి కలలు వద్దని మీరు గుర్తు పెట్టుకోవాలి. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు చేయండి. సహకరించండి. అట్లాకాకుండా అడ్డుపడితే మాత్రం ప్రజలే మిమ్మల్ని చూసుకునే పరిస్థితి వస్తుంది. నేను ఆరోజు ఒక మాట చెప్పాను. నేను ఒక పెద్దకొడుకుగా ఉండి ఈ రాష్ట్రంలో ఉన్న పేదవాళ్లకు అండగా ఉంటానని చెప్పాను. ఆరోజు ఏదైతే చెప్పానో నేను ఆ మాటకు కట్టుబడి ఉంటాను. ఒక సంవత్సరంలో నేను ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవడం కోసం ఎన్నో కష్టాలు పడ్డాను. ఒకవేళ అవసరమైతే కేంద్రం నుంచి వచ్చే సహాయమే కాకుండా అప్పులు చేసైనా సరే నేను ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవడానికి అను నిత్యం పనిచేస్తాను. దాంట్లో రెండో ఆలోచన లేదు. నేను ఎవరికీ భయపడను. భయపడితే ప్రజల కోసం భయపడతాను తప్ప ఇంకెవరికీ భయపడను. ఆరోజు నేనేదైతే హామీలిచ్చానో ప్రజలకు ఒక సేవకుడిగా ఉంటాను. ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలకు ఒక రక్షకుడిగా ఉంటాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రక్షక బంధంగా ఉంటాను. అంతేగానీ ఎక్కడా రాజీపడే సమస్యే లేదని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఈరోజున నేను కేంద్రంతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుంటున్నానంటే, పదిసార్లు తిరుగుతున్నానంటే నా స్వార్థ ప్రయోజనాల కోసం కాదు. వీళ్ల మాదిరిగా నామీద కేసులు కూడా ఏమీ లేవు. నామీద ఎన్నో కేసులు పెట్టాలని ప్రయత్నం చేసి ఏమీ చేయలేక పోయారు. ధర్మం నావైపు ఉంది. నా నీతి,నిజాయితీ నాకు శ్రీరామరక్ష. ఆ విషయం గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. కాబట్టి నేను ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు. అనవసరంగా రాద్ధాంతం చేయవద్దు. ఈరాష్ట్ర ప్రయోజనాల కోసం నా చివరి రక్తపు బొట్టున్నంత వరకూ పనిచేస్తాను, నిరూపించుకుంటాను. అందుకే ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నికలప్పుడు ఈయనకు అనుభవం ఉంది గతంలో చేశారు, మరలా చేస్తారనే ఆలోచనతో ఓట్లు వేసి మాపార్టీని గెలిపించారు. దానిని నిలబెట్టుకోవలసిన బాధ్యత మాపైన ఉంది. ఏదైనా ఒక మంచి కార్యక్రమానికి మీరు సహకరించారా? (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) గుండె మీద చెయ్యివేసుకుని చెప్పండి. ప్రతీ ఒక్క పనికి అడ్డుపెట్టడం, దానిని జరగనీయకుండా చేయడం తప్ప ఇంకొకటి కనబడటం లేదు. అందుకనే రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

భావితరాల వారి కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. మేధావులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజున మేధావులందరూ ఆలోచించుకోవలసిన అవసరముంది. మనం చేసే పని వలన ఏ విధంగా ముందుకు పోవాలి, కేంద్రం సహకారం ఏవిధంగా తీసుకోవాలి, ఇవన్నీ వాళ్లు ఆలోచించాల్సిన అవసరముంది. ప్రజలు కూడా ఆలోచించాల్సిన అవసరముంది. ఎక్కడా సమస్యల పట్ల రాజీ లేదు. స్పెషల్ స్టేటస్ కావాలి, స్పెషల్ ప్యాకేజీ కావాలి, బైఫర్‌కేషన్‌లో చెప్పిన అన్నీ వసతులు ఇవ్వాలి. అన్ని రాష్ట్రాలతో సమానంగా పైకి వచ్చే వరకూ కేంద్రం చేయూతనివ్వాల్సిన అవసరముంది. ఆ విషయాన్ని నేను పదే పదే విజ్ఞప్తి చేశాను. కలిసి వచ్చే వాళ్లందరూ కలసి రండి. అర్ధం చేసుకునే వాళ్లందరూ రండి. ఒకరిద్దరు అర్ధం చేసుకోకుండా రాజకీయ ప్రయోజనాల కోసం ఏదో చేస్తామంటే మాత్రం మీకు భయపడే పరిస్థితి లేదు. ముందుకు పోవడం తప్ప వెనక్కు తిరిగి చూసే సమస్యే లేదని తెలియజేస్తున్నాను.

రాష్ట్ర ప్రజలందరికీ నేను విజ్ఞప్తి చేసేదేమంటే కష్ట కాలంలో ఉన్నాం. సమస్యలున్నాయి. ప్రజలందరూ ధైర్యంగా ఉండండి. మనమందరం కలిసి సమిష్టిగా ప్రయత్నం చేద్దాం. ఎట్టి పరిస్థితుల్లో కూడా మనం అనుకున్నవన్నీ సాధించే వరకూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. తప్పకుండా సాధించుకుంటూ ముందుకు పోతామని తెలియజేస్తున్నాను. ఈరోజున రాష్ట్రంలో చాలా సమస్యలున్నాయి. నేను ఎప్పుడూ భయపడలేదు. కేంద్రప్రభుత్వం నుంచి కొంత వరకూ మనం డబ్బులు తీసుకువచ్చాం. గత 5 సంవత్సరాల్లో 13th ఫైనాన్స్‌లో రావలసిన డబ్బులు రాకుండా పోతే కేంద్రాన్ని ఒప్పించి మనం కూడా ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉండి ఆ డబ్బులు కూడా తీసుకువచ్చాం. రూ.6000 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు పెడుతున్నాం. భారతదేశంలోనే రూ.24,000 కోట్ల నుంచి రూ.25,000 కోట్ల రైతు రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే. వేరే రాష్ట్రాల్లో ఏమి చేస్తున్నారో మీరు చూస్తున్నారు. మీరు పెద్ద పెద్ద రైతులకు పది లక్షల రూపాయలు, ఇరవై లక్షల రూపాయలు ఇవ్వమంటున్నారు. ఏ రైతైనా సరే వ్యవసాయం కోసం తీసుకున్న అప్పుకు సంబంధించి రూ.1,50,000/- వరకు రుణ విముక్తి చేసిన ఘనత ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానిదే. చరిత్రలో ఎక్కడన్నా ఉంటే చెప్పండి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎప్పుడూ చేయలేదు. డ్వాక్రా సంఘాలకు రూ.10,000/- ఇస్తామన్నాం. అది కూడా ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడా మీరు ఇవన్నీ ఏ రకంగా ఇస్తున్నారు, మీరు ఈ విధంగా ఇస్తే డెఫిసిట్ వస్తుందని అంటే నేను ఒకే మాట చెప్పాను. మేము కష్టపడుతున్నాం, వనరులు సమీకరించుకుంటున్నాం, వృథా ఖర్చుని అదుపు చేస్తాం. మా కష్టంతో మా వనరుల్ని పెంచుకుంటున్నాం. మీరు ఏదైతే విభజన చట్టంలో చెప్పారో అవన్నీ ఇవ్వాలి. అవన్నీ ఇస్తే అందరికంటే మెరుగ్గా మేము నిలదొక్కుకుంటాం, మేము నిలదొక్కుకుంటే జాతీయ అభివృద్ధి కోసం దోహదం చేస్తాం. అలాంటి శక్తి ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. దీనికి పూర్తిగా సహకరించమని నేను కోరాను. మనకు రాజకీయాలు కాదు కావలసింది. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధి కావాలి. దయచేసి ప్రతీఒక్క ఎంఎల్ఏని సహకరించమని కోరుతున్నాను. అట్లా కాకుండా ఏదో విధంగా చెడగొట్టాలని మీరు ప్రయత్నం

చేస్తే మాత్రం చెడగొట్టలేరు గానీ చెడ్డపేరు మాత్రం మీకు వస్తుంది. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలని మరొక్కసారి మిమ్మల్ని కోరుతూ ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

12/11-30 AM

ప్రజల తరపున ఈ శాసనసభలో ఉన్న ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేస్తున్నాను, అన్ని రాజకీయ పార్టీల ఎంపీలను సమిష్టిగా కలుద్దాం, ముందుకెళదాం. ఎట్టి పరిస్థితుల్లో కేంద్రాన్ని ఒప్పిద్దాం, మనకు రావాల్సిన అన్ని పనులను మంజూరు చేయించుకోవడం కోసం, సభ్యులందరు కలిసి రావాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ, మళ్లీ ఒక్కసారి అందరినీ విజ్ఞప్తి చేస్తున్నా, ఈ ప్రభుత్వం రాజీపడడం, ఎట్టిపరిస్థితుల్లో ఇవన్నీ సాధించుకొని భారతదేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేసే వరకు దృఢ సంకల్పంతో ముందుకు పోతాం. దానికి అందరూ కలిసి రావాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ, అందరికీ నమస్కారాలు. జైహింద్.

(ఈ దశలో సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్‌రెడ్డి గారూ,మీరు మాట్లాడాలనుకొంటున్నారా వారికి అవకాశం ఇవ్వమంటారా?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : వారికి అవకాశం ఇవ్వండి తర్వాత నేను మాట్లాడతాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు: అధ్యక్షా, ఈరోజు మనం స్పెషల్ స్టేటస్ గురించి మాట్లాడుకుంటున్నాం. ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. అయినప్పటికీ, దీని మీద ఇంతకు ముందు పార్లమెంటులో ఏమి జరిగింది అన్న దానిని మనం ప్రజలు కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోజు పార్లమెంటులో సభ్యులుగా ఉన్న గౌరవ ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి గారు, అట్లాగే వేణుగోపాల్‌రెడ్డి గారు ప్రస్తుతం శాసనసభలో ఉన్నారు. వారి ద్వారా అసలు పార్లమెంటులో ఏమి జరిగింది అనేది ఒక్కసారి ఇద్దరు చెబితే ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. అదొక విషయం. రెండోది, గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి గారు జాతకం చూపించుకుంటే ముఖ్యమంత్రి అవుతున్నారని చెప్పారని చెప్పడం జరిగింది. నేను జగన్మోహన్‌రెడ్డి గారిని అడిగేదేమంటే వారు జాతకం చూపించుకున్నారా, చూపించుకుంటే వారు ముఖ్యమంత్రి అవుతారని జాతకం చూసిన వారు ఏమైనా చెప్పారా అన్నది వారు కూడా చెబితే అందరికీ అర్థమవుతుంది. నమస్కారం అధ్యక్ష.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు కరెక్ట్‌గా గంటన్నరసేపు మాట్లాడారు. మా సభ్యులెవ్వరు డిస్టర్బ్ చేయలేదు. ఆన్‌రికార్డ్ చెప్పడానికి ఈ మాట చెబుతున్నాను. టైమ్ కూడా నోట్ చేశాం. టైమ్ కూడా మీకు చూపించాను. తర్వాతనే చర్చలోకి పోతున్నాను. ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక హోదా గురించి జరిగే చర్చ మీద చాలా చాలా చెప్పుకొచ్చారు. ప్రత్యేక హోదా మీద మాత్రం తను ఏమి చేస్తాడు, 15 నెలల నుంచి ఎందుకు ఏమి చేయడం లేదు. మరో వారమో మరో రెండు వారాలో మరో నెలనో ఇలాగే కొనసాగితే తను ఏమి చేయబోతున్నాడో అన్న మాటలే తప్ప మిగతావన్నీ ఏవేవో చెప్పుకొచ్చారు. నోట్ ఇచ్చారు కానీ చాలా విషయాలు ఆ నోట్‌లో పొందుపరచనివి, అబద్ధాలు అర్ధ సత్యాలతో అభాండాలు వేశారు. ఎక్కువ సమయం తీసుకోకుండా I just want to recap. సబ్జెక్ట్‌లోకి పోయేముందు ఆ రోజు పార్లమెంటులో ఏమి జరిగిందన్నది చెప్పాలి. ఎందుకంటే దాని పైన అభాండాలు కూడా వేశారు కాబట్టి I just want to recap on that. డిసెంబర్, 2013 మరియు ఫిబ్రవరి 2014 ఈ రెండు పార్లమెంటు సమావేశాలు 19 రోజులు పాటు జరిగాయి. Out of 19 days, 14 రోజులు ఈ రెండు సమావేశాల్లో నో కానిఫిడెన్స్ మోషన్‌ను మూవ్ చేయడం జరిగింది. 14 రోజులు మూవ్ చేస్తే Not even once, the Lok Sabha admitted the 'No Confidence Motion.' లోక్‌సభ సమావేశాలు డిసెంబర్‌లో 05.12.2013 నుంచి 18.12.2013 వరకు, ఫిబ్రవరిలో 05.02.2014 నుంచి 21.02.2014 వరకు జరిగాయి. Number of days the Lok Sabha held session in the month of December – 10 days; Number of days the Lok Sabha held session in the month of February – 9 days. డిసెంబర్‌లో మూడు సార్లు అవిశ్వాస తీర్మానాన్ని మేము ఇచ్చాము. ఫిబ్రవరిలో మళ్లీ అయిదు రోజులు అవిశ్వాస తీర్మానాన్ని మేము ఇచ్చాము. ఇక్కడ ఒక్క మాట చెప్పాలి. అవిశ్వాస తీర్మానం అన్నది ప్రతి ఒక్కరు వెళ్లి ఇవ్వవలసిన పని లేదు. అవిశ్వాస తీర్మానం అన్నది ఎవరు ఇచ్చినా కూడా, ఆ అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ గారు చదివినప్పుడు 50 మంది లేచి నిలబడి మేము మద్దతిస్తున్నామని స్పీకర్ అడిగినప్పుడు చెప్పాలి. ఆ నోటీసును ఒక్కరిచ్చినా సరిపోతుంది. ఇద్దరిచ్చినా సరిపోతుంది. ఆరు మంది ఇచ్చినా సరిపోతుంది. ఎంత మంది ఇచ్చినా సరిపోతుంది. కానీ ఒక్కరిచ్చినా కూడా 50 మంది సభలో లేచి నిలబడ్డారా లేదా అన్నది చూసుకోవాల్సిన అంశం. అందుకనే ఇక్కడ చెప్పాలి. 14 సార్లు అవిశ్వాస తీర్మానం పైన నోటీసును ఇచ్చినప్పటికీ Not even once ఒక్కసారి కూడా లోక్‌సభలో నో కాన్ఫిడెన్స్ మోషన్ అడ్మిట్ కాలేదు. ఇది చాలా వ్యాలిడ్ పాయింట్.

అదేవిధంగా చంద్రబాబు నాయుడు గారు అన్నారు. డిసెంబర్‌లో జగన్మోహన్‌రెడ్డి గారు, రాజమోహన్‌రెడ్డి గారు అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చి వెనక్కు ఎందుకు తీసుకున్నారు అన్నారు. అవిశ్వాస తీర్మానం ఆ రోజు ఇచ్చి వెనక్కు తీసుకునేటప్పుడు, డిసెంబర్‌లో ఆరోజు మేము ఇచ్చే సమయానికి అది మూడవ సారి. దాని తర్వాత మళ్లీ ఫిబ్రవరిలో అయిదు సార్లు ఇచ్చాము. అది వేరే విషయం. డిసెంబర్‌లో మూడో సారి ఇచ్చేటప్పుడు మేము ఒక లెటర్ ఇచ్చాము. ఆ లెటర్ మీద ఆన్ రికార్డ్ స్పీకర్ గారు స్టాంప్ కూడా వేశారు ఆ కాపీని మీకు కూడా అందజేస్తాం.

బహుశా వాళ్ల దగ్గర ఆ కాపీ ఉన్నప్పటికీ కావాలని ఆ కాపీని చదవకుండా వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి నేను ఒక్కసారి ఆ లెటర్‌ను చదువుతాను. "In view of the Lok Pal Bill being introduced now, what was not earlier present in the Bulletin but now it has been added in the supplementary bulletin. In view of this, we hereby withdraw the 'No Confidence Motion' for today and wish to place it tomorrow."

(అంతరాయం)

అయ్యా.. ఇంగ్లీషు రాకపోతే కాస్త నేర్చుకోండి. We hereby withdraw the 'No Confidence Motion' for today and wish to place it tomorrow." అధ్యక్షా ఇది ఆ రోజు చేశాము. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా అదే రోజు గనుక ఇదే నో కాన్ఫిడెన్స్ మోషన్‌ను వెనక్కు తీసుకోకపోయి ఉంటే, జగన్ లోక్‌పాల్ బిల్లుకు వ్యతిరేకం, లోకాయుక్త బిల్లుకు వ్యతిరేకం అని మళ్లీ ఒక బండ వేస్తారు. నేను ఒకటి స్పష్టంగా చెప్పదలచుకున్నదేమంటే డిసెంబర్‌లో ఇచ్చాము ఆ తర్వాత మళ్లా ఫిబ్రవరిలో అయిదు సార్లు ఇచ్చాము.

(ఈ దశలో గౌరవ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తనకు అవకాశం ఇవ్వల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ ः జగన్మోహన్‌రెడ్డి గారూ.. ఒక్క నిమిషం, ఎస్ మంత్రి గారు.

SRI YANAMALA RAMAKRISHNUDU: Small clarification. I am not saying anything. Only a small clarification. బాగానే ఉంది, జగన్మోహన్‌రెడ్డి గారు చాలా స్పష్టంగా చెప్పారు. నేను నో కాన్ఫిడెన్స్ మోషన్‌ను విత్‌డ్రా చేసుకున్నాను. ఎందుచేతనంటే నాకు వేరే ప్రాబ్లమ్స్ ఉంటాయనేది చాలా స్పష్టంగా చెప్పారు. కానీ నేను ఒకటే ప్రశ్న సూటిగా అడుగుతున్నాను. అసలు నో కాన్ఫిడెన్స్ మోషన్‌కు లోక్‌పాల్ బిల్లుకు సంబంధం ఏమిటి? అదేమైనా క్లారిఫై చేయగలరా? లోక్‌పాల్ బిల్లు బిజినెస్‌లో వస్తే బిజినెస్‌లో వస్తుంది వెళ్లుతుంది, అప్పుడు కావాలంటే మీ ఓటు అటైనా వేయొచ్చు ఇటైనా వేయొచ్చు. అసలు నో కాన్ఫిడెన్స్ మోషన్‌కు లోక్‌పాల్ బిల్లుకు సంబంధం ఏమిటి? లోక్‌పాల్ బిల్ వస్తుంది కాబట్టి నేను విత్‌డ్రా చేసుకున్నానంటే most unjustified case. వేరే కారణాలు ఉండి ఉంటాయి. అందుకే మీరు నో కాన్ఫిడెన్స్ మోషన్ విత్‌డ్రా చేసుకున్నారు.

13/11.40 AM

శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిः అధ్యక్షా, "పచ్చకామెర్లు ఉన్న వాళ్లకు లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది". మన కర్మ ఇది. ఎనిమిది సార్లు No Confidence Motion పైన నోటీసులివ్వడం జరిగింది. మామూలుగా ఒక్క సభ్యుడిచ్చినా కూడా No Confidence Motion మిగిలిన వాళ్లు అందుకు నిలబడ్డారా, లేదా అనేదే ఇంపార్టెంట్. అసలు ఆశ్చర్యమేమిటంటే, ఆరోజున రాష్ట్రాన్ని విడగొట్టే పరిస్థితుల్లో No Confidence Motion ఇస్తూ సభలో గొడవ చేస్తూ ఉంటే,

అధికారంలో ఉన్న వాళ్లు, ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు ఇద్దరూ కలిసినప్పుడు No Confidence Motion తరఫున నిలబడేందుకు యాభై మంది సభ్యులు కూడా లేని పరిస్థితుల్లో ఆరోజున పార్లమెంట్ జరిగింది. అయినా కూడా మేం ఎనిమిది సార్లు No Confidence Motion ఇచ్చాం. డిసెంబర్ మాసంలో, జనవరి మాసంలో No Confidence Motion ఇచ్చాం. కత్తికి రెండు వైపుల పదునుంటుందనే విధంగా లోకాయుక్త బిల్లుకు మేం వ్యతిరేకం చేస్తే, లోకాయుక్త బిల్లుకు, లోక్‌పాల్ బిల్లుకు జగన్ వ్యతిరేకమని అనగల్గుతారు. అందుకు కారణమేమిటంటే చంద్రబాబు నాయుడు గారేమో ఇక్కడ కూర్చుంటారు. అక్కడ ఎం.పి.లతో రాజ్యసభలో ఒక మాట మాట్లాడిస్తారు. మరో వైపు లోక్ సభలో వారి సభ్యుల చేత ఇంకొక మాట మాట్లాడిస్తారు. ఆయనేమి చేసినా చెల్లుబాటు అవుతుంది. కిరణ్ సర్కార్‌ను కాపాడటం కోసం ఇక్కడ ఏకంగా చంద్రబాబు నాయుడు గారు ప్రయత్నం చేశారు. చంద్రబాబు నాయుడు గారు వారి పార్టీ సభ్యులకు విప్ జారీ చేసి మరీ కిరణ్ సర్కార్‌ను కాపాడే కార్యక్రమం చేశారు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు అధికార పార్టీ సభ్యుల వైపు చూస్తూ "షేమ్, షేమ్" అంటూ నినాదాలు చేయసాగారు)

అయినా వారికి చెల్లుబాటు అవుతుంది. ఆరోజు కిరణ్ సర్కార్‌ను కాపాడే కార్యక్రమంలో సభలో 294 మంది శాసనసభ్యులున్న ఇదే అసెంబ్లీలో ఆరోజున 146 మంది సభ్యులు మాత్రమే కిరణ్ సర్కార్‌కు ఓటు వేయడం జరిగింది. అంటే, 148 మంది కిరణ్ సర్కార్‌కు మద్ధతు తెలపాల్సిన చోట 146 మంది సభ్యులు మాత్రమే ఆనాడు మద్దతు తెల్పడం జరిగింది. అంటే, Two Members short of majority. అయినా, ఆనాడు కిరణ్ సర్కార్ నిలబడిందంటే, దానికి కారణం చంద్రబాబు నాయుడు గారేనని చెప్పడానికి సిగ్గుపడాలి. ఆనాడు వారి సభ్యులకు విప్ జారీ చేసి మరీ కిరణ్ సర్కార్‌కు మద్దతు తెల్పడం జరిగింది. అందుకు వాళ్లు సిగ్గుపడాలి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు అధికార పార్టీ సభ్యుల వైపు చూస్తూ "షేమ్, షేమ్" అంటూ నినాదాలు చేయసాగారు)

మనం టాపిక్‌లోకి వెళ్దాం. ఎందుకంటే, రాష్ట్రం విడిపోయింది. రాష్ట్రాన్ని విడగొట్టడానికి ఎవరు ఓట్లు వేశారు, ఎవరు మద్దతు తెలిపారు, ఎవరు ఓటు వేయకుండా నిజాయితీగా నిలబడ్డారనేది రాష్ట్ర ప్రజలకందరికి కూడా తెలుసు. అది కాకుండా ఎక్కువ సమయం వృథా చేయకుండా ఇక టాపిక్‌లోకి పోదాం.

అధ్యక్షా, అసలు స్పెషల్ క్యాటగిరి స్టేటస్ అన్న ప్రస్తావన మన దగ్గరకు ఎందుకు వచ్చింది? ప్రత్యేక హోదా అంటే ఏమిటి? ఎటువంటి పరిస్థితుల్లో ప్రత్యేక హోదా అనే అంశం ప్రస్తావనకు వచ్చింది? ఒకసారి గత చరిత్రలోకి మనం పోవాల్సిన అవసరముంది.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి (గుంటూరు వెస్ట్): అధ్యక్షా.....

(ఆ సమయంలో అధికారపార్టీకి చెందిన సభ్యులు సర్వశ్రీ కె.అచ్చెన్నాయుడు, కాలువ శ్రీనివాసులు, శ్రీమతి యామినీబాల తదితరులు వేణుగోపాల రెడ్డి గారికి మాట్లాడే అవకాశం కల్పించాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

మిస్టర్ స్పీకర్: వేణు గోపాల రెడ్డి గారు, దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, హైదరాబాద్ వంటి నగరాన్ని మన నుంచి తీసివేస్తున్నారు. మన నుంచి హైదరాబాద్ వంటి మహా నగరాన్ని తీసివేస్తున్న పరిస్థితులుంటే, 70 శాతం manufacturing అంతా కూడా హైదరాబాద్ నగరంలోనే ఉంది. అంటే, 70 శాతానికి పైగా హైదరాబాద్ నగరంలో పరిశ్రమలన్ని కూడా ఉన్నాయి. 95 శాతం సాఫ్ట్‌వేర్ అంతా కూడా హైదరాబాద్ నగరంలోనే ఉంది. మరి ఇటువంటి హైదరాబాద్ నగరాన్ని సీమాంధ్ర నుంచి వేరు చేస్తే సీమాంధ్ర ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సీమాంధ్ర ప్రజలకు ఇబ్బందులు కల్గజేసే పరిస్థితులు రాకుండా ఉండాలంటే కచ్చితంగా ప్రత్యేక హోదా ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చినప్పుడే సీమాంధ్రకు మంచి జరుగుతుంది, మంచి జరుగుతుందనే ఉద్దేశంతో ప్రత్యేక పరిస్థితుల మధ్య ఆరోజున పార్లమెంట్‌లో జరిగిన చర్చ సందర్భంగా భారత ప్రధాన మంత్రి పార్లమెంట్‌లో హామీ ఇచ్చారు. పార్లమెంట్‌లో ప్రధాన మంత్రి గారు హామీ ఇస్తే, ఆనాడు ప్రతిపక్షంలో కూర్చోని ఉన్న పార్టీలు బి.జె.పి., తెలుగుదేశం పార్టీ కూడా ఉన్నాయి. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు కూడా ఉన్నారు. వీళ్లంతా కూడా ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈనాడు కేంద్రంలో ఉన్న మంత్రి గారు కూడా ప్రధాన మంత్రి గారు చెప్పిన హామీకి హర్షం తెలుపుతూ, ఐదేళ్లు మాత్రమే కాదు, మేం అధికారంలోకి వచ్చిన తరువాత దాన్ని పదేళ్లు ఇస్తామని కూడా బి.జె.పి. తరపున ఒక అడుగు ముందుకేసి హర్షించే విధంగా ఆరోజున స్టేట్‌మెంట్ ఇచ్చి, ఆ తరువాత రాష్ట్రాన్ని విడగొట్టేందుకు అందరు కూడా కలిసికట్టుగా ఓట్లు వేశారు.

అధ్యక్షా, నేను ఇక్కడ అడుగుతున్నదొక్కటే. పార్లమెంట్‌లో అటువైపు అధికార పక్షంలో ఉన్న ప్రధాన మంత్రి పార్లమెంట్‌లో హామీ ఇస్తే, ఆరోజున ప్రతిపక్షంలో ఉన్న పార్టీలన్ని కూడా అందుకు మద్దతునిస్తే మళ్లీ ఈరోజున అటువంటి హామీనే ఈనాటి కేంద్రంలోని ప్రభుత్వం పట్టించుకోలేని పరిస్థితిలోకి పోతుంటే, పార్లమెంటరీ డెమాక్రసీని నిజంగా మనం ఏమనుకోవాలో ఒకసారి ఆలోచించాల్సిన అవసరముంది. పార్లమెంటరీ క్రెడిబిలిటీని ఏమనుకోవాలో ఒకసారి మనంతట మనం ప్రశ్నించుకోవాల్సిన అంశం మనముందుంది.

అటువంటి పరిస్థితుల మధ్య ఆరోజున పార్లమెంట్‌లో ప్రధాన మంత్రి హామీ ఇచ్చి ప్రత్యేక హోదాను రాష్ట్రానికి కచ్చితంగా కల్గజేస్తాం, ఐదేళ్లు కాదు, పదేళ్లు ఇస్తామని ఆరోజున చెప్పి ఆ తరువాత రాష్ట్రాన్ని విడగొట్టిన తదుపరి సాధారణ ఎన్నికలకు వెళ్లడం జరిగింది.

అధ్యక్షా, నేనిక్కడ ఒక మాట చెప్పాల్సిన అవసరముంది. అసలు ప్రత్యేక హోదా అంటే ఏమిటి? ప్రత్యేక హోదా కల్పించడం వల్ల రాష్ట్రానికి జరిగే మేలేమిటి? ప్రత్యేక హోదా వల్ల జరిగే మంచేమిటి? ఆ అంశాలను మనం ప్రస్తావించుకోవాలి. అన్ని విషయాలను ఒక అడుగు ఆలస్యంగా చెబుతాను.

అంతకంటే ముందు ప్రత్యేక హోదాకు సంబంధించిన టాపిక్‌ను కంటిన్యూ చేస్తున్నట్టుగానే ఎన్నికలకు ముందు పాత విషయాలన్ని చెప్పి ఆ తరువాత ఎన్నికలకు పోయారు. ఎన్నికలకు వెళ్లినప్పుడు ఏమి జరిగిందనేది మీకు కూడా గుర్తు ఉండే ఉంటుంది. ఎన్నికలకు పోయినప్పుడు ఏ గ్రామంలో చూసినా గోడల పైన రాతలు కనిపించేవి. టి.వి. ఆన్ చేస్తే ఏ ఛానల్‌లో చూసినా కూడా అడ్వర్‌టైజ్‌మెంట్లు వినిపించేవి. చంద్రబాబు నాయుడు గారు మైక్ పట్టుకుని ఏమి మాట్లాడినా కూడా ఇవే హామీలు వినిపించేవి.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి నోట్లో నుంచి హామీలు వచ్చేవి, టి.వి. ఆన్ చేస్తే దృశ్యాలు కనిపించేవి, గ్రామాల్లోని గోడల మీద, రోడ్ల మీద ఫ్లెక్సీల మీద మైక్ పెట్టి చెప్పిన మాటలు కనిపించేవి. "రుణాలన్ని కూడా పూర్తిగా బేషరతుగా మాఫీ కావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి" అనే మాటలు వినిపించేవి.

(అధికారపక్ష సభ్యులచేత సభకు అంతరాయం)

అవునండి, ఆరోజున ఈ మాటలు వినిపించేవి. "బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం ఇంటికి రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి" అనే మాటలు వినిపించేవి.

అధ్యక్షా, గ్రామాల్లోని ఏ గోడ మీద చూసినా అవే మాటలు కనిపించేవి. "డ్వాక్రా మహిళా సంఘాలు బ్యాంకుల నుండి తీసుకున్న ఋణాలు పూర్తిగా మాఫీ కావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి" అనే మాటలు కూడా వినిపించేవి. ఆరోజున టి.వి.ఆన్ చేస్తే, ఇంటికి వెళ్లినప్పుడు వినిపించిన మాటలనే నేను చెబుతున్నాను. "జాబు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి, ఒకవేళ జాబు ఇవ్వలేకపోతే ఇంటింటికి రెండు వేల రూపాయలు నిరుద్యోగభృతిని యువతకు ఇస్తాం" అనే మాటలు ప్రతి గోడ మీద కనిపించేవి. టి.వి.ల్లో కనిపించేవి.

అంతేకాదు, చంద్రబాబు నాయుడు గారు పబ్లిక్ మీటింగ్‌ల్లో మైక్ పట్టుకుంటే చాలు "రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తాం, ప్రత్యేక హోదా వల్లనే రాష్ట్రానికి ప్రయోజనం చేకూరుతుంది, ప్రత్యేక హోదా వల్లనే రాష్ట్రం బాగుపడుతుంది" అని చెప్పేవారు.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా.....

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు ఒక నిమిషం కూర్చోండి. వేణుగోపాల రెడ్డి గారు మాట్లాడతారు.

వేణుగోపాలరెడ్డి గారు, మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా.....

MR SPEAKER: You can continue Jagan Mohan Reddy garu.....
వేణుగోపాలరెడ్డి గారు మాట్లాడిన తరువాత మళ్లీ కంటిన్యూ చేయండి. మాట్లాడండి వేణుగోపాల రెడ్డి గారు.....

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి (గుంటూరు–వెస్ట్): అధ్యక్షా, గౌరవ స్పీకర్ గారికి ధన్యవాదాలు. ముఖ్యంగా ఆరోజున Outgoingగా ఉన్నటువంటి కేంద్రంలోని యు.పి.ఎ. 2 ప్రభుత్వం ఏ బిల్లు ప్రవేశపెట్టకూడదని, మరీ ముఖ్యంగా Andhra Pradesh Re-Organization బిల్లును అసలు ప్రవేశపెట్టకూడదని, ఆనాటి ప్రభుత్వానికి నైతిక హక్కులేదని చెబుతూ మేం గగ్గొలు పెడుతూ No Confidence Motion ఇస్తే, 2013వ సంవత్సరంలో ఉన్నటువంటి లోక్‌పాల్ బిల్లును మేం సమర్థిస్తామని చెప్పడం ఎంతవరకు సబబు? ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి గారికి నేను మీ ద్వారా ఒకటే చెబుతున్నాను. ఈ సభలో మాట్లాడేటటువంటి నైతిక హక్కు మీకు లేదు. ఒకసారి వెనక్కు తిరగేసి చూసుకుంటే ఆ ప్రక్కనున్న ఎమ్మెల్యేలకు కూడా అనిపిస్తుంది. జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో మనం పనిచేస్తున్నామా అనే పరిస్థితి ఈనాటి వారి ఎమ్మెల్యేలకు అనిపిస్తుంది. ఆ విధంగా ఆనాడు వైఎస్ఆర్‌సిపికి చెందిన పార్లమెంట్ సభ్యులు లోక్‌సభలో ప్రవర్తించారు. కారణం ఏమిటంటే, "పోరాడే వాడు శివం, పోనీలే అనేవాడు శవం". మేం ఈ రాష్ట్రం కోసం పోరాడాం. మాకు మాట్లాడే నైతిక హక్కు ఉంది. ఆనాడు మా తెలుగుదేశం పార్టీ తరఫున నలుగురు సభ్యులం ఉన్నా కూడా పార్లమెంట్‌ను స్తంభింపజేసి ఈ రాష్ట్రం కోసం పోరాడటం జరిగింది. కానీ, వారి పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులుండగా, ఆనాడు ఒక సభ్యుడు జైలు నందుంటే, ఇంకో సభ్యుడు అసలు పార్లమెంట్‌కు వచ్చేవాడే కాదు. ఆనాడు 37% గా ఉన్నటువంటి వైఎస్ఆర్‌సిపికి చెందిన పార్లమెంట్ సభ్యులకు మాట్లాడే నైతిక హక్కు

లేనే లేదు. జగన్మోహన్ రెడ్డి గారు గత కాలం నాటి క్లిప్పింగ్స్ చూసుకుని ఈ రాష్ట్రం కోసం ఎవరైతే కష్టపడుతున్నారో వాళ్లకు మద్ధతివ్వాల్సిన పరిస్థితి ఉంది తప్ప వేరొకటి కాదు.

ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి గారు పార్లమెంటులో ఆనాడు జరిగినటువంటి సంఘటనలకు క్షమాపణలు చెప్పాలి. ఆయనకు ఎటువంటి పరిస్థితుల్లో కూడా మాట్లాడే నైతిక హక్కు లేదు. కచ్చితంగా తెలుగుదేశం పార్టీ తరఫున మాట్లాడే అవకాశం నాకిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు..... మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఆరోజు ఎన్నికలకు ముందు ఏ గోడ మీద చూసినా అవే రాతలు, ఏ టి.వి.ఆన్ చేసినా అవే మాటలు, గ్రామాలకు వెళ్లితే ఫ్లెక్సీలకు లైట్లు పెట్టి కనిపించేవి అవే.

14/11-50 AM

మిస్టర్ స్పీకర్ ఃజగన్మోహన్‌రెడ్డి గారు..

శ్రీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఃఅధ్యక్షా, ఆ రోజు ఎన్నికలకు ముందు ఏగోడమీద చూసినా అవేరాతలు, ఏ టీవి ఆన్ చేసినా అవే మాటలు, గ్రామాలకు వెళ్లితే ఫ్లెక్సీలకు లైట్స్ కట్టి కనిపించేవి అవే.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు శ్రీ కె.రవికుమార్ తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాలని సభాపతిగారిని కోరారు.)

ఆరోజుల్లో చంద్రబాబు నాయుడు గారు మైకు ఎప్పుడు పట్టుకున్నా మాట్లాడే మాటలు అవే. బీజేపీ కూడా వారి ఎన్నికల ప్రణాళికలో ఈ మాటలు పెట్టారు. కేంద్ర సహాయంలో భాగంగా విభజనానంతరం అయిదేళ్లపాటు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ఈ హోదాను మరోఅయిదేళ్లు పొడిగిస్తుందని బీజేపీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చింది. ఈరోజు ఏమి చెప్పదలచుకున్నానంటే, ప్రత్యేక హోదా ఎందుకు అవసరం, ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేక హోదామీద అవగాహన లేని పరిస్థితి ఈవేళ కనిపిస్తోంది.

(షేం.. షేం.. అంటూ ప్రతిపక్ష పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

(అందుకు ప్రతిగా అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఎస్... చంద్రబాబునాయుడుగారు గత జనరేషన్, మేము ఈనాటి జనరేషన్. చంద్రబాబునాయుడు గారికి తెలియని చాలా విషయాలు మాకు తెలుసు. ఎందుకంటే మేము హోంవర్క్ చేస్తాం. ప్రతిదానికి డాక్యుమెంట్స్ చూపిస్తాం. చంద్రబాబు నాయుడు గారు స్టడీ చేయరు. ఆయనకు ఆ ఓపికా లేదు, సమయం లేదు. నేను ప్రత్యేక హోదా గురించి చెబుతాను, సభలోని ప్రతి శాసనసభ్యుడు కూడా..

(అధికార పక్ష సభ్యులచే సభకు అంతరాయం. ఈ దశలో శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి శ్రీయనమల రామకృష్ణుడు తమ స్థానం నుండి లేచారు.)

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

MR.SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు subject నుండి డీవియేట్ అవుతున్నారు. డీవియేట్ కావద్దని నా రిక్వస్ట్. అదే కాకుండా ప్రజలకు ఏవిధంగా సహాయం చేయాలి, రాష్ట్రానికి ఏ విధంగా సహాయం చేయాలనేది చంద్రబాబు నాయుడు గారు హోంవర్క్ చేస్తారు. సూట్‌కేస్ కంపెనీస్ ఎలా పెట్టుకోవాలి, మనీ లాండరింగ్ ఎలా చేసుకోవాలి, అదేవిధంగా ఈ రాష్ట్రాన్ని ఎలా దోచుకోవాలి అనేది మీరు వర్కౌట్ చేస్తారు, దానిలో మాకు అనుభవం లేదు.

(ఈదశలో ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మాకు అనుభవం ఉందల్లా రాష్ట్ర ప్రజలకు ఏమిచేయాలి, రాష్ట్రానికి ఏమి చేయాలనే దానిపై ఆయన 24గంటలూ పనిచేస్తారు. మీరు మీనాన్న గారు కలిసి పనిచేసింది దాదాపు సూట్‌కేస్, బ్రీఫ్‌కేస్ కంపెనీస్. అందుకనే ఈరోజున ప్రతి శుక్రవారం మనం జైలును దర్శనం చేసుకోవాల్సి వస్తుంది. అందుచే మాతోటి మీరు పోల్చుకోవద్దు. మీతోటి మేము పోల్చుకోం కూడా.

(ఈదశలో ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ వైఎస్. జగన్మోహన్‌రెడ్డి : కరెక్టే అధ్యక్షా, ఈమధ్యకాలంలో కాస్త చంద్రబాబునాయుడు గారు ఓటుకు కోట్లమీద ఎక్కువ హోంవర్క్ చేస్తున్నారు.

(ఈదశలో షేం. షేం.. అంటూ ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

విషయంలోకి వస్తే, ప్రత్యేక హోదా అంటే ఏమిటి? అందరూ వింటే మంచిది. ప్రత్యేక హోదా వలన మనకు జరిగే మేలు ఏమిటి అంటే నేను చూపించే ఈ డేటా పార్లమెంట్ రీసెర్చ్ సెంటర్ నుండి తీసుకొచ్చిన డేటా అధ్యక్షా. This data is brought from the Government of India, Finance Department, Parliament Research Centre. Internetలో మీరు కూడా చూడొచ్చు. ప్రత్యేక హోదావలన ప్రధానంగా రెండు రకాలుగా మేలు జరుగుతుంది. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రానికి గ్రాంట్ అన్నది 90% లోన్స్10%గా ఇస్తారు. గ్రాంట్ అంటే కేంద్రప్రభుత్వం నుండి మనకు వచ్చే నిధులు వెనుకకు ఇవ్వవలసిన పనిలేదు. దానినే గ్రాంట్ అంటారు. ప్రత్యేక హోదాగల రాష్ట్రానికి ఆ గ్రాంట్స్ అనేవి 90%గా ఉంటుంది. 10% మాత్రమే లోన్‌గా ఉంటుంది. అదే ప్రత్యేక హోదా లేని రాష్ట్రం అయితే, ఆ గ్రాంట్ కాంపోనెంట్ 30%గా ఉంటుంది లోన్ 70%గా ఉంటుంది. ప్రత్యేక హోదాతో మేలు జరిగితే, అంటే మనకొచ్చే శాతంలో గ్రాంట్స్ ఎక్కువుగా ఉంటాయి కాబట్టి రాష్ట్రం మీద అప్పుల ఒత్తిడి తక్కువ అవుతుంది. గ్రాంట్స్ ఎక్కువ వస్తాయి కాబట్టి మన పరిస్థితి బాగుంటుందన్నది ఒక అంశం. రెండవ అంశం ఏమంటే beyond additional plan resources, Special Category States can enjoy concessions in Excise, Customs duty, income tax rates and corporate tax rates as determined by the Government. అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు మాటల్లో చెబుతూ, Industrial Incentives వేరే, ప్రత్యేక హోదా వేరే అన్నారు. కాదు అధ్యక్షా. చంద్రబాబు నాయుడు గారు కాస్త తెలుసుకుంటే మంచిది. ఇది Parliament Research Centre నుండి తీసుకువచ్చిన డేటా Beyond అనే పదానికి మీనింగ్ తెలిస్తే మంచిది. Beyond Additional Plan Resources Special Category States can enjoy concessions in Excise, and Customs duty Income tax rates, and Corporate Tax rates as determined by the Government. నేను ఇక్కడ ఇంకొక మాట కూడా అడగాల్సి ఉంది అధ్యక్షా, ఈరోజు 11రాష్ట్రాలు ప్రత్యేక హోదా కలిగి ఉన్నాయి. ప్రత్యేక హోదాతో ఉన్న ఈ 11 రాష్ట్రాల్లో Industriesకు సంబంధించి Industrial Incentives ఏవైతే ఉన్నాయో, Excise duty exemption 100% , Income Tax exemptions 100% ఏవైతే ఉన్నాయో, they are meant for the first five years. ఆ తరువాత 5 years కు 70% exemptions ఏవైతే ఉన్నాయో, ఆ మినహాయింపుల గురించి ఈవేళ నేను సభలోనే అడుగుతున్నాను. అటువంటి మినహాయింపులు, ప్రోత్సాహకాలు వేరే ఏ రాష్ట్రానికైనా ఉన్నాయా అని నేను అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు కనుగొని చెప్పమని నేను అడుగుతున్నాను. ఎందుకంటే, ఈ 11 రాష్ట్రాలకు తప్ప ఇటువంటి ప్రయోజనం, ప్రోత్సాహకాలు మరో ఏ రాష్ట్రానికి కూడా ఇంతవరకు ఇవ్వలేదు. ఇంకొక చిన్న ఉదాహరణ కూడా చెప్పాల్సి ఉంది, ఎందుకంటే, చాలా సులభంగా అర్థమౌతుంది. మన AP. Re-Organization Act, 11th Schedule ను చూస్తే, పేరా నంబరు 10ని చదువుతాను. "The following irrigation projects which are under construction shall be completed as per the plan notified by the existing State of Andhra Pradesh and the water sharing arrangements shall continue as such to Handri Niva, Telugu Ganga, Galeru Nagari and Veligonda projects". ఈ ప్రాజెక్టులకు సంబంధించి 11వ షెడ్యూల్ పేరా నంబరు10లో సూచించారు. దాదాపు 80%

పూర్తి అయిన ప్రాజెక్టులను నూరు శాతం పూర్తి చేసుకోవాలంటే, కనీసం రూ.8000కోట్లు పైచిలుకు ఖర్చవుతుంది. అధ్యక్షా, నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. ప్రత్యేక హోదా అన్నది మన రాష్ట్రానికి వస్తే ఈ ప్రాజెక్టులకు ఇచ్చే డబ్బులు 90% గ్రాంట్‌గా వస్తుందన్నది మర్చిపోకూడదు. AIBPలో వచ్చే దాంట్లో కూడా అదే Accelerated Irrigation Benefit Programme (AIBP) లో Non Special Category Status కనుక ఉంటే, ఆ రాష్ట్రానికి ఏఐబీపీ నుండి వచ్చేది 25% మాత్రమే గ్రాంట్‌గా వస్తుంది. కొన్ని కొన్ని సందర్భాలలో 25శాతం 30శాతం బహుశా 50% దాకా ఉంటుంది. 25-50శాతం వరకు ప్రాజెక్టు స్పెసిఫిక్‌గా పోతుంది. కాని ప్రత్యేక హోదా ఉంటే మాత్రం 90శాతం గ్రాంట్‌గా వస్తుందన్న మాట మర్చిపోకూడదు. మరో ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. In the 13th Schedule, it is stated that the Government of India shall examine the feasibility of Metro Rail facility in Visakhapatnam, Vijayawada, Guntur and Tenali Metropolitan Urban Development Authority within a period of ..... (ఈ దశలో మైక్ కట్ చేయబడింది.)

MR.SPEAKER: Yes, Leader of the House.

15/12-00 N

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఇప్పుడు ఏదైతే జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతున్నారో, వాస్తవాలు వక్రీకరించి మాట్లాడటం కరెక్ట్ కాదు. స్పెషల్ స్టేటస్ వల్ల జగన్మోహన్‌రెడ్డి మొత్తం హంద్రినీవా, గాలేరు-నగరి, లేకపోతే వెలిగొండ అన్నింటికీ వస్తాయని వక్రీకరించి మాట్లాడుతున్నారు. ఈ సంవత్సరం AIBP పెట్టిన డబ్బులు రూ.1,000 కోట్లు. 29 రాష్ట్రాలకు Accelerated Irrigation Benefit Programme (AIBP) ఇరిగేషన్‌కు పెట్టినవి రూ.1,000 కోట్లు అయితే, పోలవరం ప్రాజెక్టుకు రూ.100 కోట్లు ఇస్తే మనం ఫైట్ చేసే పరిస్థితికి వచ్చాము. ఒక్క పోలవరం ప్రాజెక్టు 2011-12వ సంవత్సరం ఎస్టిమేట్స్ మొన్న పార్లమెంట్‌లో అనౌన్స్ చేసింది రూ.16,000 కోట్లు. అదే ఇప్పటికి రూ.30,000 కోట్లు అవుతుంది. వాళ్లు పెట్టిందే చూస్తే, మొత్తం కలిపి రూ.1000 కోట్లు పెట్టారు. అలాంటప్పుడు జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పినట్లు అన్ని ప్రాజెక్టులకూ డబ్బులు వచ్చేస్తుందీ, అన్నీ అయిపోతున్నాయి అని మాట్లాడటం కరెక్ట్ కాదు.

రెండవది జగన్మోహన్‌రెడ్డి ఏదైతే చెప్పారో, పార్లమెంట్ రీసెర్చ్ చేశానూ, పేపర్లు చూశాను అని పార్లమెంట్‌లో కాదు రీసెర్చ్ చేయవలసిందీ, 11 రాష్ట్రాలకు ఏమేమి ఇచ్చారు, ఏ నోటిఫికేషన్ ద్వారా ఇచ్చారు, స్పెషల్ స్టేటస్ ద్వారా స్పెషల్ ఇన్సెంటివ్స్ వచ్చాయా, ఇండస్ట్రీ ఇన్సెంటివ్స్ వచ్చాయా, లేకపోతే స్పెషల్ నోటిఫికేషన్ ఇచ్చారా అనేది ముఖ్యం. చాలా స్పష్టంగా ఇది వచ్చింది కూడా NDC 1952 వ సంవత్సరంలో ప్రారంభమైనప్పుడు గాడ్గిల్ ఫార్ములా తీసుకొని, మొట్టమొదటి రోల్ అయితే మొత్తం Majority of Money ఈ బ్యాక్‌వార్డ్ రాష్ట్రాలకే ఇచ్చారు.

1968వ సంవత్సరంలో మొదటిసారి చూస్తే General & Specific Category ని రెండూ తీసుకున్నారు. ఆ కేటగిరీని తీసుకుని అక్కడ ఇవ్వడం, అక్కడినుంచి 11 రాష్ట్రాలను అందులో ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. ఆ తర్వాత 1980వ సంవత్సరంలో 30 శాతం of total Plan మొత్తం వచ్చేస్తుంది అని కాదు. Government of India కి వచ్చిన డబ్బులు 30 శాతం Special States కి ఇచ్చి, మిగిలిన వాళ్లందరికీ కూడా గాడ్గిల్ ముఖర్జీ ఫార్ములా పెట్టి, మిగిలిన 70 శాతం distribute చేస్తారు. ఏవిధంగా సెంట్రల్ రీసోర్సెస్ ఇవ్వాలనే దానికోసం ఒక ఫార్ములా పెట్టారు. ఇందులో మీరు చూస్తే, వాళ్లు ఇచ్చిన దాంట్లో కూడా మొత్తం వచ్చేది Normal Central Assistance. Additional Central Assistance for External Aided Projects. Accelerated Development, Additional Central Assistance, నేను ఇంతకుముందే చెప్పాను ఇంత ఇచ్చారూ అని.

అదేమాదిరిగా Additional Central Assistance,వీటన్నిటికీ ఈమధ్య ఏం జరిగిందంటే అధ్యక్షా, ఈ మధ్య పేపర్లో కూడా రాశారు. చాలావరకు వన్ బై వన్ తీసేసుకుంటూ వచ్చారు. ఇక్కడ చూస్తే The Special Category States were accorded exemptions, మీరు చెప్పినట్టు ఒకప్పుడు Income Tax, Service Tax ఇవన్నీ ఇచ్చారు. 2010వ సంవత్సరం నుంచి అవి కూడా తీసేశారు. 2010వ సంవత్సరం నుంచి ఇన్సెంటివ్స్ అన్నీ తీసేసి వాళ్లకి కూడా notification ఇవ్వడం మొదలుపెట్టారు. ఈరోజు ఆటోమేటిక్‌గా ఇచ్చేవి ఉంటే మనకు అన్నీ రావాలి. మనం ప్రతీ ఒక్కటీ కూడా వాళ్లతో మాట్లాడుకుంటూ, over a period of time మొత్తం డైల్యూట్ చేశారు. డైల్యూట్ చేసింది ఏవిధంగా పోయిందీ అంటే 14th Finance Commission వచ్చేముందు మిగిలిన ప్రోగ్రామ్స్ కూడా 32 శాతం నుండి 42 శాతానికి పెంచడం, ఒకప్పుడు 56 శాతం స్పెషల్ స్టేటస్‌కి ఇస్తూ ఉంటే, ఇప్పుడు 15 శాతం తగ్గిపోయే పరిస్థితికి వచ్చింది. వాస్తవంగా (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) మీరు చెప్పినట్లు అన్నీ ఫ్రీగా ఆ రాష్ట్రాలకు వెళ్లిపోయి ఉంటే ఈరోజు ఆ రాష్ట్రాలు ఎక్కడ ఉండాలి? ఏమీ రాలేదు. అదీ కూడా మీరు గుర్తు పెట్టుకోవల్సిన అవసరం ఉంది. But స్పెషల్ స్టేటస్ అవసరం. నేను కాదు అనలేదు. మీరు చెప్పినట్టు ఆటోమేటిక్‌గా వచ్చేస్తుందీ అనేది వాస్తవం కాదు. ఆ విషయం ఇప్పటికి 100 సార్లు మేం దిల్లీలో మాట్లాడాం. మీరు వక్రీకరించుకుంటే, మీరు interpret చేస్తే దిల్లీలో accept చేయరు. కేంద్రం accept చేయాలి. మేమూ, మా ఫైనాన్స్ సెక్రటరీ, మా ఫైనాన్స్ మినిష్టరూ అందరం కలిసి పోయినప్పుడు వందల మీటింగ్‌లు పెట్టాం. Special Incentives for Industries కోసం అనేక మీటింగ్‌లు పెట్టి ఆ 15 శాతం ఇస్తే చాలదు అని మేం పోరాడుతున్నాం. కాబట్టి మీరు ఏదైతే చెబుతున్నారో వాస్తవాలకు దూరంగా మాట్లాడొద్దండీ. రూ.1,000 కోట్లు ఇస్తే హంద్రీనీవా పూర్తయిపోతుందీ, పోలవరం పూర్తయిపోతుందీ, గాలేరు-నగరి పూర్తయిపోతుందీ, మనకు అసలు ఆ ప్రాజెక్టులకు క్లియరెన్సే లేదు. రేపు మనం దిల్లీలో అడగటానికి కూడా... ఇంతవరకు మనకు వాటర్ ఇవ్వకుండా.. మనకు క్లియరెన్స్ లేకపోతే.. మీరెప్పుడూ ఇదే మాదిరిగా మాట్లాడేవారు. మీ

తండ్రిగారు కూడా చెప్పారు. ఎన్.టి.రామారావుగారు ఉన్నప్పుడు తెలుగు గంగను తీసుకొచ్చి నీళ్లు ఇస్తామంటే, మాకు అస్యూర్డ్ వాటర్ కావాలని అనేవారు. ఎన్.టి.రామారావుగారు ఒకటే చెప్పారు. Assured Water కాదు, Water is assured. వాటర్ ఇస్తాను, ఎట్లా ఇస్తానో మీకు అనవసరం అనేవారు. ఐదు ఏళ్లు, పదేళ్లు మీరు మాట్లాడారు. మీ తండ్రిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా assured water మీరు ఇచ్చుకోలేకపోయారు. అది గుర్తు పెట్టుకోవల్సిన అవసరముంది. మభ్య పెట్టడం మంచిది కాదు, వాస్తవాలు మాట్లాడండి. అందరం కలిసి పోరాడుదాం. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుదాం. ఇంకా కూడా ఏదో చేస్తే అన్నీ అయిపోతాయని చెప్పి ప్రజలను మభ్య పెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం కరెక్ట్ కాదు, ఇది మంచిది కూడా కాదు. మీకు నేను చెబుతున్నాను. అవసరమైతే మిమ్మల్ని కూడా పంపిస్తాను. మా తరఫున మా ఆర్థిక శాఖామంత్రిగారు వస్తారు. దిల్లీకి పోయి రండి. మీరు చెప్పినది వాస్తవం అవునో కాదో మీరే తెలుసుకోండి. తర్వాత వచ్చి మాట్లాడండి గానీ, అనవసరంగా మభ్య పెట్టే కార్యక్రమాలు చేయొద్దని మాత్రం విజ్ఞప్తి చేస్తున్నాను.

(గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతుండగా ప్రతిపక్ష ఉప నేత శ్రీ జ్యోతుల నెహ్రూ మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్: నెహ్రూగారూ, మీరు కూడా తెలిసి అలా మాట్లాడతారు. Leader of the House wants to speak...

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష ఉపనేత శ్రీ జ్యోతుల నెహ్రూను వారించారు)

శ్రీ వై. జగన్మోహన్‌రెడ్డి: అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి వైఖరి ఎలా ఉందంటే, అది నిజంగానే వస్తా ఉంటే, అది నిజంగానే తెస్తే, అది వచ్చేది చాలా అద్భుతం, ఒక బ్రహ్మ పదార్థం నేను తెస్తున్నాను అని చెప్పి ప్రొజెక్షన్. ఒకవేళ అది రావడం లేదూ, అది ఇప్పుడు రావడం లేదూ కాబట్టి అన్నట్లయితే వేస్టూ, అది రాదూ, రాదూ, రాదూ, రాదూ అనే పరిస్థితి. (ప్రతిపక్షం చప్పట్లు). మన ఖర్మ అట్లా ఉంది.

అధ్యక్షా, ఇంతకుముందు 13వ షెడ్యూల్ లోనిది ఉదాహరణకు తీసుకొని చెప్పాను. ఏరకంగా ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకు Accelerated Irrigation Benefit Programme (AIBP) లో నిధులు ఎంత కేటాయింపులు చేస్తున్నారన్నది కాదు, ఆ నిధులు నుంచి వచ్చేవి ఏదైతే ఉంటుందో అది ప్రత్యేక హోదా గల రాష్ట్రానికి 90 శాతం గ్రాంటుగా వస్తుంది. అదే ప్రత్యేక హోదా లేని రాష్ట్రమైతే Accelerated Irrigation Benefit Programme కింద వచ్చే నిధులు 25 శాతం, ఒక ప్రాజెక్టుకు 40 శాతం, 50 శాతం మించి ఎప్పుడూ కూడా రాని పరిస్థితి అని మాత్రం గుర్తుపెట్టుకోండి అని అంటున్నాను.

అదేవిధంగా ఇంతకుముందు 13th Schedule అన్నాను. చంద్రబాబునాయుడుగారు obstruction చేయకముందు నేను 13th Schedule చదువుతూ, Government of India shall examine the feasibility of Metro Rail facility in Visakhapatnam, Vijayawada, Guntur and Tenali Metropolitan Urban Development Authority. దీనికి సంబంధించి కూడా ఒక చిన్న ఉదాహరణను చెప్పాలి. ఈ ప్రాజెక్టులన్నీ కూడా Externally Aided Project రూపంలో మనం డబ్బులు తెచ్చుకొనే కార్యక్రమం జరిపితే, అదీ మనం రాష్ట్రం ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రం అయితే Externally Aided Project కి సంబంధించి అనుమతి కేంద్రప్రభుత్వం ఇవ్వాలి. ఎందుకంటే schedule లో పెట్టారు కాబట్టి ఖచ్చితంగా అనుమతి ఇస్తారు. అనుమతి ఇచ్చిన తర్వాత ఆ సొమ్మును కేంద్రప్రభుత్వం తీసుకుని మనకి ఇస్తుంది. ఇచ్చినప్పుడు ఆ సొమ్ము 90 శాతం గ్రాంటుగా మనకు వస్తుంది. అదే స్పెషల్ కేటగిరీ లేని రాష్ట్రమైతే ఆ సొమ్ముకు వాళ్లు ఏదైతే వడ్డీ చార్జ్ చేస్తారో, ఆ వడ్డీ మన రాష్ట్రం కట్టవలసి వస్తుంది. ఇది తెలుసుకుంటే మంచిది. ఒక చిన్న ఉదాహరణ కింద మీకు నేను Special Category Status ఉన్న రాష్ట్రానికి ఏమి advantage, Special Category Status లేని రాష్ట్రానికి ఏరకంగా ఉంటుందో చెప్పాను.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ఇంతకుముందే intervene అయి తాను ఏదో చెప్పారు. నేను ఇక్కడ ఒకటి చెప్పాలి. ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఎంత డబ్బులు ఇస్తారు అనేదానికి ఫార్ములా లేదు. కేంద్రప్రభుత్వంలో ప్రస్తుతం అయితే గౌరవ ప్రధానమంత్రి మోదీగారి ఇష్టం. ఆ ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రానికి అయితే ఎలా ఇస్తారూ అన్నది ఉజ్జాయింపుగా ఇక్కడ (పార్లమెంట్ రీసెర్చ్ సెంటర్ డాటాను చూపిస్తూ) పార్లమెంట్ రీసెర్చ్ సెంటర్ నుంచి తీసుకొచ్చిన డాటా సర్ ఇది.

అధ్యక్షా, For allocation among Special Category States, there are not explicit criteria for distribution and funds are allocated on the basis of States plan size and previous plan expenditures, అంటే ప్రత్యేక హోదా గల రాష్ట్రాలకు గతంలో ఉన్న ప్లాన్ ఎక్స్‌పెండీచర్స్‌ను చూసి, ఇప్పుడు స్టేట్ ప్లాన్ సైజులను చూసి నిధులను ఇస్తారు. అదే ప్రత్యేక హోదా లేని రాష్ట్రమైతే దానికి గాడ్గిల్ ముఖర్జీ ఫార్ములా అనే ఒక ఫార్ములాను పెడతారు. కానీ దీనికి అలా లేదు. అందుకనే అధ్యక్షా మీరు గమనించే ఉంటారు. మొన్న జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినప్పుడు శ్రీ నరేంద్రమోదీగారు జమ్మూ కశ్మీరు వెళ్లి అక్కడ రూ.70,000 కోట్లు ప్యాకేజీని అనౌన్స్ చేశారు. మీరంతా గమనించే ఉంటారు. జమ్మూ కశ్మీరుకు ప్రత్యేక హోదా ఉంది. ప్రత్యేక హోదా ఉన్నప్పటికీ జమ్మూ కశ్మీరుకు రూ.70,000 కోట్లు ప్యాకేజీని అనౌన్స్ చేశారు.

జమ్మూ-కశ్మీర్ పాపులేషన్ కోటీ ఇరవై ఐదు లక్షలు. అలాంటిది మనకు ఐదు కోట్ల మంది ప్రజలు ఇక్కడ ఉన్నారు. నరేంద్రమోదీ గారు దయతలిస్తే, ఎంత పెద్ద ప్యాకేజీ వస్తుందో కూడా మనం అర్థం చేసుకోవచ్చు.

అధ్యక్షా, ప్రత్యేక హోదా గురించి. అధ్యక్షా, ఇప్పటికి 18 నెలలు అయ్యింది, కేంద్ర కేబినెట్ నిర్ణయం అయ్యి, ఆ తరువాత ప్లానింగ్ కమీషన్‌కు ఉత్తర్వులు పంపించి. అధ్యక్షా, మార్చి ఒకటవ తారీఖున రాష్ట్రం విడగొట్టబడింది. ఒక సంవత్సరం దాటి, ఇవాళ మళ్ళీ సెప్టెంబరు ఒకటికి వచ్చాం. అంటే ఇవాళ్టికి దాదాపుగా 18 నెలలు అయ్యింది. అంటే, మార్చి రెండవ తారీఖున రాష్ట్రాన్ని విడగొట్టేసిన తరువాత, పార్లమెంట్‌లో వాళ్ళు ఏదైతే హామీ ఇచ్చారో, ఆ హామీ మేరకు కేంద్ర కేబినెట్ రిజొల్యూషన్ పాస్ చేసి, కేంద్ర కేబినెట్ ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలి అని తీర్మానం చేసి, ఆ తీర్మానం చేసిన కాపీని ప్లానింగ్ కమీషన్‌కు ఉత్తర్వులుగా పంపించారు. The Cabinet further directed the Planning Commission to implement the decision to grant Special Category Status for a period of 5 years to the Successor State of Andhra Pradesh comprising 13 districts.

అధ్యక్షా, ఇవి మార్చి రెండవ తారీఖున ప్లానింగ్ కమిషన్‌కు పంపించిన ఉత్తర్వులు. ఆరోజు నుండి ఈరోజుకు 18 నెలలు అయిపోయింది. నరేంద్రమోదీ గారు కూడా మే 2014లో ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత ప్లానింగ్ కమిషన్‌ను రద్దు చేసింది డిసెంబరులో. అంటే నరేంద్రమోదీ గారు వచ్చి రద్దు చేయకమునుపు కూడా 7 నెలల పాటు ఈ పేపర్ ప్లానింగ్ కమిషన్‌లో అలానే పడిపోయి ఉంది. అంటే అడిగే వాళ్ళు లేరు, పట్టించుకునేవాళ్ళు లేని పరిస్థితిలో అలానే పడి ఉంది. (అధికారపక్షం నుండి స్వల్ప అభ్యంతరం) ఎవిడెన్స్ నేను చూపించేది, ఎవిడెన్స్... నేను చూపించేది (అధికారపక్ష సభ్యులనుద్దేశించి).

అధ్యక్షా, నేను ఇక్కడొక చిన్న ఉదాహరణ కూడా చెప్పాలి. అధ్యక్షా, వాజ్‌పేయి గారి గవర్నమెంట్‌లో ఉత్తరాఖండ్‌ను కొత్త రాష్ట్రంగా ప్రకటించారు. వాజ్‌పేయి గారు ఉత్తరాఖండ్‌ను కొత్త రాష్ట్రంగా ప్రకటించినప్పుడు, It should be remembered that Vajpayee, accorded Special Category Status to Uttarakhand, merely on the basis of Cabinet's decision and got it ratified much later by the National Development Council, అంటే వాజ్‌పేయి గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు, ఉత్తరాఖండ్‌కు స్పెషల్ కేటగిరి స్టేటస్ ఇవ్వడమన్నది, కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని చేసేశారు. అధ్యక్షా, ఇక్కడ గమనించాల్సిన పాయింట్ ఏమంటే, కేబినెట్‌కు ప్రధానమంత్రే హెడ్, 'ప్లానింగ్ కమిషన్'కు ప్రధానమంత్రే హెడ్, అదేమాదిరిగానే 'నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్' (ఎన్.డి.సి.)కు కూడా ప్రధానమంత్రే హెడ్, ఇవాళ ఉన్న 'నీతి ఆయోగ్'కు కూడా ప్రధానమంత్రే హెడ్. ఈ స్పెషల్ కేటగిరి స్టేటస్ ఇచ్చే అధికారం ఎగ్జిక్యూటివ్ డెసిషన్. ఈ అధికారమన్నది టోటల్‌గా ప్రధానమంత్రి కేబినెట్‌కు

సంబంధించిన నిర్ణయం. ఈ నిర్ణయం వల్లనే.., ఆరోజు ఉత్తరాఖండ్ నిర్ణయాన్ని వాజ్‌పేయిగారి కేబినెట్ తీసుకుని, ఆ తరువాత ర్యాటిఫికేషన్ కోసం ఎన్.డి.సి.కి పంపించారు. అధ్యక్షా, మనదగ్గరకి వచ్చినప్పుడు మాత్రం, కేబినెట్ నిర్ణయం అయిపోయినప్పటికీ కూడా, తీర్మానం అయిపోయినప్పటికీ కూడా, తీర్మానం ప్లానింగ్ కమీషన్‌కు పంపించినా కూడా పనులు జరగని పరిస్థితి. ఇక్కడ ఇంకొకటి కూడా చెప్పాలి. అధ్యక్షా, ఇవాళ 11 రాష్ట్రాలకి స్పెషల్ కేటగిరి స్టేటస్ ఇచ్చారు. ఈ 11 రాష్ట్రాల్లో, ఏ రాష్ట్రం కూడా పార్లమెంట్‌లో యాక్ట్ ద్వారా వచ్చింది కాదు. ఈ ప్రత్యేకహోదా పొందిన ఈ 11 రాష్ట్రాలు ఏవైతే ఉన్నాయో, ఆ 11 రాష్ట్రాలకు ఇచ్చిన ప్రత్యేకహోదా అన్నది ఎగ్జిక్యూటివ్ డెసిషన్. 'ప్రధానమంత్రులు కేబినెట్‌లో పెట్టి అప్రూవ్ చేస్తేనే వచ్చాయి' అన్నది మనం మర్చిపోకూడదు. ఇంకొక విషయం. అధ్యక్షా, ఒక్కొక్కసారి ఏం చేస్తున్నారంటే... కన్ఫ్యూజింగ్‌గా చెబుతున్నారు. స్పెషల్ కేటగిరి స్టేటస్... ప్రత్యేకహోదా అన్నది లేనేలేదు, ఇప్పుడు రద్దు చేసేశారు అని కొంతమంది మంత్రులు అంటారు. కేంద్రంలోనూ.., ఇక్కడా.., అక్కడా... రకరకాల ఊహాగానాలూ... రకరకాల కన్ఫ్యూజన్‌లూ ఉన్నాయి. అసలు ప్రత్యేకహోదా అన్నది ఉందా, లేదా అన్నది నిర్ధారించడం కోసం, మా ఎం.పి. శ్రీ వై.వి.సుబ్బారెడ్డి గారు, పార్లమెంట్‌కు లేఖ రాశారు. పార్లమెంట్‌లో అన్‌స్టార్డ్ క్వశ్చన్ క్రింద, పార్లమెంట్ లిఖితపూర్వకంగా రిప్లై ఇచ్చింది. ఆ లిఖితపూర్వకంగా మా ఎం.పి. ఇచ్చిన ప్రశ్న... Whether the Government proposes to withdraw the Special Category Status of Northern Eastern States, if so the details. అధ్యక్షా, ఈ ప్రశ్నకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లిఖితపూర్వకంగా ఇచ్చిన ఆన్సర్.. There is no proposal to withdraw the Special Category Status of Northern Eastern States. అంటే దానర్థం..., స్పెషల్ కేటగిరి స్టేటస్ అన్నది, ప్రత్యేక హోదా అన్నది, It is very much alive and it is very much applicable, ఇవాళ ఉన్నటువంటి 11 రాష్ట్రాలకూ కూడా ఉంది అని చెప్పే డాక్యుమెంట్ నిదర్శనం. అధ్యక్షా, రకరకాల కన్ఫ్యూజన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఒకసారి అంటారు...14th Finance Commission ఒప్పుకోలేదు కాబట్టి సమస్యలు వచ్చాయని కొంతమంది అంటారు. కొంతమందేమో, ఒడిశా అడ్డుతగులుతోంది, మహారాష్ట్ర అడ్డుతగులుతోంది, తమిళనాడు అడ్డుతగులుతోంది అని మరొక మంత్రి ఎక్కడో అంటారు. రకరకాల కన్ఫ్యూజింగ్‌గా చెప్తూ ఉన్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. అధ్యక్షా, ఇవాళ మాట్లాడుతూ ఉన్న మహారాష్ట్ర గానీ, ఇవాళ మాట్లాడుతూ ఉన్న తమిళనాడు గానీ, ఇవాళ మాట్లాడుతూ ఉన్న ఒడిశా గానీ... ఈ రాష్ట్రాలన్నీ కూడా, ఆ రోజు మన రాష్ట్రాన్ని విభజించేటప్పుడు, ఆ తర్వాత మనకి ప్రత్యేక హోదా ఇస్తామన్నప్పుడు, ఈ రాష్ట్రాలన్నీ కూడా, అప్పుడు కూడా ఉన్నాయి కదా అని ఈరోజు నేను అడుగుతూ ఉన్నాను. మరి అప్పుడు ఈ రాష్ట్రాలన్నీ ఉండగానే మాటిచ్చారు. మరి, అలాంటప్పుడు, ఇప్పుడు ఈ రాష్ట్రాల పేరు చెప్పడం ఎంతమటుకు ధర్మమని నేను అడుగుతూ ఉన్నాను. అధ్యక్షా, అదేవిధంగా, 14th Finance Commission అడ్డుతగులుతూ ఉంది, అని అక్కడక్కడ కూడా మాటలు నాన్చుతూ ఉన్నారు. మంత్రులూ అక్కడక్కడా నాన్చుతూ ఉన్నారు. అధ్యక్షా, ఈ 14th Finance Commission... ఒక్కసారి గమనించాలి... ఇక్కడ మళ్ళీ

same... పార్లమెంట్ రీసర్చ్ సెంటర్ నుండి వచ్చిన డేటా చదువుతున్నాను..., ఒక్క లైన్ చదువుతాను, దయచేసి వినండి... Unlike the Planning Commission, the Finance Commission does not distinguish between special and non special …

MR. SPEAKER: Yes. Leader of the House

శ్రీ నారా చంద్రబాబునాయుడు ः మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశిస్తూ) వినాలి. అధ్యక్షా, లీడర్ ఆఫ్ అపోజిషన్ మాట్లాడుతూ 'నా దగ్గర చాలా ఇన్ఫర్మేషన్ ఉంద'ని చెప్పారు. నాకు కూడా కొన్ని డౌట్స్ ఉన్నాయి. ఇన్ఫర్మేషన్ ఉంటే, వాస్తవాలైతే నేను కూడా నేర్చుకోవాలనుకుంటున్నాను. అందుకే అడుగుతున్నాను. చెప్పిందే చెప్తున్నారు. పార్లమెంటరీ రీసర్చ్ సెంటర్ (పి.ఆర్.ఎస్.) అని అంటున్నారు. నాకు కూడా అర్థం కాలేదు. ఇదొక పెద్ద ఆర్గనైజేషన్ అని ప్రత్యేకంగా ఉందని అనుకున్నాను. కానీ, ఈ పి.ఆర్.ఎస్. అనేది ఒక వ్యక్తి, సి.వి.మధుకరన్ అనే తెలుగు వ్యక్తి. ఇతను మొత్తం లెజిస్లేచర్స్‌ని ఎడ్యుకేట్ చేయడం కోసం 'దిల్లీ'లో ఒక రీసెర్చ్ వింగ్‌ను పెట్టుకొని, ఈయన నాకు బాగా పరిచయం, అతను ఇవన్నీ చేసిస్తూ ఉంటారు. ఇది పాలసీ కాదు. ఆయన అకడమిక్ వర్క్ చేస్తూ ఉంటారు. ఆ అకడమిక్ వర్క్‌ను తీసుకువచ్చి, మీరు... గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జీవో మాదిరిగా కోట్ చేస్తుంటే నాకు అర్థం కాలేదు. (అధికార పక్షం నుండి నవ్వులు, షేమ్ అంటూ వ్యాఖ్యలు) (ప్రతిపక్షం నుండి స్వల్ప అంతరాయం). నేనే కన్ఫ్యూజ్ అయిపోయాను. ఇదెక్కడిది? ఇది ఉంటే, నేనేమైనా పొరపాటు పడ్డానా? లేక కేంద్ర మంత్రులు నాకేమైనా అసత్యాలు చెప్తున్నారా? నాకే డౌట్ వచ్చే పరిస్థితి వచ్చింది. నేను కేంద్ర మంత్రులతో చాలా సార్లు మాట్లాడాను. చాలాసార్లు డిస్కస్ చేశాం. మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ మొత్తం రీసెర్చ్ చేశారు. స్పెషల్ స్టేటస్ కోసం ఎక్కడెక్కడ స్కోప్ ఉంది, ఏవేవి వస్తాయనేవన్నీ కూడా రీసెర్చ్ చేశాం. 1969 నుండి గాడ్గిల్‌తో ప్రారంభమైంది. గాడ్గిల్ ముఖర్జీ ఫార్ములా వచ్చింది, తరువాత 14th Finance Commission వచ్చింది... ఇవన్నీ కూడా రీసెర్చ్ చేశాం.

17/12-20 PM

ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ రూ.10 సాధించుకోడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఆ రహస్య మార్గాలు వేరే విధంగా ఉంటే మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) నాకు చెప్పండి.

(ఈ సందర్భంలో చంద్రబాబు నాయుడు గారు నవ్వుతూ మాట్లాడారు)

నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరు బేస్ చేసుకొని మాట్లాడిన సంస్థ కేవలం ఎమ్మెల్యేలకు, ఎంపీలకు కావలసిన మెటీరియల్ రీసర్చ్‌లకు, డిబేట్‌కు పనికివస్తుంది తప్ప it is not a policy making body, ఎమ్మెల్యేలకు కావలసిన సమాచారాన్ని సేకరించి ఈ సంస్థ వారు ఇస్తారు. వారు ఇచ్చిన సమాచారం సరైంది కావచ్చు సరైంది కాకపోవచ్చు, కేవలం మాట్లాడడానికి

పనికి వస్తుంది. 'ది హిందు' పత్రిక నుంచి పెద్ద, పెద్ద వ్యాసాలు వచ్చాయి. వాటిని కూడా చూసుకున్నారు. సేకరించిన వ్యాసాలలో ప్రామాణికత ఉంటే నాకు చెప్పండి తప్పకుండా నేను అనుసరిస్తాను. కేంద్రం దగ్గరకు పోయిన తరువాత మీరు ఎక్కడ నేర్చుకున్నారంటే ఫలానా దగ్గర నుంచి తీసుకున్నామని చెబితే మనకు చిన్నతనం వస్తుంది. సేకరించిన మెటీరియల్‌లో ప్రామాణీకత ఉంటే documentary evidence ఇవ్వండి. తప్పకుండా అన్ని విధాలా పోరాడి సాధించుకోడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను. I want to straighten the record.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు 'ది హిందూ' లో వచ్చిన జి.ఆర్.రెడ్డి గారి వ్యాసం గురించి చెబుతారు. తెలంగాణా ప్రభుత్వానికి వారు సలహాదారు, హిందూలో ఈయనకు (చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి) అనుకూలంగా ఆర్టికల్ రాశారు. దానికి కోట్ చేస్తారు. పార్లమెంట్ సభ్యులకు రీసర్చ్ మెటీరియల్ ఇచ్చే వెబ్‌సైట్ ఆర్థిక శాఖలో భాగం, అది పార్లమెంట్‌లోనే ఉంటుంది. వారు ఇచ్చే మెటీరియల్ ఈయనకు (చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి) అర్థం కాదు.

అధ్యక్షా, కేసులలో ఏమైనా న్యాయపరమైన అభిప్రాయాలు మనకు కావాలంటే హరీష్ సాల్వే గారి దగ్గరకు గాని, నారీమన్ గారి దగ్గరకు గాని వెళతాం.

(అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

వారి అభిప్రాయాలను అడుగుతాం. ఇది (ఒపీనియన్ ప్రతిని సభకు చూపిస్తూ) ఇంకొక ఒపీనియన్ అధ్యక్షా.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరారు)

నా దగ్గర ఉన్న సోర్స్‌ను నేను కోట్ చేశాను. చదువన్నది 2 x 2 = 4 అంటే 2 x 2 = 4 అవుతుంది. ఇది జగన్మోహన్‌రెడ్డి చెప్పినా, చంద్రబాబునాయుడుగారు చెప్పినా, ఎవరు చెప్పినా 2 x 2 = 4 గే అవుతుంది. ఈ మెటీరియల్ మన అవగాహన కోసం, మనం అర్థం చేసుకోడానికి లీగల్‌గా ఇచ్చింది. ఇంకొక లీగల్ ఒపీనియన్‌ను కూడా కోట్ చేస్తున్నాను అధ్యక్షా. Teaching and Research Associate, Gujarat National Law University, Gandhi Nagar నుంచి తెచ్చిన వీరేంద్ర సింగ్ తాగూర్ రాసిన లీగల్ ఒపీనియన్ కూడా చదవండి. వాటి ప్రతులను కూడా నేను ఇస్తాను. అందులో కూడా ఇదే విషయాలు చెబుతారు. అక్కడ మిమ్ములను (అధికారపక్షం వారినుద్దేశించి) బోల్తా కొట్టించే కార్యక్రమం ఏదో జరుగుతుంది, దానిలోనుంచి బయటపడి రాష్ట్రం అభివృద్ధి కోసం పోరాటం చేసే కార్యక్రమం చేయండి.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

(ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరారు)

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, it is not a Parliamentary Orgnization ఇది పార్లమెంట్‌కు సంబంధించినది కాదు ప్రయివేట్ సంస్థ అని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి గారు మెటీరియల్ నేను ఇస్తానని అంటున్నారు. ఇది ఎలా ఉందంటే 'పిల్లిని చంకలో పెట్టుకొని వెళితే ఉన్నది రాదు' అన్న చందంగా ఉంది అధ్యక్షా.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా తన సీట్లో నుంచి మైక్ లేకుండా శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారిని ఉద్దేశించి మాట్లాడుతూ 'అందుకే మిమ్ములను బయటపెట్టి చంద్రబాబు నాయుడు గారు లోపలికి వెళ్ళారు' అని అన్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, మన కర్మ ఏమంటే Parliament Research Centre పార్లమెంటేరీయన్లకు మెటీరియల్ ఇచ్చే సంస్థ, ఆర్థిక శాఖలో ఉంటుంది వారి ఒపీనియన్లు మీ (అధికార సభ్యులనుద్దేశించి) కంటికి కనపడడం లేదు. చంద్రబాబు నాయుడు గారు outdated politician.

(ప్రతిపక్ష సభ్యులచే సభలో నవ్వులు)

ఎప్పుడో పాతకాలంలో చదువుకున్న వ్యక్తి. సగం తెలిసి, సగం తెలియని జ్ఞానంతో చెప్పడం, ఈ రోజు ఈ సభ వినడం మన ఖర్మ ఇలా తయారైంది.

(ప్రతిపక్ష సభ్యులచే సభలో మరలా నవ్వులు)

మేము చెప్పేది కాస్త వింటే మంచిది.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

(ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరారు)

MR.SPEAKER: Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ः అధ్యక్షా, నేను పాతకాలపు మనిషినని, ఈయన (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ఫ్రెష్‌గా వచ్చానని, చాలా తెలివైన వాడని ప్రొజెక్ట్ చేయడానికి జగన్మోహన్ రెడ్డి గారు చాలా తాపత్రయపడుతున్నాడు.

(ఈ సందర్భంలో అధికారపక్షం నుండి కొంతమంది సభ్యులు 'ఆయన ఏమి చదివాడు' అని నవ్వుతూ అడగగా)

ఏమి చదివాడో ఆయనకే (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) తెలియాలి. అమెరికా నుంచి 'తిరుగు టపా'లో వచ్చాడు. ఒకానొక సందర్భంలో వీరి తండ్రి గారితో నేను మాట్లాడుతూ మీ అబ్బాయి మాదిరిగా అందరి అబ్బాయిలు ఉండరూ మీ అబ్బాయి అమెరికా నుంచి 'తిరుగుటపా'లో వచ్చాడని మా అబ్బాయి అమెరికాలోనే చదువుతున్నాడని చెప్పాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభలో నవ్వులు)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి)

నేను అవుట్‌డేటెడ్ అయిపోయానని ప్రజలు నమ్ముతారని లేనిపోని exercises చేస్తున్నాడు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

మేము విలువలకు కట్టుబడి ఉంటాం, కష్టపడి పనిచేస్తాం. ప్రపంచంలో మొట్టమొదటిగా Information Technology ని నేనే ప్రమోట్ చేశాను. ఇప్పుడు కూడా ప్రమోట్ చేస్తున్నాను. మీ మాదిరిగా (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) తప్పుడు లెక్కలు రాసుకోవడం నాకు చేతకాదు. విలువలను వదలిపెట్టి చేయడం నాకు చేతకాదు. విలువలు, సంప్రదాయాలు, సత్ప్రవర్తన నిర్వహించడానికి మేము ఉంటాం. తప్పుడు దారిలో వెళ్లి కష్టాల్లో పడే పరిస్థితులలో మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఉంటారు. మాది పాతతరం అని వీరిది కొత్త తరం అని మాట్లాడుతున్నారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా తన సీట్లో నుంచి మైక్ లేకుండా మాట్లాడుతూ 'ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచారు' అని అన్నారు)

మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) విలువలతో ఉంటే బాగుపడతారు. విలువలు తప్పి మీరు ఏ విధంగా బాధపడుతున్నారో ఇప్పుడున్న తరం కూడా బాధపడాల్సి వస్తుంది. అలాంటివి జరగనివ్వమని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

పీ.ఆర్.ఎస్. ఒక ప్రయివేట్ సంస్థ, పార్లమెంట్‌లో ఉండదు, ఇది ఫైనాన్స్ మినిస్ట్రీలో భాగం కాదు. ఒక ప్రయివేట్ ఏజెన్సీ రిపోర్టు తీసుకొచ్చి దానికి అర్హత ఉందని, గుజరాత్‌లో రీసర్చ్ చేశారని, ఇవన్నీ ఎందుకు? దిల్లీలో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు వెళ్ళి తెలుసుకుంటే వాస్తవాలన్నీ తెలుస్తాయి. దానిని వదలిపెట్టి ప్రపంచమంతా తిరిగానని, నేను (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) పెద్ద మేధావినని, కొత్త తరానికి నేనే ప్రతినిధినని డొంకతిరుగుడు మాటలు వదలిపెట్టి, నేరుగా నా దగ్గరకు రండి, ఏదైనా సమాచారముంటే నాకు ఇవ్వండి, ఇచ్చిన సమాచారం సరైంది అయితే రాత్రింపగళ్లు కష్టపడి సాధించే బాధ్యత నేను తీసుకుంటాను. మభ్యపెట్టోద్దండి. నిన్న నుంచి మీ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) డొల్లతనం బయటపడింది. ఏ విధంగా బయటకు రావాలో మీకు దిక్కు తెలియడం లేదు. మీరు బయటకు వచ్చే పరిస్థితి ఉండదు.

(ఈ సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, వీరికి (అధికారపక్షం సభ్యులనుద్దేశించి) తెలియని సబ్జెక్ట్ అర్థమయ్యేలా, చక్కగా Government of India, Finance Department, PRS లో ఉంది. వారి నుంచి తీసుకున్న ఒపీనియన్‌ను చదువుతుంటే వీరికి అర్థం కాదు. ఇంకొక ఒపీనియన్ గుజరాత్ లా యూనివర్శిటీ నుంచి చదివి వినిపిస్తుంటే అదీ అర్థం కాదు. ఇది నాకే కాదు దేశం మొత్తానికి ఇదే Education Model. మా ఖర్మ ఏమంటే చంద్రబాబు నాయుడు గారు సెల్‌ఫోన్లు నేనే పరిచయం చేశానని అంటుంటే మేము వినాల్సి వస్తుంది.

(ఈ సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యుచే సభకు అంతరాయం)

మా కర్మ అలా ఉంది, ఏమి చేయమంటారు. సెప్టెంబర్ ఒకటవ తారీఖున 1995వ సంవత్సరం సరిగ్గా ఈరోజుకు 20 సంవత్సరాల క్రిందట తన సొంత మామ గారైనా ఎన్టీ రామారావు గారిని వెన్నుపోటు పొడిచి చంద్రబాబు నాయుడు గారు ఈరోజే ప్రమాణస్వీకారం చేశారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

ఆయన ఈరోజు విలువల గురించి మాకు చెబుతున్నారు. 20 సంవత్సరాల తరువాత ఐదు కోట్ల మంది ప్రజలను వెన్నుపోటు పొడుస్తూ విలువల గురించి మాట్లాడుతున్నారు.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి)

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరారు)

ప్లానింగ్ కమీషన్‌కు, ఫైనాన్స్ కమీషన్‌కు సంబంధించి అధికారపక్షం వారు రకరకాలుగా చెబుతున్నారు. పీఆర్ఎస్ నుంచి తీసుకున్న డేటాను చదువుతున్నాను.

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి)

Unlike the planning commission, the Finance Commission does not distinguish between special and non-special category States in allocation. Finance Commission అదేదో ఈ సంవత్సరమే it has stopped distinction between special and non-special category states అని ఈ సంవత్సరమే చేస్తుంది అన్నట్టుగా ప్రొజెక్షన్ ఇచ్చారు. వాస్తవమేమంటే special and non-special category States ను విభజించడం ఫైనాన్స్ కమీషన్ గతంలో ఎప్పుడు కూడా చేయలేదు, కారణమేమంటే అది వారి పరిధి కాదు.

18/12-30 PM

అది కాక ఫైనాన్స్ కమీషన్ డీల్ చేసేది ఏమిటంటే నాన్‌ప్లాన్ గ్రాంట్స్ మరియు లోన్స్. ఫైనాన్స్ కమీషన్ డీల్ చేసే ఏరియా ఇది. ప్లానింగ్ కమీషన్ డీల్ చేసే ఏరియా మిగతావి CSS (Centrally Sponsored Schemes) కానీ, Normal Central Assistance కానీ, Special Central Assistance కానీ, Additional Central Assistance కానీ ఇటువంటివి అన్నీ కూడా ప్లానింగ్ కమీషన్ పరిధిలోకి వస్తాయి. ఇప్పుడు 64 సంవత్సరాల తరువాత ప్లానింగ్ కమీషన్‌ను మోదీగారి ప్రభుత్వం రద్దు చేసింది కాబట్టి, ప్లానింగ్ కమీషన్ లేకపోతే, Planning Commission is not a constitutional body. Planning Commission is only an extension of Finance Department. ప్లానింగ్ కమీషన్ చేసే కార్యక్రమం ఏదైతే ఉందో Finance Ministry can get done through another agency, which is not a constitutional body. నరేంద్రమోదీగారు 64 సంవత్సరాల తరువాత ప్లానింగ్ కమీషన్‌ను రద్దు చేశారంటే, రద్దు చేసినా కూడా దాని స్థానంలో నీతిఆయోగ్ వచ్చింది. ఆ పనిని నీతిఆయోగ్ ద్వారా కానీ, ఫైనాన్స్ మినిస్ట్రీ ద్వారా అయినా చేయించుకోవచ్చు. ఇవాళ పేర్లు మారవచ్చు. నార్మల్ సెంట్రల్ అసిస్టెన్స్ బహుశా ఈరోజు ఉండకపోవచ్చు, పేరు మారి ఉండవచ్చు. కానీ నార్మల్ సెంట్రల్ అసిస్టెన్స్ ఉన్నా, లేకపోయినా, పేరు మారినా, మారకపోయినా చేసే పరిధి ప్రధానమంత్రిది. నీతిఆయోగ్‌ది. నీతిఆయోగ్ చైర్మన్, గతంలో ప్లానింగ్ కమీషన్ చైర్మన్, క్యాబినెట్ హెడ్ కూడా ప్రధానమంత్రే అని మర్చిపోకూడదు అని నేను చెబుతున్నాను. అధ్యక్షా, ఇదే సందర్భంలో ఇంతకుముందు నేను గుర్తు చేసిన సందర్భం కూడా తీసుకురావాలి. జమ్మూ-కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు నరేంద్రమోదీగారు వెళ్లినపుడు

జమ్మూ-కశ్మీర్ స్పెషల్ కేటగిరీ స్టేటస్‌లో ఉన్నప్పటికీ రూ.70వేల కోట్ల ప్యాకేజీ రిలీజ్ చెయ్యగలిగారు. 1.25కోట్ల జనాభా కల్గిన జమ్మూ-కశ్మీర్‌కి ఆ లెక్కన ఇస్తుంటే, ఐదు కోట్ల జనాభా ఉన్న మన రాష్ట్రానికి నరేంద్రమోదీగారు దయ తలిస్తే ఇంకా ఎక్కువ కూడా వస్తుందని మర్చిపోకూడదు అని చెబుతున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా ఒకసారి స్పెషల్ కేటగిరీ స్టేట్స్ గురించి చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ, ప్రత్యేక హోదా ఇచ్చినందువల్ల ఆ రాష్ట్రాలకు ఏ మేలు పెద్దగా జరగనట్లుగా, ఆ రాష్ట్రాలు ఏమంత బాగుపడనట్లుగా చెప్పారు. ఒక్కసారి ప్రత్యేక హోదా కల్గిన రాష్ట్రాల పరిస్థితి చూస్తే ఉత్తరాఖండ్ చాలా చాలా చిన్న రాష్ట్రం. ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చిన తరువాత రూ.30,000కోట్లు ప్రైవేటు రంగ పెట్టుబడులు వచ్చాయి. ప్రత్యేక హోదా రాకముందు కన్నా 42రెట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయి. అక్కడ number of units set up దాదాపుగా 130శాతం పెరిగాయి. గ్రోత్ ఇన్ ఎంప్లాయిమెట్ జనరేషన్ 490శాతం పెరిగినట్లుగా రికార్డులు చెబుతున్నాయి. ప్రత్యేక హోదా వచ్చిన తరువాత It is estimated about 10,000 new companies have come up in Himachal Pradesh and 2000 new companies have come up in Uttarakhand. ప్రత్యేక హోదా వస్తే ఎంత గొప్ప మేలు జరుగుతుందంటే10సంవత్సరాలపాటు సెంట్రల్ ఎక్సైజ్ ఎక్జమ్షన్ ఉంటుంది. 10సంవత్సరాలపాటు కంపెనీలు పెట్టేవాళ్లు సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ కట్టవలసిన అవసరం లేదు. రెండవ ప్రయోజనం ఏమిటంటే..... (బెల్) Income Tax 5 సంవత్సరాలపాటు...(బెల్) ఏమిటి అధ్యక్షా? వినడానికి కూడా ఓపికలేకపోతే ఎలా? రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక హోదా కోసం మనం చేసే పోరాటం గురించి ఏవిధంగా చెప్పగలుగుతాం?

MR.SPEAKER: You have your time limit.

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, I am not yielding. Income tax benefits 5సంవత్సరాలపాటు పూర్తిగా ఇన్‌కం ట్యాక్స్ కట్టవలసిన పనిలేదు. ఆ తరువాత మరో 5సంవత్సరాలు 70శాతం ఇన్‌కం ట్యాక్స్ ఎక్జమ్‌టెడ్. ఇవికాక ఈ మధ్య కాలంలోనే కొన్ని రాష్ట్రాలకు ట్రాన్స్‌పోర్ట్ రీఇంబర్స్‌మెంట్ కింద ఫ్రైట్ రీఇంబర్స్‌మెంట్ కూడా చేస్తున్నారు. ఇటువంటి బెనిఫిట్స్, ఇన్సెంటివ్స్ మన రాష్ట్రంలో అందుబాటులో ఉంటే... మనకు 972కి.మీ కోస్తా తీరప్రాంతం ఉంది. మన రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలు, పక్కరాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలు మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడ ఫ్యాక్టరీలను పెడతారు. అప్పుడు లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయి. లక్షల కోట్ల పెట్టుబడితోపాటుగా లక్షల ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఈ ఇండస్ట్రియల్ ఇన్సెన్‌టివ్స్‌తో మనకు సాధ్యమవుతుందని మర్చిపోకూడదు.

MR.SPEAKER: Please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, వినడానికి మన సభకే ఓపిక లేకపోతే.....

(అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడింది గంటసేపు. గంటసేపులో మీరు ఎంత ఇంటరప్షన్స్ ఇచ్చారు, ఎంతసేపు నాకు ఇచ్చారో ఒక్కసారి చూసుకోండి. చంద్రబాబునాయుడుగారు గంటన్నరసేపు మాట్లాడారు....

మిస్టర్ స్పీకర్ఃఇంకా మాట్లాడవలసిన సభ్యులు ఉన్నారండీ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః వారు మాట్లాడుతున్నప్పుడు మా సభ్యులు ఒక్కరు కూడా అబ్జెక్షన్ చెప్పకుండా మేము చూసుకున్నాం. సబ్జెక్ట్ గురించి తెలుసుకునేదానికి కూడా ఓపిక లేకపోతే ఇంక నేను ఏమి చెప్పాలి?

MR.SPEAKER: Time is limited. ఓపిక కాదు.

(అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఈ మధ్య కాలంలోనే ఇంకొకటి కూడా విన్నాను.(బెల్)

(అంతరాయం)

MR.SPEAKER: Please brief. Yes. Srinivasulu Garu.

శ్రీ కాలువ శ్రీనివాసులు(రాయదుర్గం)ఃమొదటిది ఆ జగన్మోహన్‌రెడ్డిగారు ఎక్కడెక్కడో అసత్యాలన్నింటినీ పోగు చేసి సభను తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రెండవది చంద్రబాబునాయుడు గారు ఏదో ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఇంప్రెషన్ జనానికి పంపే దుష్ట ఆలోచన చేస్తున్నాడు. అది మానుకోవాలి. ఈ ప్రభుత్వానికి కానీ, తెలుగుదేశం పార్టీకి కానీ ప్రత్యేక హోదా కావాలనేదే మొట్టమొదటి డిమాండ్. రాష్ట్ర ప్రజలందరి డిమాండ్ అదే. దానిని జగన్మోహన్‌రెడ్డి గుర్తు పెట్టుకోవాలి. చంద్రబాబునాయుడుగారు outdated. ఆయన ఎక్కడైనా ఆపద వస్తే అర గంటలో అక్కడికి వెళతారు. చంద్రబాబునాయుడుగారిది చెంచల్‌గూడ జైలు జనరేషన్ కాదు. విలువలతో కూడిన జనరేషన్ అని జగన్మోహన్‌రెడ్డిగారు గుర్తు పెట్టుకోవాలి. అసత్యాలన్నీ పోగు చేసి ఈరోజు సభను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి.

(అంతరాయం)

దయచేసి జగన్మోహన్‌రెడ్డిగారు ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది. అందరం కూడా ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలని కోరుకుంటున్నాం.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, మా కర్మ ఏమిటంటే ఇది అంతా ఏబిఎన్ చేతిలో ఉంది. మైకులు రావు. కెమెరాలు చూపించరు. మాకర్మ అలా ఉంది. పచ్చచొక్క వేసుకోవడం తప్ప మిగతావన్నీ జరుగుతున్నాయి అటువైపున. అధ్యక్షా, ఇంకొక చిన్న కరెక్షన్ కూడా ముఖ్యమంత్రిగారు చేసుకోవాలి. ఈ మధ్య కాలంలోనే జి.ఎస్.టి బిల్లు వస్తోంది. జి.ఎస్.టి బిల్లు వస్తే, దానికి సంబంధించిన ఎక్సైజ్ బెనిఫిట్స్ రావని ముఖ్యమంత్రిగారు ఎక్కడో అన్నారు. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సవరణ చేసుకోవడానికి ఒకటి చెబుతున్నాను. Relevant extract from the Constitution 122 Amendment GST Bill is as follows: Article 279A(1): The president shall, within sixty days from the date of commencement of the Constitution (One Hundred and Twenty Second Amendment) Act, 2015, by order, constitute a Council to be called the Goods and Service Tax Council. Article 279A(4):The Goods and Service Tax Council to make the recommendations to the Union and the States on. As it is in Article 279G: Special Provision with respective States of Arunachal Pradesh, Assam, Jammu Kashmir, Manipur, Meghalaya, Mizoram, Nagaland, Sikkim, Tripura, Himachal Pradesh and Uttarakhand. It is obvious GST Council will recommend special provisions to the Special Category States. అధ్యక్షా, ఈ జిఎస్‌టి కౌన్సిల్‌లో మెంబర్స్ ఎవరూ అంటే యూనియన్ ఫైనాన్స్ మినిష్టర్, యూనియన్ మినిష్టర్ స్టేట్ ఫర్ రెవిన్యూ అండ్ స్టేట్ ఫైనాన్స్ మినిష్టర్స్. ఇది మీకు కూడా ఉపయోగపడుతుంది. దయచేసి వాడుకోమని చెబుతున్నాం.

(అంతరాయం)

స్పెషల్ కేటగిరీ స్టేట్స్ వస్తే, ఈ అమెండ్‌మెంట్‌తో కౌన్సిల్ ద్వారా మీకు మేలు జరుగుతుందని మర్చిపోవద్దు అని చెబుతున్నాను. అధ్యక్షా..... (మైకు కట్ చేయబడింది)

(అంతరాయం)

MR.SPEAKER: Yes. Minister for Legislative Affairs.

(అంతరాయం)

Sri Yanamala Ramakrishnudu: Sir, State Finance Ministers empowered committee is there. అది పనిచేస్తోంది. బహుశా జగన్మోహన్‌రెడ్డిగారికి తెలియదు. ఇంకా

జి.ఎస్.టి బిల్లు పార్లమెంటులో పాస్ అవ్వలేదు. ఇటువంటి anomalies మీదే చర్చిస్తున్నాం. అంచేత బిల్లు పాస్ అయితే, ఎనాక్ట్‌మెంట్ అయితే అయినా చెప్పవచ్చు. బిల్ ఇంకా ఇంట్రడక్షన్‌కి రెడీగా ఉంది.

19/12-40 PM

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఇంత ప్రధానమైన అంశమున్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఎందుకు ఇటువంటి అంశం మీద పోరాటం చేయడం లేదని నేను అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు పోరాటం చేయకపోవడానికి కారణం ఏమంటే ఈ మధ్య కాలంలోనే తెలంగాణాలో ఓటు కోసం కోట్లు ఇస్తూ దొరికిపోయిన పరిస్థితుల మధ్య..... (వైయస్సార్సీపీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు.) అవును సార్, దొరికిపోయిన పరిస్థితుల మధ్య, ఓటు కోసం కోట్లు అన్నదాని కొరకు పట్టిసీమ నుంచి ఇసుక మాఫియా దాకా పర్సెంటేజీలు తీసుకుంటూ మట్టి దగ్గర్నుంచి బొగ్గు దాకా కమీషన్లు తీసుకుంటూ జీవో నెంబర్ 22 నుంచి సెలెక్టివ్‌లీ ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ ఇచ్చే దాకా, చివరికి సెలెక్టివ్‌లీ డిస్టిలరీ లైసెన్సులిచ్చే దాకా, చివరికి స్టీల్ ధరలు, అల్యూమినియం ధరలు తగ్గుతున్నా కాస్ట్ పర్ మెగావాట్ పెరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది.(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తమ స్థానాల నుంచి లేచారు.)

మిస్టర్ స్పీకర్ః విష్ణు కుమార్ రాజు గారూ,

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా, టోటల్‌గా సబ్జక్ట్ డీవియేట్ అవుతున్నది. మీ ద్వారా నేను జగన్మోహన్ రెడ్డి గారికి తెలియజేసేదేమంటే ప్రస్తుత సబ్జెక్ట్ అయిన స్పెషల్ స్టేటస్ మీద డిస్కస్ చేస్తే ప్రజానీకం హర్షిస్తుంది. సభ్యులందరికీ క్లారిటీ వస్తుంది. ఇందాక ఆయన వారికి తెలిసిన నిషయం గురించి క్లారిటీగా చెప్పారు. ఏవో రీసర్చ్ పేపర్స్ తీసుకొచ్చి చదువుతున్నారు. చదవనీయండి. తప్పులేదు. ఎంత టైమ్ చెప్పారన్నది ఇష్యూ కాదు. ఎంత ప్రెసైజ్‌గా పాయింట్స్ చెప్పారన్నది ముఖ్యం. మిత్ర పక్షమైనా అధికార పక్షమైనా ఏ పక్షమైనా సబ్జెక్ట్ డీవియేట్ కాకుండా ఈ పర్టికులర్ పాయింట్ మీద మాట్లాడితే ఒక రెస్పెక్ట్ ఉంటుంది. ఆబ్జెక్ట్ ఫుల్‌ఫిల్ అవుతుంది.

శ్రీ కాగిత వెంకట రావు(పెడన)ః అధ్యక్షా ఈ సభలో ప్రతిపక్ష నాయకులు ఇవ్వాళ సబ్జెక్ట్ మీద మాట్లాడకుండా ఇతర విషయాలు మాట్లాడుతున్నారు. మీరు ఈ సభలో ఓటుకు కోట్లుతో పాటు అన్ని విషయాలు మాట్లాడడానికి పర్మిషన్ ఇస్తే, లక్ష కోట్లు గురించి కూడా పర్మిషన్ ఇస్తే అన్ని విషయాలు కూడా చర్చకు తీసుకుందాం. అందుకు అభ్యంతరం లేదు. ఆయన కూడా తన తండ్రి శవం అక్కడుండగానే, శవం దహనం కాకుండానే తాను ముఖ్యమంత్రి కావడం కోసం శాసన సభ్యులచే సంతకాలు పెట్టించిన మహనీయుడు ఇవ్వాళ

వెన్నుపోటు పొడిచారని పదే పదే మాట్లాడుతున్నారు. ఆయన(శ్రీ చంద్ర బాబు నాయుడు) చేసిన త్యాగాల గురించి ఈ రాష్ట్ర ప్రజానీకానికంతటికీ తెలుసు. ఆయన సంగతి తెలిసే ప్రజలు గెలిపించారు. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలన్నది ప్రస్తుతం మన మనం మాట్లాడుతున్న సబ్జెక్. అది వదిలేసి ఇతర విషయాలన్నీ తీసుకొచ్చి మాట్లాడుతూ ముఖ్యమంత్రిపైన, రాష్ట్ర ప్రభుత్వం పైన అభియోగాలు, ఆరోపణలు చేస్తూ మాట్లాడడం సబబు కాదు. దీన్ని ఖండిస్తున్నాను. ఆయన మాట్లాడిన మాటలలో అన్‌పార్లమెంటరీ ఉన్నట్లయితే రికార్డుల నుండి తొలగించాలని, సబ్జెక్టుకు సంబంధించిన విషయాలను మాత్రమే తీసుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (మైకు లేకుండా) ः అధ్యక్షా, నేను మాట్లాడేది ఇంకా పూర్తి కాలేదు.

మిస్టర్ స్పీకర్ः మినిస్టర్ ఫర్ హెల్త్ మాట్లాడండి...

డా. కామినేని శ్రీనివాస్(కైకలూరు)ः జగన్మోహన్ రెడ్డి గారూ దయచేసి వినండి. ఈ సభంతా చూస్తోంది దేశమంతా చూస్తోంది రాష్ట్రమంతా చూస్తోంది. ఇవాళ సభలో చర్చ ఏ విధంగా జరుగుతోందో మీరంతా చూశారు. (వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం) వినండి బాబూ! దయచేసి వినండి. విన్న తరువాత మాట్లాడండి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఆ రోజున జరిగిందేంటని, ఎంత అన్యాయంగా జరిగిందనే దాని గురించి, జరిగిన తప్పుల గురించి చెబుతున్నారు. ఆనాడు కేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులో స్పెషల్ స్టేటస్ గురించి పెట్టి వుంటే ఈ ప్రాబ్లమే ఉండేది కాదు. ఫ్లోర్ ఆఫ్‌ది హౌస్‌లో ఆనాడు వెంకయ్య నాయుడు గారు కోరిన మీదట ఇప్పటి ప్రధాని గారు వచ్చి ప్రామిస్ చేశారు. కాని ఫైనాన్స్ వారు రిజెక్ట్ చేశారు. (వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు....) దయచేసి వినండి. పొలిటికల్ మైలేజ్ కోసం అధికారపక్షాలను దుమ్మెత్తి పోయడం తప్ప స్పెషల్ స్టేటస్ కోసం ఏమి మాట్లాడుతున్నారు మీరు? మీ దగ్గర సబ్జెక్ట్ లేకపోవడం వల్ల మాట్లాడిందే మాట్లాడుకుంటూ రిపిటీషన్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఎంతసేపు మాట్లాడారంటూ చెప్పిందే చెప్పుకుంటూ రిపిటీటివ్‌గా మాట్లాడుతున్నారు. సబ్జెక్ట్ లేకపోవడం వల్ల ఇలా మాట్లాడుతున్నారు. హౌస్‌లో ఏదైనా సబ్జెక్ట్ మీద మాట్లాడాలంటే ఎంతో నేర్చుకోవాలి. అలా నేర్చుకుంటేనే మాట్లాడగలరు. అలా నేర్చుకోకపోవటం వల్లనే రిపిటీషన్ వస్తుంది. సబ్జెక్ట్ గురించి తెలుసుకోవటానికి ఆయనకు టైం లేదు. ఆయన ఇబ్బందులు ఆయనకున్నాయి. ఎందుకంటే ప్రతి శుక్రవారం సిబిఐ కోర్టుకెళ్లాల్సిన అవసరముంది. అలాంటి ఇబ్బందులెన్నో ఆయనకున్నాయి. నేను చివరగా చెప్పేది దయచేసి వినండి. స్పెషల్ స్టేటస్ గురించి అడగవలసిన బాధ్యత మనందరి మీదా ఉంది. చెయ్యవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంది. మనందరం కలిసి చేద్దాం. టిడిపి బిజెపి కలిసి వుంటేనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆ రోజున పోలవరం ప్రాజెక్టు రాకపోతే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనని మోదీ గారి దగ్గర మన ముఖ్యమంత్రి గారు

చెప్పారు. అందుకు నేనే ప్రత్యక్ష సాక్షిని. అందుకే మోదీగారు ఆ అంశాన్ని మొదటి కేబినెట్ సమావేశంలోనే పెట్టి చేయించారు. మీరు చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయింది. ఇవ్వాళ 24/7 విద్యుత్ పథకాలు ముఖ్యమంత్రి గారి చొరవ వల్ల కేంద్రం నుంచి మనకొచ్చాయి. మంచిని అప్రిషియేట్ చేయండి. వాస్తవాలు తెలుసుకోండి. అపొజిషన్‌లో ఉన్నామనే కారణంతో ప్రతి దానిని అపోజ్ చెయ్యడం మానుకోండి.

ఇక్కడ ఏ సమస్య వచ్చినా కేంద్రంలోని మంత్రులైన వెంకయ్య నాయుడు గారు, అరుణ్ జైట్లీ గారు, నిర్మలా సీతారామన్ గారు కన్‌స్ట్రక్టివ్‌గా హెల్ప్ చేస్తున్నారు. ఇది వాళ్లకు పట్టదు. అశోక్ గజపతి రాజు గారు ఎయిర్‌పోర్టులను ఎంతగా అభివృద్ధి చేస్తున్నారో, సుజనా చౌదరి గారు తన వంతు బాధ్యతగా మన రాష్ట్రానికి ఎంత చేస్తున్నారో అవన్నీ మీరు తెలుసుకోవాలి.

అధ్యక్షా, వీళ్ల ఉద్దేశమేమంటే తెలుగుదేశం, బీజేపీ కలిసివుంటే ఈ రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది. అప్పుడు వీళ్లకు పుట్టగతులుండవనే భావనతో విడగొట్టాలని చూస్తున్నారు. అందుకే వాళ్లు కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మంత్రులను రాజీనామా చేయాలంటూ అర్థం లేని డిమాండ్ చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు గారికి, బీజేపీకి ఎందుకు ఓట్లు వేశారో వాళ్లు దయచేసి తెలుసుకోవాలి. విభజన వల్ల ఇబ్బందుల్లో వున్న ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే ఒక్క చంద్రబాబునాయుడు గారు, అలాగే గుజరాత్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన నరేంద్ర మోదీ గారు, ఏ పదవీ ఆశించకుండా పవన్‌కళ్యాణ్ గారు ఇవి మంచి ప్రభుత్వాలని చెప్పబట్టి ఇంకా చంద్ర బాబు నాయుడు గారు అధికారంలోకి రాకపోతే ఈ రాష్ట్రం ఏమైపోతుందోన్న ఆందోళనతో ఈ రాష్ట్ర ప్రజలు అధికారమిచ్చారు. నేను ఒకటి గమనించాను. జగన్మోహన్‌రెడ్డి గారు కూడా మారిపోయారు. గంటంపావు మాట్లాడారు. ముఖ్యమంత్రి గారిని కూడా స్తుతించారు. దయచేసి కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడండి. కేంద్రంలో వున్న ప్రభుత్వం కూడా తప్పకుండా చేస్తుంది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, క్రిష్ణపట్నం ప్రాజెక్టుకు సంబంధించి ఒక మెగావాట్ కాస్ట్ రూ.8 కోట్లు. ఇది ఎక్కడా కనీవినీ ఎరుగని కాస్ట్. సూపర్ క్రిటికల్ అయినా కూడా రూ. ఐదున్నర లేదా ఆరు కోట్ల కన్నా ఎక్కువ వుండని పరిస్థితుల్లో ఎనిమిది కోట్లు పర్ మెగావాట్ అక్కడిచ్చారు. ఆర్‌టీపీపీలో సూపర్ క్రిటికల్ కాకుండా మామూలు బాయిలర్సే ఉన్నాయి. అక్కడ మైగావాట్ కాస్ట్ రూ. ఆరు కోట్లుంది. ఇంతకుముందు నేను చెప్పినట్లుగా సెలెక్టివ్ లిస్ట్‌ల నుంచి డబ్బులను లంచాలుగా తీసుకొని, ఆ లంచాలను విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ పట్టుబడిన సంగతిని మనం చూశాం. 22 సార్లు ఛార్జ్‌షీట్లో మీ పేరు పెట్టారు సార్.

(వైఎస్సార్సీపీ సభ్యులచే హర్షధ్వనాలు)

" మా వాళ్లు briefed me. I am with you. Don't bother. For everything I am with you. What all they spoke we will honour. Freely you can decide. No problem at all. This is our commitment. We will work together. "

అధ్యక్షా రిపోర్టును ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు.(మైకు ఆగిపోయింది.)

(ఆ దశలో వైఎస్సార్సీపీ సభ్యులు పోడియం వద్దకు చేరుకుని "ఓటుకు కోట్లు" "ఓటుకు కోట్లు" అని నినాదాలు చేయసాగారు.)

20/12-50 PM

(వెల్‌లోకి వచ్చిన ప్రతిపక్ష సభ్యులు మా నాయకుడు మాట్లాడటానికి మైకు ఇవ్వాలని కోరుతూ, "ఓటుకి కోట్లు" అని నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ స్పీకర్ః మీరంతా ఈ హౌస్‌ని డిస్టర్బ్ చేస్తున్నారు.

(సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Dulipalla Narendra Kumar, you want something to say.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః అధ్యక్షా, అవును సార్,

MR.SPEAKER: Please.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే అంతరాయం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్(పాన్నూరు) ః అధ్యక్షా, గత కొద్ది రోజులుగా వైకాపా పార్టీ గానీ, జగన్మోహన్‌రెడ్డి గారూ ఎక్కడ మాట్లాడినా ఒక్క విషయమే సార్. పదిహేను రోజులలో అసెంబ్లీ వస్తుంది.

(వెల్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ఓటుకు కోట్లు" అని నినాదాలు చేయసాగారు)

ప్రత్యేక హోదా గురించి ...

(శ్రీ రావెల కిషోర్ బాబు గారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Please, Ravela Kishore Babu Garu.

(వెల్‌లోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే అంతరాయం)

Yes. Please be seated. Please go back to your seats. Yes. Kishore Babu please speak.

శ్రీ రావెల కిషోర్ బాబు(ప్రత్తిపాడు)ః అధ్యక్షా, లక్ష కోట్లు దిగమింగిన రాబందు ఇవాళ ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతుంటే ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉండదు. జగన్మోహన్‌రెడ్డిగారిని ఒకటే అడుగుతున్నాను. ప్రత్యేక హోదా గురించి నువ్వు (జగన్మోహనరెడ్డి గారిని ఉద్దేశించి) మాట్లాడే ముందు కొన్ని ప్రశ్నలు వేస్తాం. ఆ ప్రశ్నలకు నువ్వు జవాబు చెప్పిన తర్వాత మాట్లాడమని కోరుతున్నాను. నువ్వు అడ్డగోలుగా సంపాదించిన లక్ష కోట్ల రూపాయలు ఈ రాష్ట్ర అభివృద్ధికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నావా? లేవా? సిద్ధంగా ఉన్నావంటే అప్పుడు ప్రత్యేక హోదా గురించి మాట్లాడమని నేను అడుగుతున్నాను. అంతేగాకుండా, ఇవాళ మా నాయకుడు, మా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్ర నిర్మాణానికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా, నవ్యాంధ్రప్రదేశ్‌గా నిర్మించడానికి, ఆహర్నిశలు ఒక మునిలాగా తపస్సు చేస్తుంటే, ఒక రుషిలాగా యజ్ఞం చేస్తుంటే, ఒక రాజకీయ కుట్ర చేసి ఈ రాష్ట్రాన్ని నాశనం చేయాలని చూస్తున్నాడు. రాజశేఖర్ రెడ్డి కుమారుడు జగన్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పార్టీ. ఇది రాజకీయ పార్టీ కాదు. ఇది పొలిటికల్ మాఫీయా. ఇవాళ ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి, అభివృద్ధిని అడ్డుకోవడానికీ, ఈ అభివృద్ధిని అడ్డుకునేటటువంటి కెసీఆర్‌తో రహస్య ఒప్పందం కుదుర్చుకొని అడుగడుగునా అడ్డుపడుతున్నాడు. "రాజధాని" అంటే అడ్డుపడతాడు. "పట్టిసీమ" అంటే అడ్డుపడతాడు. అసెంబ్లీ అంటే అడ్డుకుంటాడు. ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి పెట్టుబడులు లేకుండా చేయడానికి కుట్రలు పన్నుతున్నారు. ఈ కుట్రలను తిప్పి కొట్టవలసిన అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు ఉంది. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజలు ఇవాళ వీరిని తరిమి కొట్టడానికి, ఈ పార్టీని మూసివేయడానికి రాష్ట్ర ప్రజలందరూ తిరస్కరించి "ఛీ" కొడుతున్నారు. ఇంకా సిగ్గులేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ప్రత్యేక హోదా గురించి మాట్లాడే నైతిక విలువ, హక్కు గానీ ఆ పదం ఉచ్చరించే హక్కు గానీ.. దైవంతో సమానమైనటువంటి మా నాయకుడు చంద్రబాబునాయుడుగారి మీద ఒక్క మాట కూడా మాట్లాడటానికి అర్హత లేని వాళ్లని ప్రజలు కఠినంగా శిక్షిస్తారు. ప్రజలు కఠినంగా శిక్షించక ముందే మీరు బుద్ధి తెచ్చుకొని ఈ యొక్క అభివృద్ధి నిరోధక శక్తిగా మారినటువంటి మీరు అభివృద్ధికి కలసి రావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

MR. SPEAKER: Please go back to your seats. It is not fair on your part. Please go back to your seats.

(వెల్‌లోనున్న కొందరు వైఎస్సార్ సీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి "ఓటుకు కోట్లు" "అయ్యో పాపం నోటుకి రేవంత్ రెడ్డి" అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ ः దూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారూ.

శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ः అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే ప్రత్యేక హోదా మీద చర్చ జరుగుతుంది. అంటే ప్రతీ ఒక్కరూ కొరుకునేది ఒక్కటే ప్రజలందరూ కూడా ఈ రాష్ట్రానికి మేలు జరగాలి. ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. ఈ రాష్ట్ర రాజధాని లేని రాష్ట్రం ఈ దేశంలో ఏదైనా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే. ఇన్ని రకాలుగా ఈ రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారిని, వైకాపా పార్టీని. నేను చాలా రోజులుగా చూస్తున్నాను. అసెంబ్లీ వస్తూ ఉంది. ప్రత్యేక హోదా గురించి అసెంబ్లీలో నిలదిస్తాం లేదా ప్రత్యేక హోదా కోసం పోరాడతాం అని చెప్పారు. ఇవాళ చూస్తే, ప్రత్యేక హోదా అనేది చర్చ ఏదైతే ఉందో దాని ముసుగులో రాజకీయ లబ్ధి కోసం ఇవాళ జగన్మోహనరెడ్డి గారు ప్రయత్నం చేస్తున్నారని స్పష్టం అవుతోంది. ఎందుకంటే, ఇవాళ ఆయన మాట్లాడిన మాటలు చూస్తే ప్రత్యేక హోదా కంటే కూడా ఇవాళ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం తప్పితే, ఇవాళ ఇంకొక ప్రయత్నం కనబడడం లేదు. అధ్యక్షా, వారు మాట్లాడిన మాటలు నేను చెబుతున్నాను. ఇవాళ తెలుగుదేశ ప్రభుత్వం, చంద్రబాబునాయుడు గారూ చేస్తున్నది ఏమిటి? జగన్మోహనరెడ్డిగారు మాట్లాడారు. మోదీగారూ దయ తలిస్తే జమ్ముకశ్మీర్‌కి రూ.75వేల కోట్ల ప్యాకేజి వచ్చింది. అలాగే మొన్న బిహార్‌లో లక్ష కోట్ల రూపాయల వరకూ ప్యాకేజి ప్రకటించడం జరిగింది. ఇవాళ చంద్రబాబునాయుడుగారు దేని కోసం కృషి చేస్తున్నారు? ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ప్యాకేజి ప్రకటించాలని చెప్పి కృషి చేస్తున్నారన్న మాట వాస్తవమా కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఇవాళ మీరు ఆలోచన చేయాల్సింది ఒక్కటే. ఇవాళ ఏదైతే మీరు మీ మాటలలో చెప్పారో మోదీగారు దయ ఉంటేనే ఈ రాష్ట్రం అభివృద్ధి సాధ్యపడుతుంది. మోదీగారు దయ తల్చాలనే మాటలు ప్రతిపక్ష నాయకుడే చెప్పాడు. ఇవాళ ఈ రాష్ట్రం లోని తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడుగారి నేతృత్వంలో కేంద్రప్రభుత్వంతో సత్సంబంధాలు పెట్టుకొని ఎప్పటికప్పుడు ఈ రాష్ట్రానికి నిధులు తేవాలనే తపనతో, తాపత్రయంతో పనిచేయడం తప్పా అని ప్రశ్నిస్తున్నాం? (బెల్) అదేవిధంగా వారు చెప్పారు. ఎందుకంటే వారికి విజ్ఞప్తి చేసేది ఒక్కటే. చంద్రబాబునాయుడుగారితో పోల్చుకున్నప్పుడు చంద్రబాబునాయుడుగారు, రాజశేఖర రెడ్డిగారూ సమకాలికులు. ఇవాళ జగన్మోహనరెడ్డి గారు మాట్లాడే మాటలు ఆయన

వయసుకి మించిన మాటలు మాట్లాడుతున్నాడని చెప్పక తప్పడం లేదు. చంద్రబాబునాయుడుగారికి అపారమైన అనుభవం ఉంది. రాజకీయాల్లో అనుభవం ఉంది. ముఖ్యమంత్రిగా అనుభవం ఉంది. పది సంవత్సరాలు ప్రతిపక్షంలో కూడా ఉన్నారు. ప్రతిపక్షంలో ఉండి తరువాత ముఖ్యమంత్రులుగా సభకు వచ్చిన వాళ్లు చాలా తక్కువ మంది ఉంటారు. పది సంవత్సరాలు ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్న నీ తండ్రి రాజశేఖర్ రెడ్డి ఎన్ని కుయుక్తులు చేసినా చంద్రబాబునాయుడుగారు ఈ సభకు వచ్చి ప్రతిపక్ష నాయకుడిగా, ముఖ్యమంత్రిగా పనిచేసిన విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. అటువంటి వ్యక్తిని పట్టుకొని outdated politician అనే పదం వాడారంటే ఎంత అజ్ఞానంతో మీరు వ్యవహరిస్తున్నారో మీకు మీరు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఇంకొక విషయం తెలియజేస్తున్నాను. జగన్మోహనరెడ్డిగారూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారా? తెలంగాణాలో ఉన్నారా? అని అడుగుతున్నాను. ఎందుకంటే ఇవాళ తెలంగాణా ప్రభుత్వం ఏదైతే రీ–ఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం పది సంవత్సరాలుగా ఉమ్మడి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇక్కడి నుంచి పరిపాలన కొనసాగించాలంటే ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారిగా ఉన్న వారితో గానీ, శాసనసభ్యులుగా ఉన్న మేము గానీ, తెలుగుదేశం పార్టీలో మంత్రులుగా చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి గానీ, ఇతర ప్రముఖ నాయకుల యొక్క ఫోన్లు ట్యాపింగ్ చేస్తే దానిపై ఎందుకు మాట్లాడలేదని అడుగుతున్నాను. మీరు ఆంధ్రప్రదేశ్ ప్రజల పరువుని, ప్రతిష్టని, ఆత్మగౌరవాన్ని టిఆర్ఎస్ పార్టీ దగ్గర తాకట్టు పెట్టారనేది గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాను. తెలంగాణాలో ఎవరైతే మీ ఎమ్మెల్యేలు ఒకరిద్దరు ఉన్నారో సూటిగా వారిని ఒక్కటే అడిగేది. జగన్మోహన్‌రెడ్డిగారు ఒక ప్రాంతీయ పార్టీకి అధ్యక్షుడు. వారి ప్రాంతీయ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేని టిఆర్ఎస్ పార్టీ, వాళ్ల పార్టీలో చేర్చుకుంటే అదే పార్టీకి ఏవిధంగా తన పార్టీలో ఉన్న ఎమ్మెల్యేల చేత ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో ఓటు ఎందుకు వేయించారో చెప్పాల్సిన అవసరం ఉంది. (బెల్) మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉండి తెలంగాణా తరపున పనిచేస్తున్నారని ... (మైకు కట్ చేయబడింది).

మిస్టర్ స్పీకర్ఃజగన్మోహన్‌రెడ్డిగారూ, ప్లీజ్...

21/1-00 PM

(సభలో అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: What is your plan? చెప్పండి.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు తిరిగి వెల్‌లోకి వచ్చారు)
(అధికారపక్ష సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు పోడియం వద్దకు వచ్చారు)
(శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు)

అచ్చెన్నాయుడు గారూ, దయచేసి వినండి. వారి డిసిప్లిన్ అది. మీకు కూడా వారి డిసిప్లిన్ కావాలా? వారి డిసిప్లిన్ అది. పదే పదే మాట్లాడుతున్నారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

దయచేసి సభ్యులందరూ కూర్చోండి. సభా నాయకుడు మాట్లాడతారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ సభ్యులు దయచేసి క్రమశిక్షణగా ఉండాలని మీద్వారా కోరుతున్నాను. ప్రతిపక్ష సభ్యులెంత అన్‌రూల్‌గా చేసినా మనం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాలి తప్ప ఎవరు కూడా ఆవేశానికి లోను కావద్దని కోరుతున్నాను. వారి చరిత్ర అది. వారు అదే మాదిరిగా చేస్తారు. మొదటిరోజు నుంచి ఇప్పటివరకు వారు ఇలాగే చేస్తున్నారు. అయినా కూడా మీరు సంయమనం పాటించాలి. నేను మీ అందరిని కోరుతున్నాను. అది వారి ప్రవర్తన, వారి చరిత్ర. ఆ చరిత్రను అసెంబ్లీలో కూడా పునరావృతం చేయాలనుకుంటున్నారు. నా జీవితంలో గత ముప్పై సంవత్సరాలుగా ఇంత దారుణమైన అసెంబ్లీని చూడలేదు. అలాంటి అసెంబ్లీ ఇపుడు ఉంది. ఆ పార్టీ నాయకులకు నేర చరిత్ర, వారికి కూడా నేర చరిత్ర ఉంది కాబట్టి ఈవిధంగా జరుగుతున్నాయి. మీరు సంయమనం పాటించండి. అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతులను పాటిస్తాం తప్ప ఎవ్వరు కూడా ఆవేశాలకు లోను కావద్దు. వారు ఎంత ఘోరంగా ప్రవర్తించినా, వారు ఎన్ని విషయాలు మాట్లాడినా ధర్మం, న్యాయం మనవైపు ఉంది. మనం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనుకుంటున్నాం. 11 ఛార్జ్‌షీట్లు పెట్టుకొని ప్రతి శుక్రవారం కోర్టుకు వెళుతున్న వ్యక్తి ఇపుడు నా గురించి మాట్లాడుతున్నాడు. రెండో విషయం చూస్తే ఆ నాయకుడు టిఆర్ఎస్ పార్టీతో, కేసీఆర్‌తో లాలూచీపడి ఇద్దరూ కుట్రపన్ని నా గురించి మాట్లాడుతున్నారు. మీరూ, హరీశ్‌రావు ఎక్కడ కలిశారో ఆ డాక్యుమెంట్ కూడా ఉంది. ఈ ప్రభుత్వం పైన ఏదో ఒక విధంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. నీవల్ల కాదు. మీ తండ్రి వల్లే కాలేదు, నీవల్ల ఏమవుతుంది? సభ్యులుగా దయచేసి హుందాగా ప్రవర్తించండి, పద్ధతి ప్రకారం చేయండి. మీ ప్రవర్తన బాగాలేదన్న విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. సభ అంటే పవిత్రమైన స్థానం. నా ప్రసంగంలో నేను వ్యక్తిగత విమర్శలు చేశానా? ఒకసారి చూడండి. నేను వీరి కథ చెప్పలేనా? కానీ నేను ఒక పద్ధతి ప్రకారం సబ్జెక్ట్ మీద దృష్టి కేంద్రీకరిస్తే, వారు సబ్జెక్ట్ లేకుండా ఇష్టానుసారంగా, ఇష్టప్రకారం మాట్లాడుతూ పోడియం వద్దకు వస్తారా? మాట్లాడితే స్పీకర్‌పైన నిందలు వేస్తారు. ముఖ్యమంత్రిని తిడితే ఘనత అనుకుంటున్నారా? ఎక్కడికి వెళుతున్నారు మీరు? ముఖ్యమంత్రిని తిడితే ఘనత కాదనే విషయం గుర్తు పెట్టుకోండి. మీరు హుందాతనం కాపాడాలనుకున్నప్పుడు వీలవుతుంది తప్ప మీ ఇష్టానుసారం ప్రవర్తిస్తే భవిష్యత్తులో చెల్లని కాసులుగా తిరిగివెళతారు. తిరిగి అసెంబ్లీకి వచ్చే పరిస్థితి కూడా ఉండదు.

గతంలో ఇదే మాదిరిగా చాలా మంది మాట్లాడారు, దాని పర్యవసానం అనుభవించారు. దాని గురించి నేను మాట్లాడడంలేదు. నేను మన రాష్ట్రానికి ప్రత్యేక హోదాకోసం చేసిన ప్రయత్నాల గురించి నేను పూర్తి సమాచారం వివరిస్తూ మేమేమి చేశామో అవన్నీ చెప్పాను. మీరు మంచి సూచనలిస్తే తీసుకుంటానని చెప్పి మీరు చెప్పినవి రాసుకుంటున్నాను. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడినదే మాట్లాడడం, చెప్పినదే చెప్పడం, తిరిగి తిరిగి చెప్పడం చేస్తున్నారు. వారికొక పత్రిక ఉంది. హెడ్‌లైన్స్ రాసుకోవడం, ఈయన మాట్లాడడం, తెల్లవారితే అవే పేపర్‌లో ప్రధాన వార్తలుగా రావడం, మరలా ఇక్కడికి వచ్చి రాసుకోవడం. పార్లమెంట్‌లో పార్లమెంటరీ రీసెర్చ్ సెంటర్ ఇచ్చిన రిపోర్టుల గురించి మాట్లాడుతున్నారు. పార్లమెంటరీ రీసెర్చ్ సెంటర్ ఒక ప్రైవేట్ ఆర్గ నైజేషన్. ఆ సంస్థ పరిశోధన చేస్తుంది. వారిచ్చిన మొదటి భాగం మాత్రమే చదివి వినిపించారు కానీ రెండోభాగం మాత్రం చదవలేదు. ఉత్తరాఖండ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చాక ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పారు. గతంలో మీ తండ్రిగారికి కూడా చెప్పాను. ఇరిగేషన్ పనులు చేస్తున్నపుడు వాటికి నీరు ఎక్కడినుంచి వస్తుందని ఆరోజే నేనడిగితే మేం భయపడుతున్నామని చెప్పారు. ప్రజలను అందరినీ మభ్యపెడుతూ అసలు అసెంబ్లీ కిందకే నీరు తెచ్చారు. ప్రత్యేక హోదా తొలగిన తర్వాత ఉత్తరాంచల్‌లో నేడు పరిశ్రమలన్నీ ఉత్తరాంచల్‌నుంచి వేరే రాష్ట్రాలకు తరలివెళ్లాయి. దానివలన ఆ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం వచ్చింది. నేను దానిగురించి మాట్లాడడంలేదు.

ఈరోజున మన రాష్ట్రానికి సంబంధించిన ఎంతో ముఖ్యమైన సబ్జెక్ట్ చర్చకు వస్తే మీరు ప్రవర్తించే తీరు ఇదా? మీకు డిబేట్ చేయడం చేతకాదా? వాస్తవాలుంటే చెప్పండి. పదిసార్లు చెప్పండి. ఇక్కడ కాకపోతే రేపు బయటికి వెళ్లి చెప్పండి, ప్రజలను మెప్పించండి. అలా కాకుండా మాట్లాడితే స్పీకర్‌పైన, ముఖ్యమంత్రిపైన ఆ విధంగా ప్రతి ఒక్కరిపైన ఇష్టానుసారంగా మాట్లాడే పరిస్థితి మంచిది కాదు.

ఇపుడు మనం ఉమ్మడి రాజధాని హైదరాబాదులో ఉన్నాం. ఉమ్మడి రాజధానిలో ఉంటే నాపైన ఎంక్వైరీ చేసే అధికారం టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎవరిచ్చారు? ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికైన ప్రభుత్వం నాది. నేను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని. కోర్టులు ఎంక్వైరీ వేయవచ్చు కానీ వేరే ప్రభుత్వం నామీద ఎంక్వైరీ చేస్తుంటే చూస్తూ ఊరుకోవడానికి నేనేమైనా చవకగా ఉన్నానా? నేను ఏ తప్పూ చేయలేదు. వారిద్దరూ కలసి బురదజల్లాలని చూస్తున్నారు. మీ తండ్రి 25 ఎంక్వైరీలు వేశారు కానీ ఏమీ చేయలేకపోయారు. అందులో భాగమే ఇది అనుకుంటాను. నేను ఇప్పటివరకు నిప్పులా బతికాను, భవిష్యత్తులో కూడా అలాగే బతుకుతాను. అవినీతిపరుల గుండెల్లో నిద్రపోతాను. అందుకోసం ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకొస్తాం, ఎవరినీ వదలిపెట్టం. ఈ విషయం గుర్తుపెట్టుకోండి. హుందాగా ఉంటే సబ్జెక్ట్ మీద చర్చించుకొని ఏవిధంగా పరిష్కారం చేయాలో చేద్దాం. పరిష్కారంకోసం ముందుకు వస్తే చాలా బాగుంటుంది, మీ గౌరవం కూడా పెరుగుతుంది. అంతేగాని ప్రతి రోజూ ఇలా సభకు అంతరాయం కలిగించడం

బాగాలేదు. ఈ సమావేశంలో 5 రోజులు సభ జరుపుకుందామని సభాపతిగా మీరు అడిగినపుడు వారు ఇంకా ఎక్కువ రోజులు సమయం కావాలన్నారు. మీరేమైనా అంశాలపైన చర్చిస్తున్నారా? మీకెందుకు కావాలి ఎక్కువ సమయం? రెండు రోజులు ప్రశ్నోత్తరాలు రానీయలేదు. మాట్లాడేదానిలో సబ్జెక్ట్ లేదు. లేచిన దగ్గరనుంచి విమర్శ. ఎపుడైనా చరిత్రలో ఇలాంటి అసెంబ్లీ జరిగిందా? ఎవరైనా చూశారా? మేం గతంలో రూలింగ్‌లో ఉన్నాం, ప్రతిపక్షంలో ఉన్నాం, చెన్నారెడ్డి లాంటి ఎంతో మంది మంచి నాయకులను చూశాం. చివరికి ఇలాంటి నాయకులను చూస్తున్నాం. ఇలాంటి దిగజారుడుతనం ఎక్కడా లేదు. ఇది మాకు ఆక్యుపేషనల్ హజార్డ్. ప్రతిపక్షంలో ఇలాంటి నాయకుడు ఉండడం ఒకవిధంగా బాధ కలిగినా ఇది మాకు ఆక్యుపేషనల్ హజార్డ్ కాబట్టి వీరిని భరించక తప్పదు. ఆ విధంగా భరించేటప్పుడు అధికారపక్ష సభ్యులు ఎవరు కూడా ఎమోషనల్‌కు లోనుకావద్దు. అధికారపక్ష సభ్యులుగా మనమంతా హుందాగా ఉందాం, నైతిక విలువలతో ముందుకు వెళదాం. వారు వారి ఇష్టప్రకారం చేస్తున్నా కూడా మనం చట్టప్రకారం ఎదుర్కొందాం తప్ప ఎమోషన్‌కు గురికావద్దని కోరుతున్నాను.

అధ్యక్షా, మిమ్మల్ని కూడా ఒకటే కోరుతున్నాను. మా పార్టీ ఎపుడు కూడా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు వెళుతున్నాం. సభ గౌరవాన్ని కాపాడదాం, సభాపతి గౌరవాన్ని కాపాడదాం. ఇలాంటివి జరుగుతున్నప్పుడు మీరు కూడా ఆలోచించుకొని ఈ సభను సజావుగా నడపడంకోసం ఏమి చేయాలో ఆలోచించండి. సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన చూస్తుంటే వారివైపు చూడడానికి కూడా మనసు రావడంలేదు. అంత అసభ్యంగా మాట్లాడుతున్నారు, బూతులు మాట్లాడుతున్నారు. పవిత్రమైన దేవాలయంలాంటి అసెంబ్లీలో బూతులు మాట్లాడడం ఏమిటి? మా సభ్యుల గురించి, మా గురించి బూతులు మాట్లాడితే ఎంత బాధగా ఉంటుందో మీరు ఆలోచించండి. కానీ మనసు చంపుకొని ప్రజలకోసం ఈరోజు శాసనసభలో ఉన్నామనే విషయం సభ్యులందరూ గుర్తుపెట్టుకోవాలి. ప్రతిపక్షసభ్యులను చూస్తే బాధ కలుగుతుంది. మనం మనుషులుగా ఉండి ఇలాంటి బాష మాట్లాడుతుంటే బాధ కలుగుతుంది. మా సభ్యులు చాలాసార్లు ప్రధాన ప్రతిపక్షసభ్యులు మాట్లాడే మాటలు వినలేకపోతున్నామని, భరించలేకపోతున్నామని చెప్పారు. మా సభ్యులు నరేంద్ర మాట్లాడుతుంటే మైక్ దగ్గరకు వచ్చి వారు ఆ విధంగా ప్రవర్తించడం ఏమిటి? ఇది హుందాతనమా, ఇది మంచి ప్రవర్తనా? మీకు హుందాతనం లేదా? మీరు మనుషులుగా మానవత్వంతో ప్రవర్తించరా? మేం సంయమనం కోల్పోతే మీరు ఎక్కడికి వెళతారు? ఆ విషయాలు గుర్తుపెట్టుకోండి. మీరు చేసినట్లు ఇపుడు మేం కూడా ప్రవర్తిస్తే ప్రతి రోజూ సభలో గొడవలే ఉంటాయి. దానికి మేం సహకరించం కాబట్టి మీరు కోరుకున్నా అది జరగదనే విషయం మీరు గుర్తుపెట్టుకోవాలని మరోసారి కోరుతున్నాను. అధికారపక్ష సభ్యులందరూ చాలా బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలి. ఎవరూ కూడా పోడియం వద్దకు వెళ్లవద్దు. మనం మన స్థానాలనుండే పోరాడదాం. సభాపతిగారు మైక్ ఇచ్చినపుడే తీసుకుందాం. ఒకవేళ

ఇవ్వకపోయినా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడదాం తప్ప ఎప్పుడు కూడా ఆందోళనకు గురికావద్దు. సభ హుందాగా నడవడానికి మేం పూర్తిగా సహకరిస్తాం. అధ్యక్షా, మీరు కూడా ఈ సభను హుందాగా నడపండి.

22/1-10

తరిమెల నాగిరెడ్డి గారు, పుచ్చలపల్లి సుందరయ్య గారి లాంటి పెద్ద పెద్దవాళ్లు ఎంతో మంది ఈ సభకు వచ్చారు. ఒకరు కాదు. ఈ సభలో నేను మంత్రిగా ఉన్నప్పుడు పుచ్చలపల్లి సుందరయ్య గారు, గౌతు లచ్చన్న గారు, జైపాల్‌రెడ్డి గారు, వెంకయ్యనాయుడు గారి లాంటి పెద్ద పెద్ద నాయకులు ప్రతిపక్షంలో ఉంటే మేము రూలింగ్ పార్టీలో ఉన్నప్పుడు ఎంత హుందాగా ప్రవర్తించాలో అంత హుందాగా ప్రవర్తించాము. అదే మాదిరిగా నేను 9 సంవత్సరాలు రూలింగ్ పార్టీలో ఉన్నాను. 10 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నాను. మమ్మల్ని ఎన్నోసార్లు వాళ్లు ఇరిటేట్ చేశారు, మేము కూడా వాళ్ల మీద అనేకసార్లు ఆరోపణలు చేయడమే కాకుండా అనేకసార్లు పోరాడాం. కానీ ఎప్పుడూ సంయమనం కోల్పోలేదు. బూతులు మాట్లాడలేదు. మనుషులం మనుషులుగానే ప్రవర్తించాం. మేము చేసే పనంతా ప్రజల కోసమే చేసామన్న భావంతో ఆరోజున నిలదీశాం, పోరాడాం. అధికారంలో ఉన్నప్పుడు సమాధానాలు చెప్పాం. కానీ ఈరోజు వీళ్ల ప్రవర్తన ఏవిధంగా ఉంది? నా జీవితంలో ఎప్పుడూ చూడని సంఘటనలు జరగడానికి వీళ్లు సిద్ధపడుతున్నారు. కానీ వాళ్లు ఎంత రెచ్చగొట్టినా మేము రెచ్చిపోయే సమస్యే లేదు. అదే విధంగా సభ సజావుగా జరగడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తామని మరొక్కసారి మీకు తెలియజేసుకుంటూ, మేము పూర్తిగా సహకరిస్తామని మరొక్కసారి మీకు హామీ ఇస్తున్నాను.

నేను ప్రజలకు అప్పీల్ చేస్తున్నాను. ప్రజలు ఆలోచించాల్సిన అవసరముంది. వీళ్ల టీవీల్లో మాత్రం బ్రహ్మాండంగా చూపిస్తున్నారు. మొన్నటి వరకూ మీ తండ్రి గారు ఏ టీవీ చూశారు? ఈ సభలో ఏ టీవీ పెట్టుకున్నారు? తరువాత ఎవరు పెట్టుకున్నారు? మీ టీవీలు పెట్టుకుని మీరు చూపించుకున్నారు. కనీసం మాకు మైకు కూడా ఇవ్వలేదు. మైకు కోసం గంటల తరబడి పోరాడాం. కనీసం మీకు మైకు ఇస్తున్నారు అందుకు ఆనందపడండి. మీ తండ్రిగారున్నప్పుడు మైకు ఇవ్వలేదు. తరువాత కాంగ్రెస్ పార్టీ మైకు ఇవ్వలేదు. 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన నాకు మైకు ఇవ్వకపోతే హుందాగా ప్రవర్తించాను. ఎప్పుడూ నేను పోడియం వద్దకు వెళ్లలేదు. నేను ఎప్పుడూ పద్ధతిగా ప్రవర్తించాను. ఈరోజు మీరు గుర్తు పెట్టుకోవలసిన విషయం మీరు హుందాతనం నేర్చుకోవాలి. హుందాతనం నేర్చుకోకపోతే ప్రజలే మీకు హుందాతనం నేర్పిస్తారు తప్ప మరొకటి కాదని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంలో శ్రీ కె.అచ్చన్నాయుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః అచ్చన్నాయుడు గారూ మీరు మంత్రి మాత్రమే కాదు. యాక్టివ్ యంగ్‌మేన్. మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది. Control yourself. అలాగే అపోజిషన్ ఎంఎల్ఏలు పోడియం వద్దకు వచ్చినప్పుడల్లా నేను బ్రతిమిలాడుతున్నాను. మీ సీట్లలోకి వెళ్లండి, మీ లీడర్ చెప్పేది వినండి, ఇటుపక్కవాళ్లు చెప్పేది కూడా వినండి అని చెబుతున్నాను. అంత కంటే నేను బెత్తం తీసుకోలేను. నేను ప్రతిపక్ష నాయకునికి కూడా చెబుతున్నాను. Please control yourself and control your Members. లేకపోతే సభలో ఏకపక్షంగా బిజినెస్ జరుగుతుంది. అది మీకు నష్టం. దయచేసి వినండి. Jagan Mohan Reddy garu, please conclude.

(ఈ సందర్భంలో శ్రీ కె.అచ్చన్నాయుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

Just a minute Jagan Mohan Reddy garu. Yes, Atchannaidu garu.....

శ్రీ కె.అచ్చన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, నిన్నటి నుంచి ఈ శాసనసభలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నాం. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నప్పుడు మాత్రమే సభ అంతా నిశ్శబ్దంగా ఉంటోంది. బిజెపి వాళ్లు మాట్లాడినా, మంత్రులు మాట్లాడినా, ఇతర ఏ సభ్యులు మాట్లాడినా పోడియం దగ్గరకు వస్తున్నారు. మా గౌరవ సభ్యులు నరేంద్ర గారికి ఆయన స్థానం నుంచి ఆయనకు మాట్లాడే అవకాశం కూడా ఈ శాసనసభలో ఇవ్వకపోతే ఏమనాలి? ఆయన ఆ స్థానం నుంచి వచ్చి ఇక్కడ మాట్లాడారు. మేము తప్పు మాట్లాడలేదు. వాళ్లను కూడా మాట్లాడమంటున్నాం. మేము ధైర్యంగా సమాధానం చెబుతాం. మేము మాట్లాడినవి కూడా మీరు వినండి. కనీసం రెండు రోజుల నుంచి చూస్తున్నాను. ఏ సభ్యుడు మాట్లాడినా మొత్తం అందరూ పోడియం వద్దకు వస్తున్నారు. వాళ్ల నాయకుడు మాట్లాడినప్పుడు మాత్రమే వచ్చి ఛైర్‌లో కూర్చుంటున్నారు. అది పద్ధతేనా అధ్యక్షా? అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రానవసరం లేదా? మేము ఎంతో బాధపడుతున్నాం. మేము మా స్థానంలో కూర్చుంటున్నాం. మీకు ధైర్యముంటే, మీకు దమ్ముంటే, మేము చెప్పిన దానికి మీ దగ్గర సమాధానముంటే చెప్పండి(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి). సమాధానం చెప్పరు. 20 రోజుల నుంచి రాష్ట్రమంతా తిరిగారు. ఏదో ఎక్కబొడిచేస్తాము, శాసనసభకు వెళతాం, ప్రత్యేక హోదా గురించి మాట్లాడతామని చెప్పారు. ప్రత్యేక హోదా గురించి ఒక్కటి కూడా కొత్త విషయం ఈ శాసనసభలో ప్రతిపక్ష నాయకులు చెప్పారా అని అడుగుతున్నాను. రోజూ పేపరులో వచ్చినవి, రోజూ పేపరులో చదివినవి చెప్పారు తప్ప ఒక్క కొత్త విషయం కూడా చెప్పలేదు.

దయవుంచి ప్రతిపక్ష సభ్యులు కూడా మాట్లాడండి. అధ్యక్షా, మీరు వాళ్లకు సమయమివ్వండి. ఎంతసేపు మాట్లాడినా మేము ఓపికగా కూర్చుని సమాధానం చెబుతాం. అదే విధంగా బిజెపి వాళ్లు మాట్లాడినా, మేము మాట్లాడినా ఏ సభ్యుడు మాట్లాడినా సహకరించమని వాళ్లను కోరుతున్నాం. ఈరోజు ప్రతిపక్ష నాయకుడు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అది

మంచి పద్ధతి కాదు. ఓటుకు నోటు అంటున్నారు. ఇదొక గూడుపుఠాణి. గతంలో కూడా చెప్పాను. టిఆర్ఎస్ పార్టీతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలిసి మీ లెటర్ మీద..... నేను సాక్ష్యాధారాలు కూడా చూపిస్తాను. మీరు ఇచ్చిన ఉత్తరం వలన కెసిఆర్ గారూ స్టీఫెన్‌సన్‌కి ఎంఎల్‌సీ పదవి ఇచ్చారు. 21వతేదీ మేనెలలో ఏదైతే గ్రాండ్ హోటల్ ఉందో అక్కడ నువ్వు, హరీష్‌రావు, స్టీఫెన్ రవీంద్ర ముగ్గురూ సమావేశమై..... ఆధారాలు నా దగ్గరున్నాయి. ఈ ముగ్గురూ సమావేశమై లేనిపోని విషయాలు, ముఖ్యమంత్రి గారికి సంబంధం లేని విషయాలు, గూడుపుఠాణి చేసి... ఓటుకు నోటు అంటున్నారు. మాకు ఆ అవసరం లేదు. ఈరోజు తెలంగాణలో కూడా 70 మంది ఎంఎల్ఏలు ఉంటే మాకు ఒక ఎంఎల్‌సీ కూడా రాలేదు. ఈ మహానుభావుడు(వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైపు చూస్తూ)..... ఇద్దరు ఎంఎల్ఏలు వైఎస్ఆర్ పార్టీకి చెందిన వాళ్లు టిఆర్ఎస్‌లోకి చేరితే ఇద్దరు వెళ్లారు కాబట్టి బోనస్‌గా ఇంకొక ఎంఎల్ఏని అమ్ముకున్న ఈ నాయకుడు మనకు ప్రతిపక్ష నాయకుడు అయితే మేము భరించాలా? మీరొక్కసారి ఆలోచించండి. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన పౌరుడు ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల గురించి మాట్లాడతాడు. ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం పనిచేస్తాడు. కానీ రాజకీయ స్వార్ధంతో చంద్రబాబునాయుడు గారిని దెబ్బతీయాలని అనునిత్యం ఒకే ఒక ప్రశ్న అడుగుతున్నారు. నెత్తీ నోరూ కొట్టుకుని మాట్లాడుతున్నారు. (వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుద్దేశించి) 14 మాసాలైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎన్నో అవమానాలకు గురి చేసింది. నిన్న గాక మొన్న 1600 మంది విద్యుత్ కార్మికులకు నిట్ట నిలువునా ఉద్యోగం లేకుండా పంపిస్తే ప్రతిపక్ష నాయకుడిగా ఒక్క మాటైనా నువ్వు మాట్లాడావా అని ఈ సభలో అడుగుతున్నాను. కావాలని రాజకీయ స్వార్ధంతో నువ్వు ఎన్ని చేసినా సరే మేమంతా నీతి, నిజాయితీతో బ్రతుకుతున్నాం. 14 మాసాలైంది. ఎస్....ఎస్.... నీతి, నిజాయితీతో బ్రతుకుతున్నాం. నీ దిక్కున్న దగ్గర నువ్వు చెప్పుకో. ఎప్పుడూ కూడా ఒక విధానంతో బ్రతుకుతూ రాష్ట్ర ప్రయోజనాల గురించి మేము పనిచేస్తుంటే నువ్వు కావాలని స్వార్ధంతో ఈ రకంగా మాట్లాడటం మంచి విధానం కాదని ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకునికి తెలియచేస్తూ ఎవరైనా సరే ఎన్ని విషయాలైనా మాట్లాడండి. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం జరగడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల గురించి మాట్లాడాలే తప్ప ఈరోజు మీ రాజకీయం గురించి, మీ స్వార్ధం గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేయడం మంచిది కాదని ప్రతిపక్ష పార్టీకి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Jagan Mohan Reddy garu, please conclude.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎవరు టాపిక్‌లో ఉన్నారు, ఎవరు టాపిక్‌లో లేరనే సంగతి ప్రజలంతా చూస్తున్నారు. అందరూ చూశారు. ఏ రకంగా ఒక్కర్ని చేసి ఇంత మంది (అధికార పక్ష సభ్యుల నుద్దేశించి)..... ఆయన మాట్లాడతారు, ఆయన మాట్లాడతారు, ఆయన మాట్లాడతారు. ఏ మాదిరిగా మీరు తిట్టిస్తున్నారనేది ప్రజలందరూ చూస్తున్నారు. మీరు ఇన్ని తిట్లు తిడుతున్నా కూడా టాపిక్‌లో ఉండి ప్రయాణం చేస్తున్నదెవరో అందరికీ తెలుసు.

MR.SPEAKER: Jagan Mohan Reddy garu.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు వేలు చూపిస్తూ సీరియస్‌గా వార్నింగ్..... (మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Please listen. మీరు స్పీకర్ పైన, స్పీకర్ స్థానం పైన ఆరోపణలు చేసే సాహసం చేయవద్దు. I am impartial. I know my duty. I know my responsibility. Please try to understand your responsibilities and your duties. Making unnecessary allegations is not good for you.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎంత గొప్పగా తిట్టారో బాగా అర్థమైంది. ఎంత తిట్టినప్పటికీ సబ్జెక్టులో ఎవరున్నారనే విషయం ప్రజలందరూ చూస్తున్నారు. అందరికీ అర్థమైంది. ఏ రకంగా అబద్ధాలు చెబుతూ అచ్చన్నాయుడు ఏమన్నారు..... టిఆర్ఎస్‌కి నేను లేఖ ఇచ్చానా? అదేదో హోటల్ పేరు చెప్పారు. ఏమి హోటల్ అది? ఏదో హోటల్ పేరు చెప్పారు. నేను కెసిఆర్‌కి లెటర్ ఇస్తే ఆ లెటర్ నీకు ఎట్లా వచ్చింది?(శ్రీ కె.అచ్చన్నాయుడు వైపు చూస్తూ) అంటే కేసిఆర్ మీకు ఇచ్చారా? ఇవాళ నేను చెబుతున్నాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. నేను గనుక లెటర్ ఇచ్చినందువలన..... స్టీఫెన్‌సన్ ఎవరు? ఆ స్టీఫెన్‌సన్ ఎవరో నాకు తెలియదు. నువ్వు చెప్పే అబద్ధాల గురించి నేను చెబుతున్నాను. ఛాలెంజ్ చేస్తున్నాను. దమ్ము, ధైర్యం ఉంటే నేను లెటర్ ఇస్తే స్టీఫెన్‌సన్ ఎవరో నాకు తెలియని వ్యక్తికి ఎంఎల్‌సీ ఇచ్చారంటున్నావు. నేను లెటర్ ఇస్తే ఇచ్చారంటున్నావు. నువ్వు చెప్పే హోటల్ పేరు కూడా నాకు తెలియదు. ఆ హోటల్‌లో నేను ఎవర్నో కలిశానని చెబుతున్నావు. నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. నీకు దమ్ము, ధైర్యం ఉంటే నువ్వు రుజువు చేయి, నేను రాజీనామా చేస్తాను(శ్రీ కె.అచ్చన్నాయుడు వైపు చూస్తూ). లేదంటే చంద్రబాబు నాయుడు గారు రాజీనామా చేస్తారా అని సవాల్ విసురుతున్నాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఛాలెంజ్(అధికార పక్ష సభ్యులనుద్దేశించి).... ఛాలెంజ్..... ఛాలెంజ్..... చంద్రబాబు నాయుడు గారికి, నాకూ ఛాలెంజ్.

23/1-20 PM

శ్రీ కె.అచ్చెన్నాయుడు ः అధ్యక్షా స్టీఫెన్‌సన్‌కి ఎమ్మెల్సీ రావడానికి ఎవరు కారణం? జగన్మోహన్‌రెడ్డి, అందుకు సంబంధించిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయి, నేను చూపిస్తాను. ఆయన వారికి దగ్గర బందువు కూడా. జరిగిన పరిణామాలన్నీ కూడా నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. వైఎస్ఆర్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ కలిసి ఈ డ్రామా అంతా ఆడారు. ఆధారాలతో సహా చెబుతాను, ఆధారాలన్నీ ఉన్నాయి. నీకు లేఖ ఎలా వచ్చిందంటే ఎలా వచ్చిందో నేను చూపిస్తాను. ఆధారాలను నేను చూపిస్తాను. ఆధారాలు లేకుండా నేను మాట్లాడను.

ఆధారాలతోనే మాట్లాడుతున్నాను. ఆధారాలన్నీ చూపిస్తాను. నీవు ఏ రకంగా గూడుపుఠాణి చేశావో, నీవు ఎన్నైనా చెయ్ నీకొక సలహానిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో నీవు ఎన్నైనా రాజకీయాలు చెయ్, కానీ ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను దెబ్బతీయడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రజల యొక్క మనోభావాలను దెబ్బతీయడానికి నీవు రాజకీయంగా టిఆర్ఎస్‌తో కలిసి పని చేయడమనేది ఇంత కంటే దారుణం మరొకటి లేదు. దీనిని నీవు గమనించాలి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, నేను ఎవరినైనా ఎమ్మెల్సీని చేయాలన్నా, ఎంపిగా రాజ్యసభకు పంపించాలన్నా నా దగ్గర ఇంత మంది శాసనసభ్యులు ఉన్నారు. నేను కోరుకున్న వ్యక్తిని ఎమ్మెల్సీగా గానీ రాజ్యసభ మెంబర్‌గా గానీ పంపించగలను. నేను ఎవరి దగ్గరకోపోయి ఎవరినో బ్రతిమలాడి ఎవర్నో చేయడానికి ఎవరి దగ్గరకో పోవాల్సిన అవసరం నాకు అంతకన్నా లేదు. వాడెవడో తెలియని వ్యక్తి ఆ మనిషి ఎవరో నాకు తెలియదు. ఇంకా నయం రెవంత్‌రెడ్డిని కూడా నేనే పంపించాను, రేవంత్‌రెడ్డికి కూడా నేనే డబ్బులు ఇచ్చాను, ఆ వీడియో టేపుల్లో మాట్లాడింది కూడా నేనే, ఆ ఆడియో టేపుల్లో మాట్లాడింది కూడా నేనే, ఆ లంచం ఇవ్వడానికి ప్రయత్నం చేసింది నేనే అని నా మీద మళ్లా చెప్పలేదు. అందుకైనా నిజంగా సంతోషం. ఎనిమిది మంది ఎమ్మెల్యేలను కొనడానికి బ్లాక్ మనీ రూ.150 కోట్లను పెట్టడానికి సిద్ధపడ్డారు. 22 సార్లు ఛార్జ్‌షీట్లో పేరు రాసారు. ఫోరెన్సిక్ రిపోర్టులు ఉన్నాయి. అవి కూడా ఛార్జ్‌షీట్‌లో ఉన్నాయి గమనించుకోండి. అయినా కూడా ఈ టాపిక్ ఎందుకు వస్తుందంటే, ఇవన్నీ ఉన్నాయి కాబట్టే కేసుల నుంచి తప్పించుకునే దాని కోసమే, ఇవాళ ప్రత్యేక హోదాను పణంగా పెట్టి మోదీ గారి ముందు సాష్టాంగపడ్డారు ఇదే చంద్రబాబు నాయుడు గారని చెప్పడానికి ఈ టాపిక్‌ను తీసుకొచ్చాను.

(అంతరాయం)

అయ్యా ఇక్కడ ఒకటి చెప్పాలి. ఆరోజు నా మీద కూడా కేసులు పెట్టారు. ఆరోజు ఇదే చంద్రబాబు నాయుడు గారు కాంగ్రెస్ పార్టీ ఇద్దరూ కలిసి నా మీద కూడా కేసులు పెట్టారు. నా మీద కేసులు పెట్టినప్పుడు కూడా.. (మైక్ కట్ అయ్యింది)

(ఈ దశలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్ : లీడర్ ఆఫ్ ది హౌస్..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నిండా మునిగినోడికి చలే లేదు. ఒళ్లంతా బురద పూసుకున్నోడికి ఏ బాధ లేదు. ఇంకొకరికి కూడా బురద పూయడానికి ప్రయత్నం

చేస్తారు. ఆ ప్రయత్నంలో ఆ వ్యక్తి ఉన్నాడు. నేను 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు అపోజిషన్ లీడర్‌గా వీళ్ల నాన్నతో కూడా నేను రాజకీయం చేశాను. నాకు సభ్యత ఉంది. ఇప్పుడు అచ్చెన్నాయుడు మాట్లాడితే ఆయన (శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి) సవాలును నాకు ఒదిలిపెడతాడు. అంటే ఒక వ్యక్తి ఏ విధంగా అయినా మాట్లాడగలడన్న దానికి ఆయన ఒక ఉదాహరణ అని చెప్పొచ్చు. ఆయనకు ఒక మానసిక వ్యాధి ఉంది. చంద్రబాబు నాయుడు గారితో equate చేసుకుంటే ఈయన పెద్ద మహా నాయకుడు అయిపోతాడని కలలు కంటున్నాడు. పాపం ఎక్కడ చూసినా కలలు కనే ఈ విధంగా చేస్తున్నాడు. నేను ఈరోజు కాదు, 35 సంవత్సరాలుగా 1978 నుంచి యాక్టీవ్ పోలిటిక్స్‌లో ఉన్నాను. ఉంటే నా మీద చాలా ఆరోపణలు పెట్టారు. ఈయన, వారి తల్లి కూడా నా మీద ఆరోపణలు పెట్టి ఫైట్ చేశారు. సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. ఏమి చేశారు? ఏమి చేయలేకపోయారు. ఎందుకు చేయలేకపోయారంటే, అది నా నీతి నా నిజయితీ. అందుకే ఎవ్వరూ ఏమి చేయలేకపోయారు.

ఎలక్షన్ల విషయానికొస్తే అధ్యక్షా, 20 మంది ఎమ్మెల్యేలు మాకు ఉన్నారు. మాకు కావాల్సింది 17 మంది ఎమ్మెల్యేలు, మా ఎమ్మెల్యేలను టిఆర్ఎస్ వాళ్లు తీసుకున్నారు. ఇప్పుడు కూడా ఒక ఎమ్మెల్యేని తీసుకొని మంత్రి పదవి ఇస్తే అతడు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేయలేదు. ఇది ప్రలోభపెట్టడం కదూ? మీకు అవి కనబడవు. అదే మాదిరిగా మీ ఎమ్మెల్యేలను ఇద్దరిని తీసుకున్నారు. మన ఎమ్మెల్యేలను ఇద్దరిని తీసుకున్నారని మీకు సిగ్గు అనిపించడం లేదు. మూడవ ఎమ్మెల్యేని మీరు ఎట్లా పంపించారు, ఎందుకు పంపించారు, అంటే ఇది లాలూచీ కాదా? ఇది లాలూచీ పోలిటిక్స్ కాదా అని అడుగుతున్నాను. రెండోది మేము చాలా సార్లు చెప్పాం. మాకెవరికీ ఫోన్లు చేయాల్సిన అవసరం లేదు. వాళ్లు కావాలని ఏదైతే పెట్టారో ఆ విషయం కూడా చాలా స్పష్టంగా deny చేశాం. చాలా స్పష్టంగా చెప్పాం. ఈరోజు హైదరాబాద్‌లో నేను ఉన్నానంటే ఒక ముఖ్యమంత్రిగా కామన్ క్యాపిటల్‌లో ఉన్నాను. ఈరోజు మనవాళ్లందరి ఫోన్లను ట్యాప్ చేస్తే నీకు ఆ విషయం కనబడలేదా? నీవు ఎప్పుడైనా మాట్లాడావా? అంటే ఇది లాలూచీ రాజకీయం కాదా? నువ్వు, అటు టిఆర్ఎస్ పార్టీ హాట్‌లైన్లో పెట్టుకొని 24 గంటలు కుట్రలు పన్నుతున్నారనడానికి దీనికంటే సాక్షాలు ఏమి కావాలి?

అందుకే అధ్యక్షా నేను ఒకటే చెబుతున్నాను. మీరు, టిఆర్ఎస్ పార్టీ కలిసినా నన్ను ఏమీ చేయలేరు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోండి. ప్రధానమంత్రి గారికి నేను భయపడుతున్నానని లేనిపోని అభూతకల్పనలు చేస్తారు. అంటే వీళ్ల ఉద్దేశం ఏదో ఒక విధంగా ప్రజల్లో ఒక సందేహాన్ని విష బీజాలను తేవాలనుకొంటున్నారు. ఒకటి గుర్తు పెట్టుకోండి, నాతో పెట్టుకున్న వాళ్లను చాలా మందిని చూశాను, కానీ నా నీతి నా నిజాయితీ వల్ల ఎవ్వరూ నన్ను ఏమీ చేయలేకపోయారు. రేపు కూడా అదే జరుగుతుంది ఆ విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెప్పాను. నా ప్రక్కన ధర్మం ఉంది. న్యాయం ఉంది, నీతి ఉంది. మీ మాదిరిగా తప్పుడు పనులు చేయను. నా జీవితంలో చేయను. టిఆర్ఎస్ ఒకటి రాస్తే ఆయన నీకు పంపిస్తే ఆ

కాపీ తీసుకొచ్చి బ్రహ్మాండంగా మాట్లాడుతున్నారు. ఇవన్నీ ఏవీ జరగవు జగన్మోహన్‌రెడ్డి గారూ, పగటి కలలు కనొద్దండీ. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోండి. ఈరోజు మా మెంబర్స్ మాట్లాడేది కూడా నేను చూశాను. ఇన్ని సార్లు చెప్పిన తర్వాత కనీసం కొంతైనా ఆలోచనా విధానంలో మార్పు ఉంటే ఆయన లైన్లోకి వచ్చి సబ్జెక్ట్ మాట్లాడాలి. ఈరోజు ఈ సబ్జెక్ట్ మొత్తం డీవియేట్ చేస్తూ మీ రాజకీయ ప్రయోజనాల కోసం, స్వప్రయోజనాల కోసం ఈ వేదికను ఉపయోగించుకుంటున్నావు. ఆ విషయం నువ్వు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. 20 మంది ఎమ్మెల్యేలు మాకు ఉంటే 17 కావాలి అయ్యా మాకు. అక్కడ తెలంగాణాలో మా ఎమ్మెల్సీని ఓడిపోయాం. మీ పార్టీ కూడా ఉంది. మీ పార్టీ వాళ్లందరూ అమ్ముడు పోయారు. మా పార్టీ వాళ్లను కొంత మందిని కొన్నా మిగిలిన వాళ్లం పోరాడుతున్నాం. అది మా నీతి నిజాయితీ ఇన్ తెలంగాణ ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

అందుకనే నేను చాలా స్పష్టంగా ఈరోజు ఏదైతే చెబుతున్నానో నేను చాలా సార్లు deny చేశాను. మళ్లీ ఈ హౌస్ ద్వారా చెబుతున్నాను. నేను ఎవ్వరికీ భయపడాల్సిన అవసరం లేదు. ఏ తప్పు చేయలేదు చేయను కూడా. ఆ విషయం వీళ్లు గుర్తు పెట్టుకోవాల్సిందిగా కోరుతున్నాను. తెలంగాణాలో మీరు చూస్తే ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పైన తప్పుడు కేసు పెడితే మీరు స్పందించాల్సింది పోయి, మీరూ వాళ్లతో కలిసి లాలూచీ పడ్డారంటే సెక్షన్-8 ఏమైయిందయ్యా? రేపు నిన్ను, మీ ఎమ్మెల్యేల పైన ఏదైనా యాక్షన్ తీసుకుంటే నేను ప్రొటెక్షన్ ఇస్తా, అది సెక్షన్ 8 ప్రకారం కామన్ క్యాపిటల్‌లో ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. మన అసెంబ్లీలో ఉన్న లాబీల పైన మీకు (గౌరవ సభాపతి) అధికారం ఉంది. మొన్న ఏమి జరిగింది? మన ఎమ్మెల్యే క్వార్టర్లలోకి తెలంగాణా పోలీసులు వస్తే దానిని మనం నిరసించే పరిస్థితికి వచ్చాం. మనం హుందాగా బ్రతకాలి, మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలి. ఆత్మగౌరవాన్ని కాపాడుకోకుండా, వేరే వాళ్లైతే మా లాంటి వాళ్లు మీ మాదిరిగా అన్ని తప్పులు చేసుంటే ఇక్కడకు వచ్చే వాళ్లు కాదు మాట్లాడే వాళ్లు కాదు. పూర్తిగా బురదలో మునిగిపోయారు కాబట్టి అందరి మీద బురద చల్లాలని చూస్తున్నారు. మీ బురద మాకంటదు. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాల్సిందిగా మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి ఇప్పటికైనా సరే హుందాతనంగా సబ్జెక్ట్‌లోకి రండి సబ్జెక్ట్ మీద మాట్లాడకుండా మీ ఇష్ట ప్రకారం మాట్లాడితే మీకు అది హుందాగా ఉండదు. ఎందుకంటే నాకు బాధ్యత గుర్తొస్తావుంది. అందుకే నన్ను నేను కంట్రోల్ చేసుకుంటున్నాను తప్ప ఇంకొకటి కాదు. ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాల్సిందిగా మరొక్కసారి కోరుతూ, ఇప్పటికైనాసరే ఈ హౌస్‌ను హుందాగా నడిపించడానికి సహకరించండి. మీరు కూడా అధ్యక్షా, పదే పదే వ్యక్తిగత విమర్శలు చేస్తే మైక్ ఇవ్వాల్సిన అవసరం లేదు, నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. సబ్జెక్టును డీవియేట్ అయితే మీరు కంట్రోల్ చేయండి. ఏ సభ్యుడైనా కావచ్చు సబ్జెక్టు డీవియేట్ అయితే మీరు కంట్రోల్ చేసి సబ్జెక్ట్ మీద మాట్లాడమనండి. అదొక పద్ధతిగా ఉంటుంది. అప్పుడే సజావుగా చర్చలు జరుగుతాయి. అందుకు అవసరమైన చర్యలను తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

24/1-30 PM

MR SPEAKER: Please, conclude in five minutes. Jagan Mohan Reddy garu, please conclude in five minutes.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు కళ్లు పెద్దవిగా చేస్తూ, వేళ్లు తిప్పి చూపిస్తూ, బెదిరిస్తూ మాట్లాడుతున్నారు. నిజంగానే చంద్రబాబు నాయుడు గారిని చూసి అందరు కూడా భయపడుతున్నారు.

నిజంగానే మేమంతా కూడా భయపడుతున్నాం. పెద్ద, పెద్దగా కళ్లు చూపిస్తూ, వేళ్లు తిప్పుతూ, బెదిరిస్తూ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నారు. నిజంగానే ఏమైనా చేస్తాడేమోనని మేమంతా భయపడుతున్నాం. మాకు మీ ప్రొటక్షన్ కూడా కావాలి.

అధ్యక్షా, నిజంగానే చంద్రబాబునాయుడు గారు అంత పౌరుషంగా మాట్లాడుతున్నారు. కానీ, నేను ఒకటి అడుగుతున్నాను. ఇవాళ్టికి ముఖ్యమంత్రిగా మీరు పదవీ బాధ్యతలు స్వీకరించి పదిహేను మాసాలైంది. నేను ఒకటే మిమ్మల్నందరిని కూడా అడుగుతున్నాను. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గారిని ఒక టే నేను అడుగుతున్నాను. ప్రత్యేక హోదా రాష్ట్రానికి మీరు తెస్తారా? తేలేరా? కేంద్రానికి మీరేదైనా డెడ్‌లైన్ ఇవ్వగలరా? రెండు వారాల్లో పనిచేయలేకపోతే, లేదా నెల రోజుల లోపల ఆ పని చేయలేకపోతే మేం కేంద్రంలో మా మంత్రులను ఉపసంహరించుకుంటామనే డెడ్‌లైన్‌ను చంద్రబాబునాయుడు గారు ఇవ్వగలరా అని నేను వారిని అడుగుతున్నాను. మరి ఇవ్వలేనప్పుడు, పదిహేను నెలల తరువాత నేను ఈ మాటలను మాట్లాడుతున్నాను. అధికారం చేపట్టి పదిహేను మాసాలైంది. ఆ ఊసే లేదు. ప్రత్యేక హోదా ఇస్తామని పార్లమెంట్‌లో ఆనాడు అటు అధికారపక్ష సభ్యులు, ఇటు ప్రతిపక్షసభ్యులు అందరూ కలిసి మాట ఇచ్చి, హామీ ఇచ్చి రాష్ట్రాన్ని విడగొట్టిన తరువాత ఇవాళ్టి వరకు ప్రత్యేక హోదా ఇవ్వనటువంటి తరుణంలో, ఇవ్వని పరిస్థితుల మధ్య నేను ఇవాళ మిమ్మల్ని అడుగుతున్నాను. ఇంత పౌరుషంగా మాట్లాడుతున్నావు. మరి నెలలోపల రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపోతే, కేంద్రంలోని మీ పార్టీకి చెందిన మంత్రులను ఉపసంహరించుకుంటామని చెప్పే దమ్ము, ధైర్యం నీకుందా అని చంద్రబాబు నాయుడు గారిని నేను అడుగుతున్నాను. మరి ఎందుకయ్యా మాట్లాడతావు, ఊరికె?

(ఆ దశలో అధికారపక్ష సభ్యుల చేత సభకు అంతరాయం)

అధ్యక్షా, చనిపోయిన వాళ్ల గురించి చంద్రబాబునాయుడు గారు ప్రేమ చూపించారు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు ఒక నిమిషం కూర్చోండి. విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడండి.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు ఆవేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారిని ఏకవచనంతో మాట్లాడటం సభ్యత కాదు. చాలా అసందర్భంగా ఇటువంటి మాటలు ఏకవచనంతో మాట్లాడటం కూడా కరెక్టు కాదు. గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు నిన్న సభలో జగన్మోహన్‌రెడ్డి గారిని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు "మూర్ఖుడు" అని వారు సంబోధిస్తే ఆ మాటను సవరించుకోవల్సిందిగా తమరు వారికి చెప్పడం జరిగింది. అట్లాగే జగన్మోహన్‌రెడ్డి గారు సభ్యతను దాటి మాట్లాడితే చెప్పవల్సిన బాధ్యత కూడా తమరి పైన ఉంది. దయచేసి నన్ను అపార్థం చేసుకోకండి. ఎందుకంటే, నేను కూడా సభలో ఒక సభ్యుడిని మాత్రమే. తమరు చెబితేనైనా వారు వింటారేమోననే ఉద్దేశంతో ఈ సందర్భంగా తమరికి ఒకసారి నేను గుర్తుచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడండి.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, చనిపోయిన వాళ్ల మీద ప్రేమ చూపిస్తూ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు. నిజంగానే చనిపోయిన వాళ్లకు నివాళులర్పించే తీర్మానం సభలో మొట్టమొదటిదని నేను అనుకుంటున్నాను. కానీ, కనీసం చనిపోయిన వాళ్ల పేర్లు కూడా తీర్మానం సందర్భంగా సభలో చదవకుండా, తీర్మానం ఇచ్చిన పరిస్థితి బహుశా ఎప్పుడు జరగలేదేమో?

అధ్యక్షా, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం తిరుపతి పట్టణానికి చెందిన శ్రీ బాలమునికోటి అనే యువకుడు చనిపోయాడు, నెల్లూరులో లక్ష్మయ్య అనే వ్యక్తి చనిపోయాడు. గుడివాడలో ఉదయభాను అనే వ్యక్తి చనిపోయాడు. కర్నూలులో గుండెపోటుతో లోకేష్ అనే యువకుడు చనిపోయాడు. విశాఖపట్టణంలో గుండెపోటుతో చంద్రశేఖర్ అనే వ్యక్తి చనిపోయాడు.

అధ్యక్షా, ఈ విధంగా చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తామని ఈ ప్రభుత్వం చెప్పింది. తిరుపతిలో చనిపోయిన బాలమునికోటి కుటుంబానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ, ఇంతవరకు ఏమి ఇవ్వలేదు. ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇస్తామని ఇవ్వడం జరుగుతుందని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు. నెల్లూరులో చనిపోయిన లక్ష్మయ్య కుటుంబానికి కూడా ఇంతవరకు దమ్మిడి ఇవ్వలేదు. అక్కడ చనిపోయిన లక్ష్మయ్య శవాన్ని కాల్చేందుకు గాను జిల్లా కలెక్టర్ పది వేల రూపాయలను మాత్రమే ఇచ్చాడు. ఇంతవరకు లక్ష్మయ్య కుటుంబానికి ప్రభుత్వం నుంచి

దమ్మిడి రూపాయి కూడా ఆర్థిక సహాయం అందలేదు. గుడివాడలో చనిపోయిన ఉదయభాను కుటుంబానికి ప్రభుత్వం దమ్మిడి సహాయం చేయలేదు. అదే విధంగా చనిపోయిన లోకేష్, చంద్రశేఖర్ కుటుంబానికి గానీ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం ఇంతవరకు అందలేదు. చనిపోవడానికి ప్రయత్నం చేసిన కృష్ణా జిల్లాకు చెందిన సుబ్బారావు, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన దుర్గాప్రసాద్, చిత్తూరు జిల్లాకు చెందిన శివకుమార్, విశాఖపట్టణం జిల్లాకు చెందిన దేవుడు నాయుడు వంటి వారి త్యాగాలను గుర్తించే కార్యక్రమాన్ని కూడా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఇంతవరకు చేయలేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఇంతవరకు ప్రభుత్వం దమ్మిడి సహాయాన్ని చేయలేదు. మళ్లీ వీళ్లే ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్నారు.

MR SPEAKER: No..... Jagan Mohan Reddy garu, you are deviating the subject.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, నేను ప్రత్యేక హోదా గురించి రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన వాళ్ల గురించి మాట్లాడుతున్నాను. ఇవాళ వాళ్లు చనిపోయారంటే, అందుకు కారణమేమిటి? రకరకాలుగా confusing statements. దిల్లీకి చంద్రబాబు నాయుడు గారు పోతే ఒక మాట ఒక మాదిరిగా మాట్లాడతారు. మళ్లీ అదే చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్‌కు తిరిగొచ్చి ఇంకో మాదిరిగా మాట్లాడతారు. దిల్లీలో ఇంకో మంత్రి ఇంకో మాదిరిగా మాట్లాడతారు. హైదరాబాద్‌లో ఇంకో మంత్రి ఇంకో మాదిరిగా మాట్లాడతారు. రకరకాలుగా confusing statements మీరు ఇవ్వడం వల్లే ఇవాళ ఆ పిల్లలు, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ఆ యువకులు, ఉద్యోగాలు తమ పిల్లలకు రావేమోనని కలత చెంది తండ్రులు చనిపోయే పరిస్థితికి ఈనాడు వచ్చిందంటే అందుకు కారణం మీరిచ్చే confusing statements మాత్రమే.

అధ్యక్షా, దిల్లీలో చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ "ప్రత్యేక హోదా అనేది సంజీవిని కాదు" అని స్టేట్‌మెంట్ ఇస్తాడు. మళ్లీ దిల్లీలోనే చంద్రబాబు నాయుడు గారు అంటాడు. "ప్రత్యేక హోదా ఇవ్వలేమని కేంద్ర ప్రభుత్వం చెప్పింది, 14వ ఆర్థిక సంఘాన్ని సాకుగా కేంద్ర ప్రభుత్వం చూపిస్తోంది, హోదాకు మించిన లబ్ధి రాష్ట్రానికి కల్పిస్తామని అంటున్నారు, ఇంక బాధేముంది, నేను ఎలా కాదనగలను, హోదాతో స్పెషల్ ఇంటెన్సివ్స్ ఎక్కడున్నాయ్, వాటితో ఏమి లాభం" అంటారు. అన్ని మాటలను చంద్రబాబు నాయుడు గారే మాట్లాడారు. కానీ, వారు మాట్లాడేది ఎలా ఉందంటే, "కోడలు మగబిడ్డను కంటానంటే, అత్త వద్దంటుందా" అంటూ చంద్రబాబు నాయుడు గారు అంటాడు. ఇవన్ని కూడా confusing statements కాకుంటే ఇంకేమిటి? ఇటువంటి confusing statements ఇస్తే, నిజంగానే చదవుకుని, ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువకులు చనిపోక ఇంకేమి

చేస్తారు? ఇటువంటి confusing statements కారణంగానే నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడుతోంది.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు దిల్లీ నుంచి విజయవాడకు తిరిగి వచ్చిన తరువత మళ్లీ వేరొక రకంగా మాట్లాడతారు. "ప్రత్యేక హోదాలో కేంద్రం నుంచి సానుకూల సంకేతాలున్నాయి, పరిస్థితి వివరించా, కేంద్రం ఆలోచిస్తోంది, దీని గురించి నేనే కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాను, హోదా దక్కకపోతే ఎ.పి.కి నష్టమని వివరిస్తా" ఈ విధంగా రక రకాలుగా confusing statements మీరివ్వడం వల్ల ఇవాళ రాష్ట్రంలో నిరుద్యోగ యువత చనిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఆ పిల్లల తండ్రులు తమ పిల్లలకు ఉద్యోగాలు రావేమోనని కలత చెంది బాధపడి చనిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి.

అధ్యక్షా, రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేక హోదా కల్పిస్తే అక్కడి నుంచి మనకు వచ్చే Incentives, Excise Duty exemptions, Income Tax Duty exemptions వంటి వాటి వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయి, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయి. లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు వస్తాయి. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి జిల్లా ఒక హైదరాబాద్ అవుతుందనే విషయాన్ని మరచిపోవద్దని నేను మీ ద్వారా ఇక్కడ చెబుతున్నాను. అటువంటిది ఇవాళ ఈ ప్రభుత్వం అవలంబిస్తోన్న విధానమేమిటి? కేవలం మీరు ఇవాళ చేస్తున్నది ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమం. ప్రజలను మభ్యపెడుతూ, మళ్లీ ఇవాళ ఏదేదో మాట్లాడతారు. వార్నింగ్‌లు ఇచ్చేది వాళ్లు. పెద్ద, పెద్దగా కళ్లు చేసేది వాళ్లు. చేతులెత్తేది వాళ్లు. చేతులు, వేళ్లు చూపించేది వాళ్లే. మళ్లీ మేం తప్పులు చేసినట్టుగా, మేం మాట్లాడినట్టుగా, మేం అసభ్యంగా మాట్లాడినట్టుగా చెబుతారు. అసభ్యంగా ఎవరు మాట్లాడారు? కళ్లు ఎవరు పెద్దగా చేశారు? చేతి వేలిని ఎవరు ఊపుతూ చూపించారు? ఇవాళ అన్నింటిని టి.వి.ల్లో ప్రజలందరూ చూస్తున్నారు.

MR SPEAKER: Please go into the subject.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, నేను సబ్జక్ట్ గురించే మాట్లాడుతున్నాను. సబ్జక్ట్‌పరంగా నేను ఎంత సేపు మాట్లాడాను, వారు ఎంత సేపు మాట్లాడారనే విషయాన్ని తెలుసుకోవడానికి ఒకసారి రికార్డును తిరిగేద్దాం. అన్ని ఇంటర్వ్యూస్‌ను తీసివేయండి. రికార్డ్‌ను తిరిగేయండి. సబ్జక్ట్‌లో ఆయన ఎంత సేపు ఉన్నాడో, నేను ఎంత సేపు ఉన్నానో తెలిసిపోతుంది. కాబట్టి రికార్డును తిరిగేద్దాం. ఎవరు ఏ రకంగా మాట్లాడారో కూడా చూద్దాం.

MR SPEAKER: Jagan Mohan Reddy garu, I only advise you, not to repeat the things.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, నేను ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. ఇప్పటికైనా కళ్లు తెరవండి. ప్రత్యేక హోదా పైన తీర్మానమన్నది మనం ఇక్కడ

నుంచి సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి చేసి పంపిస్తే, ఆ తీర్మానానికి బలం రావాలనుకుంటే, టైమ్ బౌండ్‌గా మీరు కేంద్రానికి వార్నింగ్ ఇచ్చి, నెల వ్యవధి లోపల ప్రత్యేక హోదాకు సంబంధించిన అంశంపైన నిర్ణయం తీసుకోకపోతే, ప్రత్యేక హోదాను రాష్ట్రానికి కల్పించకపోతే మా మంత్రులను కేంద్ర ప్రభుత్వం నుంచి మేం ఉపసంహరించుకుంటామని మీరు గట్టిగా కేంద్ర ప్రభుత్వానికి చెప్పకపోతే వత్తిడి రాదనే సంగతి మాత్రం మరచిపోవద్దని గట్టిగా నేను చెబుతున్నాను.

MR SPEAKER: O.K. Jagan Mohan Reddy garu.. Please conclude.....

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, ప్రసంగాన్ని ముగిస్తాను. నేను ఈ సభ ద్వారా రాష్ట్రంలోని యావత్ యువతకు కూడా ఒక విషయాన్ని చెప్పదలిచాను. యువతకు చెప్పదలచుకున్నదంతా కూడా ఒక టే. "చనిపోవడం వల్ల ఎవరు కూడా సాధించేదేమి లేదు. బతికుందాం, కలిసికట్టుగా ఉందాం, పోరాడైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదాను సాధిద్దాం" గట్టిగా మీ ద్వారా నేను రాష్ట్రంలోని యువతకు మెసేజ్ పంపిస్తున్నాను. థ్యాంక్యు సార్.

మిస్టర్ స్పీకర్: కూన రవికుమార్ గారు. Only five minutes. Please, be brief.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజానీకానికి ఉన్నటువంటి సమస్య ప్రత్యేక హోదా అంశం. ఈ రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్రంలో ఉపాధి లభించాలి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కావాలని ఈనాడు ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజానీకం కోరుకుంటోంది. అవన్ని కూడా ఈ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ వస్తే తప్ప అభివృద్ధి జరగదనేటటువంటి భావనలో ప్రజలు ఉన్నటువంటి ఈ పరిస్థితుల్లో ఆనాడు రాష్ట్ర విభజనకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలాగైతే ఆనాడు తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజానీకం ఆ ప్రాంత సెంటిమెంట్‌తో ఎలాగైతే కూడుకున్నదో, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి నెలకొని ఉంది. ఆనాడు ఏదైతే విభజన నేపథ్యంలో ఆనాటి ప్రధాన మంత్రి గారు పార్లమెంట్‌లో చేసినటువంటి ప్రకటన, ఆ తరువాత క్యాబినెట్ తీసుకున్నటువంటి నిర్ణయం, దాని అమలు కోసం కూడా ఈ రాష్ట్ర ప్రజానీకం ఒక సెంటిమెంట్‌తో కూడుగట్టుకున్నదని చెప్పక తప్పదు. అయితే, ఈరోజున ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ సభలో ప్రత్యేక హోదా అంశం పైన స్టేట్‌మెంట్ ఇచ్చి, చర్చకు ఆహ్వానిస్తే, దానిని ప్రతిపక్షనాయకుడు గారు రాజకీయానికి ప్రయత్నం చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. ఆయన గంటంపావు సమయం మాట్లాడారు. ఆ సమయంలో వారు మాట్లాడిన అంశాలనన్నింటిని నేను శ్రద్ధగా విన్నాను. కేవలం ఆయన మాట్లాడింది అటు, ఇటు తిరిగి పావు గంట సమాచారమే తప్పితే, మిగిలిందంతా కూడా రాజకీయ లబ్ధి కోసమే తప్ప ఆయన ఈనాడు రాష్ట్ర ప్రజల కోసం గానీ, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం గానీ, రాష్ట్రాభివృద్ధి కోసం చేసే సూచనలు గానీ వారి ప్రసంగంలో ఏ ఒకటి కూడా లేదు.

అయితే ప్రభుత్వం ఈరోజు ముందుకు వచ్చి ఈ సభలో స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చను ఆహ్వానిస్తే దానిని ప్రతిపక్ష నాయకులు రాజకీయం చేస్తున్నారు. వారు మాట్లాడిన 1.15నిమిషాలలో ఆయన సమాధానం మాత్రం 15 నిమిషాలు మాత్రమే. మిగిలిన సమయంలో రాజకీయం మాట్లాడారు. ఆయన (ప్రతిపక్ష నాయకులు) మాట్లాడింది రాజకీయ ప్రయోజనాలు తప్ప, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం కాని, రాష్ట్ర అభివృద్ధికోసం కాని చేసిన సూచనలు ఏమిలేవు. ఈనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, తెలుగుదేశం ప్రభుత్వం ఒక సమగ్ర అభివృద్ధి కోసం పోట్లాడుతుంటే, ఆయన (ప్రతిపక్ష నాయకులు) ఒంటెద్దు పోకడ పోతున్నారు. గత 15 నెలలుగా ఏమి చేశారని అడుగుతున్నారు. రాష్ట్ర విభజన తరువాత అనేక ఒడిదుడుకులు, ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆయన (ప్రతిపక్ష నాయకులు) మాట్లాడే సందర్భంలో మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎంతవరకు నెరవేర్చారని అడుగుతున్నారు. ఏ హామీలు నెరవేర్చలేదని వారిని అడుగుతున్నాను. నిన్నటి వరకు కలిసి ఉండి విడిపోయి మన ప్రక్కనున్న రాష్ట్రం ఎన్నో ఇబ్బందులు పెడుతుంది. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఈరోజు కేంద్రం నుండి ఏమి సాధించామంటే, భారతదేశంలోనే గత పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా కాలంలో వారి తండ్రిగారు (డా. వైఎస్. రాజశేఖరరెడ్డి) అయిదున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రి గానూ, తరువాత మరో ఇద్దరు ముఖ్యమంత్రులు పనిచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఈరాష్ట్రంలో అధికారంలోకి వచ్చే నాటికి 25 మిలియన్ యూనిట్స్ నష్టాల్లో ఉన్న విద్యుత్ రంగాన్ని ఈనాటికి నష్టాలు లేకుండా చేసి భారతదేశంలోనే 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుంది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. భారతదేశంలో మోదీ గారి సహకారంతో 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్న మొట్టమెదటి రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని తీసుకువచ్చిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిది, చంద్రబాబు నాయుడు గారిది కాదా అని అడుగుతున్నాను. మీ తండ్రిగారు (డా. వైఎస్. రాజశేఖరరెడ్డి) ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆ పది సంవత్సరాల కాలంలో విద్యుత్ కొరత కారణంగా ఎన్ని పరిశ్రమలు మూతపడ్డాయి? ఆకారణంగా ఎంతమంది కార్మికులు రోడ్డున పడ్డారు? 2004వ సంవత్సరానికి ముందు పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం పీపీఏలు ఎక్కువ చేశారని ఎన్నికల సమయంలో ప్రజలకుచెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత వాటినే మీరు కొనసాగించిన పరిస్థితి ఉంది. మీ నాయకుడు కొన్ని ప్రస్తావనలు చేసారు కాబట్టి వాస్తవాలు ఈసభ ద్వారా ప్రజలకు తెలియజేయాలి. వాస్తవాల్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఈ సభకు ఉంది. విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టును కేంద్రం తీసుకుంటుందని చెప్పారు. కాని ప్రాజెక్టు పనులు పూర్తిచేసుకొని లక్ష్యం నెరవేరాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు ఒక జీవనాడి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకొని లక్ష్యం నెరవేరాలంటే, పోలవరం ప్రాజెక్టు కింద ముంపు మండలాలు ఏవైతే ఉన్నాయో, ఆ ఏడు మండలాలను చట్టంలో పేర్కొనక పోయినా, ఇబ్బందులు పెట్టాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం ఆలోచించినా, చంద్రబాబునాయుడు గారు అప్పటికి ఇంకా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయక మునుపే ప్రధాని నరేంద్రమోదీ గారి వద్దకు వెళ్లి

మోదీ గారు ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణంలోనే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్పించి ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటం ద్వారా మన ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు చొరవ చూప లేదా? అని ప్రతిపక్ష నాయకులను అడుగుతున్నాను. ప్రధాని నరేంద్రమోదీ గారి సహకారం లేకుండానే ఇవన్నీ సాధించామా అని వారిని తమ ద్వారా అడుగుతున్నాను. ఈ విషయాలను గౌరవ ప్రతిపక్ష నాయకులు గమనించాలని తమ ద్వారా కోరుతున్నాను. అనేక అంశాలపై మాట్లాడారు. స్పెషల్ స్టేటస్ అంటే ఏమిటండీ? ఏ రాజ్యాంగంలో ఉందండి? రాజ్యాంగం ప్రకారం ప్లానింగ్ కమిషన్ అనేది లేదు. ఫైనాన్షియల్ కమిషన్ రాజ్యాంగం ప్రకారం ఏర్పడుతుంది. అలాగే ప్లానింగ్ కమిషన్ అనేది జీఓ ద్వారా, ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ఏర్పడిన సంస్థ అది. అటువంటి పరిస్థితుల్లో ఆనాటి కేంద్రప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపించిన సందర్భంలో అన్ని రాష్ట్రాలు సమగ్ర అభివృద్ధి లోకి రావాలని, 1968వ సంవత్సరంలో గాడ్గిల్ ఫార్ములాను తీసుకువచ్చారు.

(ఈ సందర్భంలో గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

స్పెషన్ స్టేటస్‌తో కొన్ని రాష్ట్రాలు, స్పెషల్ స్టేటస్ లేకుండా కొన్ని రాష్ట్రాలు ఉంటే ఏరకంగా నిధులు సమకూర్చాలి? కేంద్రప్రభుత్వం ఏరకంగా నిధులివ్వాలి? అని చాలా స్పష్టంగా పేర్కొన్న అంశాన్ని గుర్తుచేస్తున్నాను. దానిని కూడా అటుమార్చి, ఇటుమార్చి, చివరకు ఏమార్చడానికి గౌరవ ప్రతిపక్ష నాయకులు చాలా కష్టపడుతున్నారు. ఎంతటి దౌర్భాగ్యపరిస్థితి అంటే నిన్నటి సంతాపతీర్మానంలో కూడా రాజకీయ దురుద్దేశాలే. నేను కొత్తగా ఈ శాసనసభకు వచ్చాను. ఆరు నుండి ఏడుసార్లు ఈ సభకు ఎన్నికైన సభ్యులు కూడా సభలో ఉన్నారు. వారందరూ క్షోభ పడేవిధంగా రాజకీయాలు చేశారు. కాని ఇక్కడొక విషయం వారిని మెచ్చుకోవాలి ఏపీజే అబ్దుల్ కలాం గారి మరణంపై జరిగిన సంతాపంపై రాజకీయం చేయకుండా విడిచిపెట్టినందుకు ప్రతిపక్ష నాయకులకు ధనన్యవాదాలు చెప్పాలి. ప్రత్యేక హోదా కోసం ఆత్మ హత్యలు చేసుకున్న వారికి ఆత్మశాంతి కలిగించాలని కాని, వారి కుటుంబాలకు సానుభూతి తెలపాలని కాని ఆయన అడిగే పరిస్థితి కనిపించలేదు. ఆయనకు రాజకీయం కావాలి, వారికి రాజకీయ ప్రయోజనాలు, ప్రతి అంశంలోనూ, రాజకీయ కక్కుర్తే తప్ప రాష్ట్ర ప్రయోజనాలను ముందుకు తీసుకు పోయే పరిస్థితి కనిపించలేదు. ఈరోజు ఆయన స్పెషల్ స్టేటస్ గురించి మాట్లాడుతున్నారు. నేను వారిని సూటిగా ఒక ప్రశ్న అడుగదలచుకున్నాను. విభజన చట్టం చేసిన రోజున ఆయన పార్లమెంట్‌లో ఉన్నారు. ప్రస్తుతం ఈసభలో శాసనసభ్యులుగా ఉండి, ఆనాడు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న ఎం.వేణుగోపాలరెడ్డిగారిపై పార్లమెంట్‌లో దాడిచేసిన సందర్భంలో ఆయన నవ్వుతూ నిలుచున్నారు. ఆ విధంగా ఆయన ఫ్యాక్షన్ మనస్తత్వాన్ని బయట పెట్టారు తప్ప, వేణుగోపాల్‌రెడ్డిపై జరిగిన దాడిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు.

(ఈ సందర్భంలోప్రతిపక్ష సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు.)

ఆ మరునాడు అన్ని రాజకీయ పార్టీల సభ్యులు, ఈ రాష్ట్రం విడిపోతుంది తెలంగాణా పరిధిలోకి వెళ్లే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లేకుండా పోతుంది. ఈ హైదరాబాద్ ఆదాయం మొత్తం తెలంగాణా రాష్ట్రానికి పోతుంది కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే అని ఆనాటి ప్రతిపక్ష హోదాలో ఉన్న బీజేపీ, తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభలో నిలదీస్తే, ఈనాటి ప్రతిపక్ష నాయకులు ఆనాటి పార్లమెంట్ సభ్యులుగా పార్లమెంటులో ఒక్కరోజైనా మాట్లాడారా? ఈరోజు స్పెషల్ స్టేటస్‌పై మాట్లాడుతున్న వ్యక్తి ఆనాడు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ రావాలి, స్పెషల్ ఇన్‌సెంటీవ్స్ రావాలి, రాజధాని తెలంగాణా పరిధిలోకి వెళుతుంది హైదరాబాద్ ఆదాయం మొత్తం తెలంగాణాకు వెళుతుంది, అన్యాయానికి గురౌతుంది అని ఎక్కడైనా మాట్లాడారా సార్?

26/1-50

ఈరోజు ఇక్కడికి వచ్చి, ఈ స్పెషల్ స్టేటస్‌కు నేనే ఏదో పోరాడుతున్నాను, నేనే ఛాంపియన్‌ని అనే భావన కలిగించడానికి చేసేటువంటి ప్రయత్నం అధ్యక్షా ఇదంతా. ఈరోజు చాలా స్పష్టంగా చెప్తున్నాను. ఈ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ రావడానికి, స్పెషల్ స్టేటస్ తీసుకొచ్చే క్రమంలో చేసే ప్రయత్నంలో ఛాంపియన్‌గా చంద్రబాబునాయుడుగారే తప్ప, ఈ రాష్ట్రంలో ఇంకొకరు ఎవరూ కూడా నిలువలేరు, రారు కూడా, సరి రారు అని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. (అధికారపక్షం చప్పట్లు) (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఈరోజు వారన్నారు. స్పెషల్ స్టేటస్ వస్తే ఇండస్ట్రీ ఇన్సెంటివ్స్ అన్నీ వచ్చేస్తాయి అని చెబుతున్నారు. ఆయనను వాస్తవాలు చెప్పమనండి. వాస్తవాలు ఆయన నుండి రావు. రామకృష్ణారెడ్డిగారూ మీరు పెట్టిన ఇండస్ట్రీలకు సిక్కింలో వెళ్లి పెడితే ఒక రకమైన ఇన్సెంటివ్ వస్తుంది, లేదు వేరే దగ్గర గాని పెడితే ఇంకో రకంగా ఇన్సెంటివ్ వస్తుంది. ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కో రకంగా ఉంది. కాదా?

(ఆ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి లేచి సభ్యులు తన పేరును ప్రస్తావించారు కాబట్టి సమాధానమివ్వటానికి తనకు అవకాశం ఇవ్వాలని గౌరవ ఉప సభాపతిని కోరారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః కంక్లూడ్ చేయండి.

శ్రీ కూన రవికుమార్ః మీరు చెబుతున్నట్లుగా స్పెషల్ స్టేటస్‌కింద అన్ని రాష్ట్రాలకూ ఒకే రకమైన ఇన్సెంటివ్స్ వస్తాయి అని మీరు భావిస్తే 11 రాష్ట్రాలకు ఎందుకు ఒకే రకంగా లేదు అనేది జగన్మోహన్‌రెడ్డిగారు ఈ సభలో చెప్పాలి. ఆయన అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు.

PRS కోసం మాట్లాడారు. PRS అంటే ఏమిటి అధ్యక్షా, మొన్న ఈ సభలో ఉన్నటువంటి 10మంది శాసనసభ్యులను అక్కడికి శిక్షణ కోసం పంపించారు. నేను కూడా వెళ్లాను. అక్కడ మా సోదరులు కూడా ముగ్గురు, నలుగురు వచ్చారు. PRS is a Private Agency. ప్రభుత్వానికీ దానికీ సంబంధం లేదు. ప్రభుత్వంలో జరుగుతున్న కార్యక్రమాల్ని, పార్లమెంట్ ప్రాక్టీసెస్‌ని, చట్టాలను, పార్లమెంటు సభ్యులకు గానీ, ఈ రాష్ట్రంలో ఉన్న శాసనసభ్యులకు గానీ వాళ్లు శిక్షణ ఇచ్చి, మనలో నైపుణ్యం పెంచుకోవడానికి వాళ్లు కొంత మెటీరియల్ ఇస్తారు. ఈరోజు ఈ చట్ట సభలో PRS అనే ప్రైవేటు ఏజెన్సీని తీసుకొచ్చి, ఇదేదో చట్టబద్ధతతో ఉన్నటువంటి సంస్థ, ఇదేదో Constitutionalగా ఏర్పడిన సంస్థ, నేను authenticated document తీసుకొస్తున్నాను అని చెప్పి, అసత్య ప్రచారాలు చేస్తున్నటువంటి ప్రతిపక్ష నాయకులుగారు ముందు ఆయన ట్యూషన్లు పెట్టించుకోవాల్సిన అవసరముంది. ఆయన మొదటి నుంచీ ఆయన నైజం గురించి, ఆయన వ్యక్తిత్వం గురించీ మనమెవరమూ మాట్లాడలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ కూన రవికుమార్: ఆయన తండ్రిగారు మాట్లాడారు. ఆయన తల్లిగారు మాట్లాడారు. ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ రోశయ్యగారు మాట్లాడి చెప్పారు. ఆయన తల్లే వచ్చి నా కొడుకుని బెంగళూరులో ఉండమని చెప్పండి. ఆనాడు రోశయ్యగారే ఆయన తల్లిదండ్రుల నైజం గురించి, ఆయన అవాస్తవాలను గురించి ఆరోజు చెప్పినవన్నీ వాస్తవాలు కాదా?

(ప్రతిపక్షం సభ్యులు అభ్యంతరం తెలుపుతూ, వెల్‌ను మరియు పోడియాన్ని చుట్టిముట్టారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ కూన రవికుమార్: మరి ఈ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భావోద్వేగాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారు. ఈరోజు నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: (వెల్‌లో మరియు పోడియంలో ఉన్న సభ్యులనుద్దేశించి) మీరు కూర్చోండి, మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడుదురు గానీ.

శ్రీ కూన రవికుమార్: మీరు ఈ రాష్ట్రానికి అన్యాయం చేశారు. తల్లీ, పిల్ల కాంగ్రెస్‌లు కలిసి ఈ రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించారు. ఈ రాష్ట్రాన్ని మీరు నాశనం చేశారు. ప్రజలు దానిని గమనించారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: దయచేసి కూర్చోండి, మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడుదురు గానీ, కూర్చోండి.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు మైకు ఇవ్వమని గౌరవ ఉప సభాపతిని కోరారు)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు రవికుమార్‌గారు టోటల్‌గా సబ్జెక్ట్‌కి డీవియేట్ అయిపోతున్నారు. డీవియేట్ అయినప్పుడు మళ్లీ సభ సజావుగా సాగే పరిస్థితి ఉండదు. దయచేసి రవికుమార్‌గారిని సబ్జెక్ట్ మీదే కాన్‌సెన్‌ట్రేట్ చేయమని చెప్పి మీద్వారా కోరుకొంటున్నాము. ఎందుకంటే నాకు కూడా కనీసం 20 నిమిషాలు భారతీయ జనతా పార్టీ తరఫున స్పెషల్ స్టేటస్ మీద మాట్లాడవలసిన అవసరం ఉంది కాబట్టి కనీసం మాకు 20 నిమిషాల సమయం కావాలి. ఆల్‌రెడీ సమయం మ. గం.1.54 ని.లు అయిపోయింది. తమరి ద్వారా కొంచెం వారిని కోరుకునేదేమంటే సబ్జెక్ట్ మీద స్పెసిఫిక్ పాయింట్‌తో మాట్లాడి వారు పూర్తి చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రవికుమార్‌గారూ పూర్తి చేయండి.

శ్రీ కూన రవికుమార్: గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు చెబుతున్నట్టు నేను సబ్జెక్ట్‌కు డీవియేట్ అవ్వలేదు. ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు సభలో వాస్తవాలను ఏ రకంగా వక్రీకరిస్తున్నారనేది ఉటంకించానే తప్ప ఇంకొకటి కాదు.

(మళ్లీ ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వెల్‌ను మరియు పోడియాన్ని చుట్టి ముట్టి, వాస్తవాలు కాదా అని, మైకు ఆపేయండి అని అంటూ సభకు అంతరాయం కలిగించారు)

నేను ఈ సభ ద్వారా ప్రతిపక్ష నాయకుడికి, ప్రతిపక్ష సభ్యులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః రవికుమార్‌గారూ పూర్తి చేయండి.

శ్రీ కూన రవికుమార్ః మీరు భావోద్వేగాలను రెచ్చగొట్టకండి. తప్పనిసరిగా ఈ సభ మొత్తం, ఏకగ్రీవంగా మనకు ఈ స్పెషల్ స్టేటస్ రావాలీ, స్పెషల్ స్టేటస్‌తోపాటుగా స్పెషల్ ప్యాకేజీ కూడా ఈ రాష్ట్రానికి ఇవ్వాలి. ఏవైతే విభజన చట్టంలో పేర్కొన్నారో, విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలనూ తూచా తప్పకుండా అమలు చేయాలి. ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ఆనాడు చెప్పినటువంటి, విభజన చట్టంలో పేర్కొన్నటువంటివి అన్నీ కూడా రావాలనేది ఈనాడు ప్రభుత్వం చేస్తున్న తీర్మానానికి ప్రతీ ఒక్క సభ్యుడూ మద్దతు ఇవ్వాలని చెప్పి మీద్వారా కోరుతున్నాను.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు వాస్తవాలు కాదా అని, మైకు ఆపేయండి అని, తిట్టిపిస్తున్నారు సార్, ఖండించండి అంటూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః రవికుమార్‌గారూ పూర్తి చేయండి.

శ్రీ కూన రవికుమార్ః మరి ఈరోజు కాంగ్రెస్ పార్టీ వాళ్లు శ్రీ మునికోటిగారి కోసం మాట్లాడారు. ఒక పక్కన మునికోటిగారు ఆత్మహత్య చేసుకుని తగలబడుతూ ఉంటే కాంగ్రెస్ పార్టీ ఆరోజు సభను కొనసాగించిందే తప్ప ఆపలేదు. తల్లీ, పిల్ల కాంగ్రెస్ పార్టీలు ఆనాడు విభజన చేసి ఈ రాష్ట్రానికి నష్టం చేశారు. ఈరోజు స్పెషల్ స్టేటస్ రాకుండా, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకుండా ఉండాలనేటువంటి భావనతోనే ఈరోజు ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తుంది అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నేను ఆఖరిగా ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను.

(అప్పటికే వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు వాస్తవాలు కాదా అని, మైకు ఆపేయండి అని, తిట్టిపిస్తున్నారు సార్, ఖండించండి అంటూ సభకు అంతరాయం కలిగించారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః రవికుమార్‌గారూ పూర్తి చేయండి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః మీరు కూర్చోండి.

శ్రీ కూన రవికుమార్ః జగన్మోహన్‌రెడ్డి గారూ, శవ రాజకీయాలు చేయొద్దు. శవాల మీద పేలాలు ఏరుకొనే ఆలోచనను మీరు మానండి. మీ తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని ఆరోజు ముఖ్యమంత్రి పీఠం కోసం సంతకాల సేకరణ చేయించావు. నీ శవ రాజకీయాలు కట్టిపెట్టు. ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రగతి కోసం, 5 కోట్ల మంది ప్రజల సంక్షేమం కోసం మీరు నిర్మాణాత్మకమైన సూచనలు, సలహాలు ఇవ్వండి, బాధ్యత గల ప్రతిపక్షంగా మీరు వ్యవహరించండీ అని చెప్పి ఈ సందర్భంగా మీద్వారా అప్పీల్ చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః విష్ణు కుమార్ రాజు గారూ, మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులచే మైకు ఆపేయండి అని, తిట్టిపిస్తున్నారు సార్, ఖండించండి అంటూ సభకు అంతరాయం)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు సీట్లలో కూర్చుంటే బాగుంటుంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. ఖండించవలసిన సమయం వచ్చినప్పుడు ఖండిస్తున్నాం.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు తమ సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు)

(ఈ సందర్భంలో గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హోదా విషయం మీద నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలను తెలియజేసుకొంటున్నాను. నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి విన్నవించుకొనేదేమంటే, ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ స్టేటస్ వస్తుందా రాదా, లేకపోతే స్పెషల్ ప్యాకేజీ వస్తుందా రాదా అనే ఆందోళన చెందవలసిన అవసరం ఏమీ లేదు. కాంగ్రెస్ పార్టీ చేసే రాజకీయ కుట్రకు ఎవరూ బలి అవ్వవలసిన అవసరం అంతకంటే లేదు. కాంగ్రెస్ పార్టీతోపాటు కొన్ని రాజకీయ పార్టీలు కూడా వారి పంథానే అనుసరించి ప్రజానీకానికి ఒక ఆందోళనకు గురిచేసే కార్యక్రమం మొదలుపెట్టారు. కారణం ఏమంటే ఏదో స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజీ వారి మూలానే వచ్చిందీ, లేకపోతే రాదూ, మేము ఇంత ప్రయత్నం చేశాము అని ప్రజల మనసులలోకి చొచ్చుకుపోవడానికి చేసే ఒక కుట్ర. దానిమూలంగా అనవసరంగా, అన్యాయంగా కొంతమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడమనేది దురదృష్టకరం.

ముందుగా మన రాష్ట్ర విభజన జరిగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వమే చట్టంలో ఎందుకు పెట్టలేదు. 5 సంవత్సరాలు స్పెషల్ స్టేటస్ ఇస్తామని చెప్పి చట్టంలో పెట్టకుండా, ఆరోజు

గౌరవ సభ్యులు శ్రీ వెంకయ్యనాయుడుగారు 10 సంవత్సరాలు స్పెషల్ స్టేటస్ ఇవ్వండీ అని అడిగిన మూలాన, (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) మీరేదో భారతీయ జనతా పార్టీ ఇవ్వటం లేదు, ఎందుకు ఇవ్వటం లేదూ, ఒక నెలలో ఇవ్వండీ, లేకపోతే ఇక్కడున్న తెలుగుదేశం పార్టీ మంత్రులను మీరు విత్‌డ్రా చేయండీ అంటే ఏంటి అధ్యక్షా ఇది? వీటికి ఒక టైం లిమిట్ అనేది పెట్టడమేంటి? వాళ్లు అనుకున్నంత సింపుల్ విషయం కాదు అది. అది వారికి కూడా తెలుసు.

27-2-00 PM

ఒక కేసు పరిష్కారమనేది ఒక నెలలో అయిపోతుందా? రెండు నెలల్లో అయిపోతుందా? చెప్పమనండి. ఒక్క కేసు పరిష్కారం కావడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. అందరికీ తెలిసిన విషయం అయినప్పటికీ కూడా 'నెలలో ఇచ్చేయండి, 'లేకపోతే మీరు విత్‌డ్రా చేసేయండి...' ఏమిటి అధ్యక్షా ఇది? అంటే రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, స్వలాభం గురించి స్వార్థపూరితమైన కుట్రతో ఇటువంటి పనులు చేయడమనేది రాష్ట్రప్రజానీకం ఎవ్వరూ హర్షించరు.

(కొందరు ప్రతిపక్ష సభ్యులచే స్వల్ప అంతరాయం కలుగసాగింది)

రాష్ట్ర ప్రయోజనాల గురించి భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ రెండూ కలిసి మన రాష్ట్రానికి రావలసినవన్నీ కూడా కేంద్రం నుండి తీసుకువచ్చేందుకై ప్రతి ప్రక్రియ చేపడుతుంది. నేను జగన్మోహన్‌రెడ్డి గారిని కోరేదేమంటే, వారి సభ్యులు కొంతమంది నేను మాట్లాడేటప్పుడు వెనక నుండి మాట్లాడి, ఇబ్బందికర పరిస్థితులు క్రియేట్ చేస్తున్నారు. దయచేసి, జగన్మోహన్‌రెడ్డి గారూ, మీరు మాట్లాడినప్పుడు గానీ, మీ సభ్యులు మాట్లాడినప్పుడు గానీ ఈ 12నెలల్లో ఎప్పుడూ కూడా అడ్డురాలేదు. దయచేసి, జగన్మోహన్‌రెడ్డిగారూ మీ సభ్యులకు చెప్పమని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు తమ సభ్యులకు మాట్లాడవద్దని చేతులతో చెప్పడం కనిపించింది)

ఇది ఒక్కటే కాకుండా భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు, నాయకులు ప్రతి అవకాశాన్ని మేము వినియోగించుకొని ఆంధ్రరాష్ట్రానికి న్యాయం జరగాలని, సెంట్రల్ గవర్నమెంట్‌తో ఎప్పటికప్పుడు మేము మాట్లాడటం జరుగుతోంది. కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకులు ముఖ్యంగా గౌరవ కేంద్రమంత్రివర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు, మిగిలిన కేంద్ర మంత్రులందరూ కూడా ప్రతీసారీ సానుకూలంగా స్పందిస్తూ, ఆంధ్ర

రాష్ట్రానికి ఎప్పుడూ కూడా అన్యాయం జరగకుండా చూస్తామని చెప్పడం జరిగింది, చెప్పడమే కాకుండా చూపిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ఃఓ.కే.

ఈ విషయంలో పూర్తి విశ్వాసం ఉంది. అట్లాగే బాధ్యత కూడా ఉంది. ఆంధ్రరాష్ట్రంలో ఉన్నందుకు గర్వపడుతున్నాను. మా శాయశక్తులు పెట్టి, ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలకు పాటుపడతామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. మనమందరం ఒకసారి ఆలోచిస్తే..

మిస్టర్ స్పీకర్ఃPlease conclude.

అధ్యక్షా, కన్‌క్లూడ్ అవ్వడానికి ఇంకా కొంత టైం కావాలి. జగన్మోహన్‌రెడ్డి గారు గంటన్నర మాట్లాడారు. మేము మాట్లాడేటప్పుడు రెండు నిమిషాలు, మూడు నిమిషాలకు కూడా కన్‌క్లూడ్ అంటే మేము చెప్పగలిగింది ఏముంటుంది? కేంద్రం నుంచి మాత్రం తొందరగా వచ్చేయాలి. ఇక్కడ మాత్రం మాట్లాడటానికి అవకాశం లేదు. (సభలో నవ్వులు) అధ్యక్షా, మనమందరం ఒకసారి ఆలోచిస్తే.., కేంద్ర ప్రభుత్వం మనకు ఇప్పటివరకూ చేసిన సహాయం సామాన్యమైన విషయం కాదు. జగన్మోహన్ రెడ్డి గారూ, ఒక్కసారి వినండి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ కేంద్రప్రభుత్వం కూడా, ఏ రాష్ట్రానికీ చేయనటువంటి అత్యద్భుతమైన సహకారం, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ మన ఆంధ్ర రాష్ట్రానికి అందించిందనటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. మన రాష్ట్రానికి విభజన బిల్లులో చెప్పిన ప్రతీ అంశం కూడా భారతీయ జనతా పార్టీ ఆంధ్రరాష్ట్రానికి ఇస్తుంది. ఇదొక్కటే కాకుండా, విభజన బిల్లులో లేనటువంటివి కూడా ఆంధ్రరాష్ట్రానికి ఇచ్చి, ఆంధ్రరాష్ట్రాన్ని ఆదుకోవడానికి అన్ని చర్యలూ చేపడుతోంది. అధ్యక్షా, ఒకసారి చూస్తే.., జాతీయ విద్యా సంస్థల ఏర్పాటు విషయంలో చూస్తే, విభజనలో చెప్పినటువంటి, జాతీయ విద్యాసంస్థలు మన రాష్ట్రంలో ఏర్పాటు చేస్తూ, ఇప్పటికే 5 విద్యా సంస్థలు నెలకొల్పడమే కాకుండా, ఈ సంవత్సరంలోనే అడ్మిషన్స్ కూడా చేయడం జరిగింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తూ, కావలసిన స్థల సేకరణ విషయంలో కూడా, చాలా మంచి చర్యలు తీసుకున్న మన గౌరవముఖ్యమంత్రివర్యులు శ్రీ నారాచంద్రబాబునాయుడు గారికి ప్రత్యేకంగా నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అంతేకాకుండా, ఈ మధ్యకాలంలో మన బిల్లులో లేనటువంటిది కూడా, సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ అకాడమీని కూడా హిందూపురంలో స్థాపించడానికి అనుమతి వచ్చింది. ఇంకా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ అనే ప్రతిష్టాత్మకమైన సంస్థల్ని కూడా భారతీయ జనతా పార్టీ మన రాష్ట్రానికి తీసుకురావడానికి, ఆంధ్రరాష్ట్ర భారతీయ జనతాపార్టీ (బెల్) ప్రయత్నం చేస్తోంది.

అధ్యక్షా, ఒక్కసారి మనం ఆలోచిస్తే, ఇదివరకు 24x7 power supply అనేది ఒక కలగా ఉండేది. పది సంవత్సరాల కాలంలో కూడా ఎప్పుడు చూసినా, ఆంధ్రరాష్ట్రంలో పవర్ కట్స్, పవర్ హాలిడేస్ పెట్టి ఇండస్ట్రియల్ హాలిడేస్ ఇవ్వడం వలన రోడ్డుమీద పడి, అడుక్కుతినే పరిస్థితి ఏర్పడింది పాత ప్రభుత్వాల్లో. పది సంవత్సరాల్లో, సూర్యుడు ఉదయిస్తే కరెంట్ కట్, మళ్ళీ అస్తమిస్తే కరెంట్ వచ్చేది. అటువంటి పరిస్థితుల్నించి, ఈరోజు 24x7 power supply రావడంలో, కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యల మూలానే, ఇక్కడ కూడా కేంద్రమంత్రివర్యులు వెంకయ్యనాయుడు గారు తీసుకున్న చొరవ మూలాన, ఇక్కడ నారా చంద్రబాబునాయుడు గారి చొరవ మూలాన మనకి 24x7 power supply వచ్చి, పవర్ సప్లై స్టేట్‌గా ఆంధ్రరాష్ట్రం ఇవాళ ఉంది. ఇది కూడా మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాల్సిన విషయం. అలాగే, గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి ఆంధ్ర రాష్ట్రమంటే ప్రత్యేకమైన ప్రేమ. ఎంచేతంటే, దేశం మొత్తం మీద మూడు రాష్ట్రాల్లో 24x7 power supply ఇచ్చే ప్రక్రియలో ఆంధ్రరాష్ట్రాన్ని ఇవాళ చేర్చడం జరిగింది. దీన్ని ఒక్కసారి ప్రజలు అందరూ కూడా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. ఇదొక్కటే కాకుండా, 6500 మెగా వాట్స్ పవర్ జనరేషన్ గురించి కూడా కేంద్ర ప్రభుత్వం మనకి అన్ని అధికారాలు ఇవ్వడం జరిగింది. ఇది కూడా చాలా ముఖ్యమైన విషయం. అలాగే ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు. ఈ పోలవరం ప్రాజెక్టు, మన రాష్ట్ర విభజన తరువాత అశేష ఆంధ్రరాష్ట్రానికి అత్యంత అవసరమైన ప్రాజెక్టు. అధ్యక్షా, ఇది నేను రిప్యుటేషన్ గురించి చెప్పడంలేదు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వంలో ఉండి, ఆంధ్రరాష్ట్రానికే గనుక మేలు చేయకపోతే, ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఎవ్వరూ క్షమించరు. అదికూడా తెలుసు. కానీ, చేస్తున్న విషయాలు కూడా చెప్పవలసి అవసరముంది. ఎందుకంటే, కొన్ని రాజకీయ పార్టీలు కుట్రతో వాళ్ళ స్వలాభం కోసం బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారు కాబట్టి, ఆ బురద జల్లే కార్యక్రమంలో ఇక్కడ కూడా మనతోపాటు ఈ శాసనసభలో కూర్చున్న కొంతమంది వ్యక్తులు కూడా బురద జల్లే కార్యక్రమం చేయడం చాలా దురదృష్టకరం. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం ఏవిధంగా చిత్తశుద్ధి లేకుండా పని చేసిందో అందరికీ తెలిసిన విషయమే. ప్రజలందరికీ తెలుసు. ఇక్కడ నేనేదో రాజకీయాల గురించి మాట్లాడటం లేదు. వాస్తవాలను ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ఉంది కాబట్టి, నేను చెబుతున్నాను.

MR SPEAKER: Please conclude.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః పోలవరం ప్రాజెక్టుని నేషనల్ ప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వం ప్రకటించిన తర్వాత, ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అత్యంత వేగంగా మన ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీగారితో చెప్పిన పిదప, వెంటనే కేబినెట్‌లో పెట్టి ఒక ఆర్డినెన్స్‌ను తయారు చేసి, 7 ముంపు మండలాలను కూడా మన ఆంధ్రరాష్ట్రానికి వచ్చేటట్లు చేయడం జరిగింది. అది అందరికీ తెలిసిన విషయమే. అది లేకపోతే పోలవరం ప్రాజెక్టు అనేది ఊరికే కలగానే

మిగిలిపోయేది. తరువాత పోలవరం ప్రాజెక్టును ఎగ్జిక్యూట్ చేసేందుకు 'పోలవరం ప్రాజెక్ట్ అధారిటీ' పేరుతో ఎగ్జిక్యూటివ్ నోడల్ ఏజెన్సీని ఒకదానిని ఏర్పాటు చేసి, రూ.100 కోట్లు కూడా మంజూరు చేయడం జరిగింది. ఈ ఏజెన్సీ రాష్ట్రప్రభుత్వంతో కలిసి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకుపోవడంలో పూర్తి స్థాయిలో పని చేస్తుంది. (బెల్)

MR SPEAKER: Please conclude..

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః పోలవరం ప్రాజెక్టుకి ఖర్చు పెట్టే ప్రతీ ఒక్క రూపాయి కూడా కేంద్రప్రభుత్వమే భరిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రిగారిని మీద్వారా కోరేదేమంటే, పట్టిసీమ ప్రాజెక్టు ఇంత ఫాస్ట్‌గా అవుతుందా అనే వారికి అవుతుంది అని చెప్పి రుజువు చేసిన వ్యక్తి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు. (అధికారపక్షం నుండి హర్షధ్వానాలు) ఇదే స్పీడ్‌తో తప్పనిసరిగా పోలవరం ప్రాజెక్టుని అతి వేగంగా చేయవలసిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రిగారిమీద ఉంది. అప్పుడు ముఖ్యమంత్రిగారి పేరు నారా చంద్రబాబునాయుడుగారు అని అనరు, భగీరథుడు అని అంటారు. తర్వాత దీనికి కావల్సిన నిధులు రాష్ట్రప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుందో అంత అమౌంట్ కూడా కేంద్రం నుండి కూడా వస్తుంది. ఇది ఒక శాసనసభ్యునిగా మాట్లాడటంలేదు, విష్ణుకుమార్‌రాజు లాగా మాట్లాడటం లేదు. ఇది భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్‌గా మాట్లాడుతున్నాను. (బెల్) మా పార్టీ విధి విధానాలను కూడా నా మాటల ద్వారా మీకు తెలియజేసుకుంటున్నాను.

MR SPEAKER: Ok, Right.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః ఎట్టి పరిస్థితుల్లో పోలవరం ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయవలసిన అవసరం ముఖ్యమంత్రివర్యుల మీద ఉంది. పట్టిసీమ అయిపోయింది కదా అని చెప్పి పోలవరం ప్రాజెక్టును మాత్రం నెగ్లెక్ట్ చేయవద్దు అని ముఖ్యమంత్రివర్యులను నేను కోరుకొంటున్నాను. అది కాకుండా కూడా 7 జిల్లాలకు initially first phase కింద రూ.350 కోట్లు కేటాయించడం జరిగింది.

28/2-10 PM

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (కం.)ః రాజధాని నిర్మాణానికి కూడా రూ.1,500 కోట్లు ఇవ్వడం జరిగింది. రెవెన్యూ లోటు భర్తీ గురించి రూ.2,300 కోట్లు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఇవే కాకుండా పరిశ్రమలకు ఎన్నో ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతుంది.

(బెల్)

విద్యా సంస్థలు స్థాపించడానికి రూ.3,700 కోట్ల నిధులు ఇవ్వడం జరిగింది. 13 నెలల కాలంలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి సుమారు రూ.63,000 కోట్లు కేటాయింపులు చేసిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇందులో రూ.23,854 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేయడం జరిగింది. దీన్నిబట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి చేయవలసిన సహాయం గురించి ప్రతి నిమిషం ఆలోచిస్తుందని తెలియజేస్తున్నాను.

రాజకీయాలకు అతీతంగా మన రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలో ఉండే ఎన్‌డీఏ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూనే ఉంది. మన రాష్ట్రానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుందని మరి ఒక్కసారి తెలియజేస్తున్నాను.

తల్లి కాంగ్రెస్, దానికితోడు పిల్ల కాంగ్రెస్ అనబడే రాజకీయ పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టిస్తాయి తప్ప రాష్ట్రానికి వారి వల్ల ఏ విధమైన ప్రయోజనం ఉండదని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఆనాడు రాష్ట్ర విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఎందుకు పెట్టలేదో అప్పుట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వారికే తెలియాలి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏది ఎక్కువ ప్రయోజనం వస్తుందో 'స్పెషల్ స్టేటస్', 'స్పెషల్ ప్యాకేజ్' లేదా రెండు కలిపి కావాలా, ఏది ఉపయోగమనుకుంటే అది కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

రాజకీయ నిరుద్యోగుల మాటల గారడీలో పడవద్దని, నిరాశానిస్పృహలు చెందవద్దని, ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మీ ద్వారా ఆంధ్రా రాష్ట్ర ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ తరఫున కోరుకుంటూ మేము తెలుగుదేశం పార్టీతో కలిసి రాష్ట్ర అభివృద్ధి గురించి పూర్తిగా పాటుపడతామని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

(బెల్)

మిస్టర్ స్పీకర్: రాజేంద్రనాథ్ రెడ్డి గారూ, ఐదు నిమిషాలు మాట్లాడండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి : ఐదు నిమిషాలు అంటే మరీ తక్కువగా అవుతుంది.

MR.SPEAKER: There is no time, it is already 2.15 P.M., please speak.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లుగా మన రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు కూడా ఆధారపడిన అంశం 'ప్రత్యేక హోదా'. గౌరవ సభ్యుల ప్రసంగంలో, ముఖ్యమంత్రి గారి సుదీర్ఘ ప్రసంగంలో రాష్ట్ర విభజన గురించి మాట్లాడం జరిగింది. అధిక శాతం ఆంధ్రుల కోరికలకు, ఆశలకు, ఆశయాలకు భిన్నంగా రాష్ట్ర విభజన

జరిగింది. ఇది అందరికీ తెలిసిన విషయమే. రాష్ట్ర విభజన అన్యాయంగా, దుర్మార్గంగా, నియంతృత్వ వైఖరితో జరిగింది. విభజన జరిగినందువల్ల ఒక ప్రక్క రాజధానిని కోల్పోవడం, ఎక్కువ శాతం పరిశ్రమలను కోల్పోవడం, మరొక ప్రక్క ఆదాయం కోల్పోవడం జరిగింది. ముఖ్యంగా కేంద్ర సంస్థలు, పరిశోధనా సంస్థలను కోల్పోడం, ఎనలేని లోటు. జరిగిన వాస్తవాన్ని మనందరం ఏకీభవించాల్సిందే.

మన కొత్త రాష్ట్రానికి తక్షణంగా మనం తెచ్చుకోవాల్సింది రాజధాని. దీనితోపాటు కీలకమైన పరిశోధనకు సంబంధించిన సంస్థలను, ముఖ్యమైన పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ పరిశ్రమ, విద్యా సంస్థలు, ఆసుపత్రులు తీసుకోరావల్సిన అవసరం ఉంది.

మనది ఎటువంటి తప్పు లేకుండా అన్యాయం జరిగిన విషయంలో మన హక్కులను సాధించుకోవాలి. ఎందుకంటే ఒక కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉంటే, ఒక బిడ్డ ఏదో లోపంతో జన్మించినపుడు, తన తప్పు ఉండదు కనుక సహజంగా మిగతా పిల్లల కంటే ఆ బిడ్డను జాగ్రత్తగా చూసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత అవుతుంది. అదేవిధంగా మనది ఎటువంటి తప్పులేకున్నా కూడా, మన ప్రమేయం లేకున్నా కూడా దుర్మార్గంగా, అన్యాయంగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత కేంద్ర ప్రభుత్వానిదే సంపూర్ణ బాధ్యత అవుతుంది. కేంద్రంలో మిత్రపక్షంగా ఇక్కడ ఉన్న అధికార పార్టీకి కూడా చాలా బాధ్యత ఉంటుందని తెలుపుతున్నాను.

ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమైన అంశం అనేది దాదాపు గ్రామస్థాయిలో కూడా ప్రతి ఒక్కరికీ తెలియడం జరిగింది. ఈరోజు జరిగిన చర్చలో గౌరవ సభ్యులు ఎన్నో విషయాలు, అందులో ఉన్న technicalities ను తెలియజేశారు. కాని ఈమధ్యకాలంలో వచ్చిన ప్రెస్ క్లిప్పింగ్స్‌ను గమనించినట్లైతే అవి చాలా గందరగోళంగా ఉన్నాయి. గత రెండు, మూడు నెలల నుంచి ఎంతో బాధ్యతతో వ్యవహరించాల్సి ఉన్న కేంద్ర మంత్రులు ఇచ్చిన ప్రకటనలు చాలా గందరగోళానికి దారితీశాయి. ఒకరు ప్రత్యేక హోదా వస్తుందని, మరొకరు జూన్ నెలలో వస్తుందని, మరీ ముఖ్యంగా శ్రీ సుజనా చౌదరి గారు, శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు, శ్రీ వెంకయ్య నాయుడు గారు ఇచ్చిన ప్రకటనలు చూస్తే ఏ డైరెక్షన్ కనపడకుండా చాలా కన్‌ఫ్యూజన్ వస్తుంది. ప్రతిపక్షనేత జగన్మోహన్ రెడ్డి గారు చెప్పినట్లుగా ఆ కంఫ్యూజన్ వల్ల యువతకు చాలా ఇబ్బంది కలుగుతుంది. మనం అనుకోని సంఘటనలు జరుగుతన్నందువలన ఆత్మహత్యలు జరుగుతున్నాయి. చాలా జాగ్రత్తతో ఆలోచించాల్సిన విషయం ఇది. దీనికి తక్షణం పరిష్కారం వెతకాల్సిన అవసరం ఉంది. ప్లానింగ్ కమీషన్, ఫైనాన్స్ కమీషన్ గురించి చాలామంది గౌరవసభ్యులు వివరంగా చెప్పారు.

బాధ్యత గల కేంద్ర మంత్రులు గాని, ముఖ్యమంత్రి గారు గాని రెండు, మూడు సందర్భాలలో మనకు స్పెషల్ స్టేటస్ కంటే కూడా స్పెషల్ ప్యాకేజ్ మేలని ఉదాహరణగా ఒక

కథను కూడా చెప్పడం జరిగింది. మగ బిడ్డను కంటానంటే ఏ అత్త అయినా కోడలిని వద్దంటుందా అని చెప్పడం జరిగింది. ఇది మంచిదే కాని ఇంత వరకు జరిగిన స్పెషల్ ప్యాకేజ్‌లను గమనించినట్లైతే, ముఖ్యమైన ప్యాకేజ్ బుందేల్‌ఖండ్. ఈ ప్యాకేజ్‌లో ఉత్తర్ ప్రదేశ్‌కు, మధ్యప్రదేశ్‌కు కామన్ ఏరియాగా ఉన్న జిల్లాలు కలిసి బుందేల్‌ఖండ్ ప్రాంతానికి దాదాపు రూ.7,500 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో దాదాపు రూ.3,500 కోట్లు ఉత్తర్‌ప్రదేశ్ జిల్లాలలకు, రూ.3,500 కోట్లు మధ్యప్రదేశ్ జిల్లాలలకు కేటాయించడం జరిగింది కాని జాగ్రత్తగా గమనించినట్లైతే అది ఎక్కువ శాతం వాటర్‌షెడ్ ప్రోగ్రాం. కేవలం నీటి వనరులు పెంచేదానికి, చిన్న చిన్న చెక్‌డ్యాములు కట్టుకోడానికి ఆరోజున బుందేల్‌ఖండ్ ప్యాకేజ్ పెద్దగా కనపడింది గాని ఈరోజు గమనించినట్లైతే ఇంచుమించు అందులో ఉన్న ప్రతి అంశం కూడా మనకున్న on going watershed programmes లో కలిసి ఉన్నాయి. కనుక మనకు కూడా అంత పెద్ద ప్యాకేజ్ వస్తుందని మనం స్వీకరించాలని అనుకోవడం సబబు కాదని నేను తెలియజేస్తున్నాను.

అదేవిధంగా కోరాపుట్-బోలంగిర్-కలహండి (కె-బి-కె) ప్యాకేజీ విభజన చట్టంలో పొందుపరిచారు. ఇది సదరన్ ఒడిశా దాదాపు ఆంధ్రప్రదేశ్ బార్డర్‌కు వచ్చే జిల్లాలలో పేదరికం వల్ల, వ్యవసాయం సరిగా లేక ఎన్నో ఆకలిచావులు జరిగినపుడు ఈ ప్యాకేజీని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ప్యాకేజీ క్రిందటి సంవత్సరానికి రూ.250 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఇది కూడా చాలా చిన్న లెవెల్‌లో జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులలో ఇటువంటి ప్యాకేజీలు పొరపాటున స్వీకరించినట్లైతే చాలా పెద్ద తప్పు అవుతుందని నేను తెలియజేస్తున్నాను. ఏరోజైనా కూడా హక్కు 'హక్కు' అవుతుంది, భిక్షం 'భిక్షం' అవుతుంది. మనకు ప్రత్యేక హోదా అనేది ఖచ్చితంగా ఒక హక్కు అవుతుంది.

ముఖ్యంగా పరిశ్రమలు పెంచుకోడానికి income tax exemption, central excise exemption, freight exemption కూడా వస్తుంది. ఉదాహరణకు నార్త్ ఈస్ట్ రాష్ట్రాలకు Jalpaiguri station నుంచి వారి స్టేషన్లకు పోవడానికి ఉన్న freight component కూడా 90 శాతం రీయింబర్స్‌మెంట్ వస్తుంది. వీటన్నింటి కంటే పెద్ద అనుకూలత ఏమంటే పరిశ్రమలు స్థాపించడానికి తీసుకున్న వడ్డీలో కూడా మూడు శాతం రాయితీ వస్తుందో ఆ తేడాను మనం ఒకసారి గమనించుకోవాల్సిన అవసరం ఉంది.

ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఈ విషయాలు స్పెషల్ కేటగిరి రాష్ట్రాలకు మాత్రమే కాదు కదా వర్తించేది బయట నుంచి కూడా తెచ్చుకోవచ్చునని చెప్పారు. పరిశ్రమల స్థాపనకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఉన్నాయో వాస్తవానికి స్పెషల్ కేటగిరి స్టేట్స్ లోపలే ఉన్నాయి తప్ప బయటకు ఇవ్వలేదు అధ్యక్షా. పైగా ఇది ఒక Executive Order కనుక Legislative assent అవసరం లేదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై గట్టిగా ఒత్తిడి చేసినట్లైతే,

ప్రతిపక్ష నాయకుడు చెప్పినట్లు, ప్రధానమంత్రి గారు, యూనియన్ కేబినెట్ తలచుకుంటే అది అంత పెద్ద పని కాదు అధ్యక్షా.

29/2-20 PM

పరిశ్రమల స్థాపనకు ఏవైతే ఆర్థిక ప్రోత్సాహకాలు ఉన్నాయో అవి మనకు వాస్తవానికి స్పెషల్ కేటగిరీస్ స్టేట్స్ లోపలే ఉన్నాయి తప్ప, బయటి వాటికి ఇవ్వలేదు. పైగా ఇది ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ కాబట్టి దీనికి ఏమి లెజిస్లేటివ్ అసెంట్ అనేది అవసరం లేదు. కాబట్టి దీనిపై ఆటోమేటిక్‌గా గట్టిగా ఒత్తిడి చేసినట్లయితే, కేంద్రప్రభుత్వం, మన జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ఏరోజు అయితే ప్రధానిమంత్రిగారు, యూనియన్ కెబినెట్ తలుచుకుంటే అది పెద్ద పనే కాదు. ఎందుకంటే National Development Council(NDC) లో ఇప్పుడు నీతిఆయోగ్‌లో మెంబర్స్ ప్రధానిమంత్రిగారు, కేంద్ర కెబినెట్. ఇంతకుముందు అయితే ప్లానింగ్ కమీషన్ మెంబర్లు, రాష్ట్రముఖ్యమంత్రులు అందరూ కూడా ఉండేవారు. మళ్లీ దాంట్లో మెజారిటీ ఉంది. దాంట్లో ప్రత్యేకంగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కూడా సపోర్ట్ చేస్తామని చెప్పి జయరాం రమేష్‌గారు చెప్పారు కాబట్టి ఇది పెద్ద సమస్య కాదు.

అదేవిధంగా ముఖ్యంగా ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు ఆర్టికల్-3 గురించి మొట్టమొదటిసారిగా వినియోగించారని చెప్పారు. వాస్తవానికి మనకు మన constitution లో ఉన్న ప్రోవిజన్స్‌లో ఒక రాష్ట్రం క్రియేట్ కావాలంటే ఆర్టికల్-3 ఉంటుంది. 1956వ సంవత్సరంలో మనకు erstwhile princely States of South India ఏవైతే మనకు హైదరాబాద్ స్టేట్, మైసూర్ స్టేట్, ట్రావెన్‌కోర్ స్టేట్, కొచ్చిన్ స్టేట్ ఉందో అక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఆర్టికల్-3 ప్రకారమే జరిగింది. ఆ తరువాత పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆర్టికల్-3 ప్రకారమే జరిగింది. జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్ కూడా ఆర్టికల్-3 ప్రకారమే. మనకు ఉండే ప్రోవిజన్ ఆర్టికల్-3 కాబట్టి అన్నీ స్టేట్ రీఆర్గనైజేషన్ యాక్ట్ కూడా ఆర్టికల్-3కాబట్టి ఇది మొదటిసారి కాదు అధ్యక్షా, కన్టిన్యూవస్‌గా ఇదే వాడుతున్నారు. ఒక విధంగా మనం గమనించినట్లైతే consistant గా గమనిస్తున్నాం. మనకు ఉండే వెసులుబాటులు ఏవైతే ఉన్నాయో, ఆ వెసులుబాటులు అన్నీ కూడా మనం ఎందుకో కానీ, ధిక్కరిస్తున్నాం. మనకు యాక్ట్‌లో ఉన్న ప్రోవిజన్స్ ఉదాహరణకు వాళ్లు సెక్షన్-94లో రాజధాని నిర్మాణం కోసం ఉచితంగా భూమిని ఇస్తామంటే, మనం మీ భూమి వద్దు మాకు సెపరేట్‌గా 50,000ఎకరాలు కావాలంటున్నాం. మేము బిల్డింగులు కట్టిస్తామంటే వద్దు మాకు సెపరేట్‌గా సింగపూర్ వాళ్లు వచ్చి కట్టిస్తారని చెబుతున్నాం. మరి అదేవిధంగా పోలవరం అంటే లేదు మేము పట్టిసీమ అంటున్నాం. దీనివల్ల ఏమి జరుగుతుందంటే మనం చేసుకుంటాము అని చెప్పే భావన వల్ల ఏమి జరుగుతుందంటే కేంద్రం కూడా ఒకరోజు కాకుండా రెండోరోజులు తరువాత లక్షణంగా ఉన్నారు. అన్నీ మీరే చేసుకుంటున్నారు మాతో ఏమి పని ఉంది? ఇంకా ఆ డబ్బులు వేరే రాష్ట్రానికి ఇవ్వవచ్చని ఒక ఆలోచన కలిగే ప్రమాదం ఉంది. మనం ఈరోజు కవలపిల్లలు ఉన్న ఇంట్లో గమనించినా ఏడ్చే పిల్లవాడికి లేదా పాపకు పాలు

ఎక్కువ దక్కుతాయి తప్ప నవ్వుకుంటూ బాగా సంతోషంగా ఉండే వారికి ఎప్పుడూ పాలు ఉండవు. ఈరోజు మనం ఏమిచేస్తున్నామంటే లక్షణంగా, బ్రహ్మాండంగా ఉన్నాం. మాది మేము కట్టుకుంటాం, మాది మేము చేసుకుంటాం అని చెప్పడం వలన కేంద్రం నుంచి తెచ్చుకునే వెసులుబాటులు పోగొట్టుకునేందుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. అదేవిధంగా ఇంతకుముందు కూడా మనం ఎన్నోసార్లు గమనిస్తే... (బెల్)

MR.SPEAKER: Yes, please.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిః అయిపోతోంది అధ్యక్షా, మేజర్ సబ్జెక్ట్ కదా, దగ్గరకి వస్తున్నాను. ఇది ఏవిధంగా ఉందంటే నితీష్‌కుమార్‌గారు చాలా అనుభవం ఉన్న వ్యక్తి, ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. ఆయనకి కూడా 30సంవత్సరాలపైన అనుభవం ఉంది. పైగా వెనుకబడిన తరగతులకు సంబంధించిన ముఖ్యమంత్రి. అంతేకాదు బాగా చదువుకున్న వ్యక్తి, ఇంజనీర్. ఆయన కూడా ఏమన్నాడు అంటే లక్షా చిల్లర కోట్లు అంటే వద్దు స్వామి, మీరు వద్దు, మీ లక్షా చిల్లర కోట్లు వద్దు. మాకు కావలసింది స్పెషల్ కేటగిరీ స్టేటస్. మీరు స్పెషల్ కేటగిరీ స్టేటస్ ఇస్తామన్నారు. కాబట్టి దయచేసి ఇవ్వండి కానీ, అంతేకానీ మాకు ఇవన్నీ వద్దు అని చెబుతున్నారు. ఇక్కడ ఏమి జరుగుతోందంటే ఒక చిన్న కథ చెబుతాను అధ్యక్షా మామూలుగా ఒక స్వామి ఊరిలోకి వచ్చాడట. ఊరిలోకి వచ్చిన తరువాత..

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

ఒక్క ఐదు నిమిషాలు. ఎవరినీ క్రిటిసైజ్ చెయ్యడం లేదు అధ్యక్షా, దీంట్లో క్రిటిసిజమ్ ఏమి ఉంది? ఒక స్వామి ఊరిలోకి వచ్చాడట. ఊరిలోకి వచ్చిన తరువాత ఇద్దరు,ముగ్గురు అమాయకులను పట్టుకుని నాయనా నువ్వు పచ్చ పెయింట్ పూసుకో నాయనా. ఇది పూసుకుంటే నీకు ఎటువంటి ప్రాబ్లెమ్ ఉండదు. నీకు ఆయురారోగ్యాలు బాగుంటాయి. కుటుంబం బాగుంటుందని చెబితే మాలాంటి అమాయకులు పూసుకున్నారు అధ్యక్షా. పూసుకున్న తర్వాత రెండు, మూడు రోజులకే జారిపడి కాలు విరిగింది. ఏమి స్వామి ఇప్పుడే మంత్రం చెప్పారు. పెయింట్ పూసుకుంటే కాలు విరిగింది అని ఆయన అంటే దానికి స్వామి చెప్పాడంట నువ్వు పెయింట్ పూసుకున్నావు కాబట్టి కాలు విరిగింది లేకుంటే పైకి పోయేవాడివిఅన్నాడు. ఆ తర్వాత మరొక కుటుంబంలో ఇంకొకటి జరిగింది. దానికి ఇదే సమాధానం చివరకు ఎవరైతే అసిస్టెంట్ చిన్న గురువు ఉంటాడో, చిన్న గురువు దగ్గరకు వెళ్లి మీరు చెప్పే సూత్రం కరెక్టేనా అని అడిగితే (బెల్)ఆయన చెప్పినది, ఏమో నాకు తెలియదు కానీ, 600ల సంవత్సరాల నుంచి స్వామి దగ్గర ఉన్నాను. అట్లా ఇది ఏవిధంగా అయ్యిందంటే ఏది చెప్పినా కూడా నెగ్గించుకుంటున్నారు కానీ. (బెల్) కొన్ని, కొన్ని విషయాలు మాత్రం...

మిస్టర్ స్పీకర్ఃప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిఃమన పరిపాలన మంచిదే, ఇంత ఖచ్చితమైన మంచి పరిపాలనలో ఒక్కసారి ఫిగర్స్ చూసినట్లయితే. ఎందుకంటే చెప్పుకునే ప్రకారం అయితే వాస్తవానికి హైదరాబాదు నగరంలో ప్రతీ ఒక్కరికీ నాగరికత తెలియదు. మనం వచ్చిన తర్వాత నేర్పించాం. అసలు ఇంతకుముందు ఎవరికీ ఎటువంటి పరిచయం, సంస్కారం లేదు. మనమే చెప్పించాం. బాగానే ఉంది. ఇవన్నీ చెప్పుకుంటున్నాం, నమ్ముతున్నాం, నమ్మిస్తున్నాం. కాకపోతే 1994 సంవత్సరం నుంచి 2000 సంవత్సరానికి తీసుకుంటే ఆ పది సంవత్సరాలలో టోటల్ రెవిన్యూ డెఫిసిట్ ఎంత ఉందంటే రూ.21,000 కోట్లు నుండి 22,0000 కోట్లు రెవెన్యూ డెఫిసిట్ ఉంది. అదే 2004 సంవత్సరం నుంచి 2014 సంవత్సరానికి వస్తే రూ.11వేల కోట్లు రెవిన్యూ సర్‌ప్లస్‌లోకి వచ్చింది. 1994 సంవత్సరం నుంచి 2004 సంవత్సరానికి రూ.21,000 కోట్లు నుండి రూ.22,000 కోట్లు రెవిన్యూ డెఫిసిట్ అయితే అదే 2004 సంవత్సరం నుంచి 2014 సంవత్సరానికి రూ.11,500కోట్లు సర్‌ప్లస్. అదేవిధంగా దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న జనాభా దాదాపు 30శాతం. 2009-2010 సంవత్సరానికి 21శాతానికి తగ్గింది. 2004-05 సంవత్సరానికి 30శాతం, 2009-10సంవత్సరానికి వచ్చేసరికి 21శాతం ఉంది. ఆ తర్వాత 2011-12 సంవత్సరానికి 9శాతం. దాదాపు భారతదేశంలో తక్కువ శాతంగా నమోదయింది. 2004 తర్వాత వచ్చిన పరిపాలన మనకు దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న జనాభా 10శాతానికి తగ్గింది. Human Development Index అనేది కూడా అందరికీ నచ్చిన సబ్జెక్టు. 1991వ సంవత్సరంలో Human Development Index 9శాతం ఉంటే, 2001వ సంవత్సరానికి 10శాతం ఉంది. తొమ్మిది శాతం నుంచి 10 శాతానికి వచ్చింది. అదేవిధంగా Liabilities as a percentage of GSDP. మనకు ఉన్న అప్పును GSDP లో భాగంగా చూస్తే 1991వ సంవత్సరానికి 21శాతం ఉంది. 2004వ సంవత్సరానికి వచ్చేసరికి 32శాతానికి వెళ్లింది. మనకు 1991లో 21 నుంచి 2004లో 32 శాతానికి పెరిగింది. అంటే అప్పు 10శాతానికి పెరిగింది. మళ్లీ 2014వ సంవత్సరం వచ్చేసరికి 10శాతం అప్పు తగ్గింది. (బెల్) ఇవన్నీ చూసిన తర్వాత, మన పరిపాలన ఎంత మంచిదైనా కూడా ...(బెల్)

MR.SPEAKER: Please.

(అంతరాయం)

MR.SPEAKER: Now, I request the Leader of the House to give clarification and move the resolution on Special Status.

(అబద్దాలు వింటారు. నిజాలు వినడానికి ఓపిక లేదు. అన్యాయం అధ్యక్షా, దొంగ లెక్కలు వేసుకుంటున్నారు అని కొంతమంది ప్రతిపక్షసభ్యులచే అంతరాయం.)

మిస్టర్ స్పీకర్ఃప్లీజ్ దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడుఃఅధ్యక్షా, ఈరోజు అందరి అభిప్రాయం మన రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ కావాలి. అందులో రెండో ఆలోచన లేదు. స్పెషల్ స్టేటస్ హిస్టారికల్‌గా ఏవిధంగా వచ్చింది? ఏ విధంగా దీనిని బలహీనం చేశారనే విషయాన్ని ఒకసారి మనం analyze చేసుకోవాల్సిన అవసరం ఉంది. మొట్టమొదటిసారిగా 1968వ సంవత్సరంలో నిర్వహించిన National Development Council Meetingలో ఆరోజు కొన్ని రాష్ట్రాలకు ఏవిధంగా సహాయపడాలి అనుకున్నప్పుడు Gadgil Formula ని తీసుకువచ్చారు దానిని ఏప్రిల్ 1969వ సంవత్సరం నుంచి అమలు చేశారు. అస్సాం, జమ్ము అండ్ కశ్మీర్,నాగాలాండ్ ఈ మూడు రాష్ట్రాలకు ఇచ్చారు. ఆ తర్వాత చూస్తే మొదటిసారిగా 1968వ సంవత్సరంలో General, Special Category Status తీసుకువచ్చారు. దీని ప్రకారం... North Eastern States include చేసి Himachal Pradesh, North Eastern States, Sikkim ను include చేశారు. ఆ తర్వాత ఉత్తరాఖాండ్ ఇవన్నీ ఇన్‌క్లూడ్ చేసిన తర్వాత, 11 రాష్ట్రాలు అయ్యాయి. 1980 సంవత్సరంలో Gadgil Mukhergy ఫార్ములా తీసుకువచ్చారు. ఆ ఫార్ములా ప్రకారం 30శాతం స్పెషల్ స్టేటస్ ఏమి ఉన్నాయో ఆ స్టేట్స్‌కు ఖర్చు పెట్టి మిగిలిన 70శాతం మిగతా రాష్ట్రాలకు ఖర్చు పెట్టడం, దానికి కూడా ఒక ఫార్ములా క్రియేట్ చేసి ఏవిధంగా రావాలి నార్మల్ సెంట్రల్ అసిస్టెన్స్ గానీ, సెంట్రల్ అసిస్టెన్స్ గానీ ఇవన్నీ కూడా తీసుకొచ్చి 2009-2010 సంవత్సరం నుండి తీసుకువచ్చారు. 2010వ సంవత్సరంలో మళ్లీ దీనిని further గా dilute చేస్తూ ఏదైతే 2010వ సంవత్సరం వరకూ సెంట్రల్ వ్యాట్ గానీ, ఇన్‌కమ్ ట్యాక్స్ గానీ, సర్వీస్ ట్యాక్స్ బెనిఫిట్స్ ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2010వ సంవత్సరం నుంచి ట్యాక్స్ concessions అన్నీ discontinue చేశారు. అయితే హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖాండ్, జమ్ము అండ్ కశ్మీర్, నార్త్ ఈస్టరన్ స్టేట్స్‌కి ఇండస్ట్రీయల్ బ్యాక్‌వర్డ్‌నెస్ మీద ఇన్‌సెంటివ్స్ ఇచ్చారు తప్ప స్పెషల్ స్టేటస్‌తో ఇవ్వలేదు. అక్కడ నుంచి రెండూ సెపరేట్ చేశారు. అక్కడి నుంచి ఇవన్నీ అమలు అవుతూ వచ్చాయి. 2005-06వ సంవత్సరం నుంచి మొత్తం further గా ఛీజీజ్ఞా అయ్యింది. అప్పట్లో 56శాతం ఈ స్పెషల్ స్టేటస్ రాష్ట్రాలకు ఖర్చు పెడితే అది 15శాతానికి పడిపోయింది. ఇప్పుడు further గా చూస్తే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 14వ ఫైనాన్స్ కమీషన్‌లో 32శాతం నుంచి 42శాతం రాష్ట్రాలకు నిధులు ఇచ్చారు. To that extent another 10% central నుంచి వచ్చే సెంట్రల్ పోల్ కూడా తగ్గే పరిస్థితికి వచ్చింది. ఇది ఇప్పుడు కొత్తగా మీరు చూస్తే సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్స్ అన్నీ శివరాజ్ చౌహాన్‌తో ఒక మూడు సబ్ కమీటీలు వేశారు.

30/2-30 PM

స్వచ్ఛ్ భారత్ కింద ఒక సబ్‌కమిటీకి నేను కన్వీనర్‌గా ఉంటూ ఒక రిపోర్టు ఇవ్వబోతున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ మీద సబ్ కమిటీకి ప్రకాశ్‌సింగ్ బాదల్ గారిని కన్వీనర్‌గా తీసుకున్నారు. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో వాటికి చౌహాన్ గారితో సహా

తొమ్మిదిమంది ముఖ్యమంత్రులతో ఒక సబ్‌కమిటీ వేశారు. ఆ సబ్‌కమిటీ వారు కూడా ఏవిధంగా ఇవన్నీ ఇవ్వాలని ఎగ్జామిన్ చేస్తున్నారు. ఒక రిపోర్టు ఇవ్వబోతున్నారు. ఇవి వాస్తవాలు అధ్యక్షా, దానిపైన ఇంకా ఏదైనా సమాచారం ఉంటే తీసుకోవడానికి మనం చాలా క్లియర్‌గా ఉన్నాం. మనందరి ఆలోచన ఒకటే. స్పెషల్ స్టేటస్ వల్ల వచ్చే బెనిఫిట్స్ అన్నీ రావాలి. స్పెషల్ స్టేటస్ వల్ల వచ్చే బెనిఫిట్స్ కాకుండా రాష్ట్ర విభజన చట్టంలో ఏవైతే ఉన్నాయో అవి అన్నీ కూడా రావాలి. అన్ని రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి కావాలంటే, level playing field వచ్చే వరకూ మనం ఏమి చెయ్యాలో అవి కూడా చెయ్యవలసిన అవసరం ఉంది. అదేమాదిరిగా కొంతమంది రకరకాలుగా మాట్లాడుతున్నారు. ఈ సంవత్సరం ఏమి చేశారన్నారు. ఈరోజు మీరు చూస్తే మేము బడ్జెట్‌లో పెట్టుకున్నది రూ.8,647కోట్లు. సెంట్రల్ నుంచి వచ్చేది 2014-15సంవత్సరానికి రూ.11,814కోట్లు డ్రా చెయ్యగలిగాం. అంటే రూ.3,167కోట్లు అదనంగా డ్రా చెయ్యగలిగాం. ప్రతి ఒక్క స్కీమ్‌లో కూడా మాగ్జిమమ్ డబ్బు ఎక్కడ వస్తుందో అవన్నీ తీసుకోవడం జరిగింది. అయితే ఇక్కడ ఫైనల్‌గా ఆర్టికల్-3 గురించి కూడా చాలామంది ఎక్కువగా మాట్లాడుతున్నారు. ఆర్టికల్-3 ఉంది. దాని గురించి అనుమానం లేదు. కానీ ఆర్టికల్-3 అమలు చేసేటప్పుడు కన్సెన్సస్ బిల్డప్ చేసిన తరువాతనే అందరికీ న్యాయం చేసిన తరువాతనే చేశాం. ఇంకొకపక్క ఎం.ఎల్.ఏ రాజేంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ మీరు పట్టిసీమ కట్టకుంటే డబ్బులు ఇచ్చేవాళ్లు, రాజధాని నగర నిర్మాణం కోసం ల్యాండ్‌పూలింగ్ కింద భూములు తీసుకోకపోతే డబ్బులు ఇచ్చేవాళ్లు, మీరు శాశ్వతంగా పేదరికంలోనే ఉంటే వాళ్లు డబ్బులు ఇస్తారు. కాబట్టి మీరు పనిచేయవలసిన అవసరం లేదు అని మాట్లాడుతున్నారు. ఇంకొక పక్క దానికి contrary గా ఒకరు మాట్లాడుతున్నారు. మీరు అంతకుముందు చేశాం అని చెప్పారు. ఏం చేశారని అడుగుతున్నాను. మీరు ఒకటే గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. చరిత్ర ఎవరూ తిరగరాయలేరు. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. చరిత్ర చరిత్రగానే ఉంటుంది. ఎవరి పీరియడ్‌లో ఏం జరిగిందో ఒకసారి లైబ్రరీకి వెళ్లి, లేకుంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఫిగర్స్‌చూసుకుంటే మీకే అర్థం అవుతుంది. మీకు అర్థం కాకపోతే హైదరాబాదుకి వెళ్లి ఒక చిన్న కుర్రవాడిని ఎవరు అభివృద్ధి చేశారంటే ఆ కుర్రవాడు చెప్పే పరిస్థితి ఉంటుంది. ఒక ఆటోడ్రైవర్ కూడా చెప్పే పరిస్థితి ఉంటుంది.

(అధికారపక్ష సభ్యుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం చేయబడ్డాయి)

ప్రపంచం అంతా చెప్పే పరిస్థితి ఉంటుంది. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. పోయిన సంవత్సరం కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కంటే కూడా మనకి ఎక్కువ గ్రోత్ వచ్చింది. ఈ సంవత్సరం దేశంలోనే మొట్టమొదటిసారిగా క్వార్టర్లీ జి.ఎస్.డి.పి కూడా కాలిక్యులేట్ చేస్తున్నాం. నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ఈసారి జి.ఎస్.డి.పి 7శాతం వస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 9.6శాతానికి పెరిగింది.

(అధికార పక్ష సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు)

That is an achievement. కాబట్టి 2.6శాతం బెటర్‌గా పెరిగింది. గతంలో మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా కరవు తదితర ఇబ్బందులున్నా మేం చెయ్యగలిగాం. మేము ఒక ఫోకస్ అప్రోచ్ తీసుకున్నాం. తప్పకుండా మన కష్టం మనం పడతాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారం తీసుకుంటాం. రెండూ వస్తే ఈ దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధి అభివృద్ధి కోసం మనం దోహదం చేసే పరిస్థితి వస్తుంది. అందుకనే మీరు చెప్పింది ఒకటే కాకుండా కాంప్రహెన్సివ్ తీర్మానం పెట్టాం అధ్యక్షా. మళ్లీ ఒకసారి తెలుగులో చదివి వినిపిస్తాను.

ప్రత్యేక హోదా కోసం తీర్మానం

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్రా హోదా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 సంవత్సరంలో పొందుపరచిన అన్ని అంశాలను అమలు చేయాలని ఫిబ్రవరి 20, 2014న అప్పటి ప్రధానమంత్రి రాజ్యసభలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర పారిశ్రామిక మరియు ఆర్థికాభివృద్ధి కొరకు పన్ను రాయితీలు, నూతన రాజధాని నిర్మాణానికి ప్రత్యేక నిధులు, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి, ఆర్థిక లోటు భర్తీకి నిధుల విడుదల, 13వ షెడ్యూల్‌లోని విద్యా సంస్థల స్థాపన, ఇతర మౌలిక వసతుల కల్పన, చట్టంలోని సెక్షన్ 8 అమలు , పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణంతో సహా ఇచ్చిన అన్ని హామీలలో ఇక్కడ కొన్ని ఉన్నాయి. వాళ్లు ఇచ్చిన హామీలు కూడా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన కొన్ని institutions సహా అన్నీ హామీలు అమలు చేయడం ద్వారా పొరుగు రాష్ట్రాలు అభివృద్ధి చేందే విధంగా సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది."

అధ్యక్షా, నేను, నా ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోను ఎక్కడా రాజీ పడే పరిస్థితి లేదు. అన్ని విధాలా ప్రయత్నం చేశాం. ఒక సంవత్సరంలో ఎంత వరకూ తెచ్చుకోవాలో తెచ్చుకున్నాం. మన ప్రయత్నాలు మనం చేశాం. ఈరోజు చాలామంది మాట్లాడినట్లు, మొన్న అరుణ్‌జైట్లీ గారు మాట్లాడుతూ చాలా స్పష్టంగా ఆంధ్రప్రదేశ్ చట్టంలో పెట్టారు కాబట్టి ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ హక్కు (Right of Andhra Pradesh) అని చెప్పారు. మన హక్కుల కోసం అన్ని విధాలా గట్టిగా ప్రయత్నం చేసి సాధించుకోవడం కోసం సర్వశక్తులు ఉపయోగిస్తామని మరొక్కసారి తెలియజేసుకుంటూ, అధ్యక్షా మీ ద్వారా అందరినీ కోరుతున్నాను.. I request that the Resolution moved by me may be adopted unanimously.

(అధికారపక్ష సభ్యులచే హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు)

MR.SPEAKER: Now, the Government resolution moved by the Chief Minister is before the House.

Now the question is:

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక రాష్ట్రా హోదా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం **2014** సంవత్సరంలో పొందుపరచిన అన్ని అంశాలను అమలు చేయాలని ఫిబ్రవరి **20,2014**న అప్పటి ప్రధానమంత్రి రాజ్యసభలో ఇచ్చిన వాగ్దానాలు, రాష్ట్ర పారిశ్రామిక మరియు ఆర్థికాభివృద్ధి కొరకు పన్ను రాయితీలు, నూతన రాజధాని నిర్మాణానికి ప్రత్యేక నిధులు, ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి, ఆర్థిక లోటు భర్తీకి నిధుల విడుదల, **14**వ షెడ్యూల్‌లోని విద్యా సంస్థల స్థాపన, ఇతర మౌలిక వసతుల కల్పన, చట్టంలోని సెక్షన్ **8** అమలు , పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణంతో సహా ఇచ్చిన అన్ని హామీలలో ఇక్కడ కొన్ని ఉన్నాయి. వాళ్లు ఇచ్చిన హామీలు కూడా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన కొన్ని **institutions** సహా అన్నీ హామీలు అమలు చేయడం ద్వారా పొరుగు రాష్ట్రాలు అభివృద్ధి చేందే విధంగా సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది."

(PAUSE)

తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

MR. SPEAKER : Now, the House stands adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 2.36 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 2nd of September 2015.)

ANNEXURE

ప్రశ్న నెం.1332(11)

సర్వశ్రీ/శ్రీమతి
రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు,
రాజన్నదొర పీడిక,
పాముల పుష్ప శ్రీవాణి,
– ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

ప్రశ్న నెం.1410(12) **శ్రీ వి. ప్రభాకర్ చౌదరి,**
– ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

:2:

శాసన ప్రశ్న నెం.1410లోని (ఎ), (బి), (సి) ఖండాలకు సమాధానం

ఎ) రాష్ట్రంలో అనంతపురము మరియు కొన్ని ఇతర జిల్లాల్లో నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలను జారీ చేస్తున్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసా, అయితే, ఆ వివరాలు ఏమిటి,

ఎ) పోలీసు శాఖ అనంతపురము జిల్లాలో 17,100 ఖాళీ నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను స్వాధీనం చేసుకుంది. ఇంకనూ, రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు ప్రత్యేక బృందాలు తమ అధికార పరిధిలోని బ్యాంకులను తనిఖీ చేసి, 1843 నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను (వినుకొండ పోలీసు స్టేషన్ పరిధిలో 35, నూజెండ్ల మండలం 1, పెదకూరపాడులో 4 స్వాధీనం చేసుకోవడమయింది.

బి) అందుకు బాధ్యులైన వ్యక్తుల వివరాలు

బి) అనంతపురము జిల్లాలో ఎఫ్ఐఆర్‌లో చేర్చిన 20 మందిలో 7గురు గ్రామ రెవెన్యూ అధికారులు (ప్రస్తుతం పనిచేస్తున్నవారు 6, పదవీ విరమణ చేసిన వారు 1.) ఒక గ్రామ రెవెన్యూ సహాయకుడు, ఒక జూనియర్ అసిస్టెంట్ ఉన్నారు. వారెవరంటే
1.బి.జగన్ మోహన్ రెడ్డి, 2.వి.బాలపెద్దన్న,
3.ఎస్.గోపాల్, 4.ఎ.మధుసూధన్ నాయుడు,
5. ఎం.నాగరాజారావు, 6. ఎం.రమేష్,
7. ఎం.ఆదినారాయణ, 8. వి.వెంకటపతి,
జూనియర్ అసిస్టెంట్, 9. ఎ.మల్లేష్ నాయుడు,
గ్రామ రెవెన్యూ సహాయకుడు,
గుంటూరు జిల్లాలో ఒక మండల
రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పెద్దారపు సాంబశివరావు,
5గురు వి.ఆర్.ఓ.లు వారెవరంటే,
1.బి.సురేష్ బాబు, 2.డి.నాసర్ సాహెబ్,
3.బి.మారుతి సురేష్, 4.జె.రామస్వామి,
5.పి.శామ్యూల్‌ల ప్రమేయమున్నది.

:3:

ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాలో శ్రీమతి వి.లావణ్య అనే పేరుగల ఒక తహసీల్దారుతో సహా 5గురు వ్యక్తుల ప్రమేయమున్నది.

సి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు

బి) ప్రభుత్వం ఈక్రింది చర్యలు తీసుకున్నది.

1. ప్రమేయమున్న వ్యక్తులందరిపై క్రిమినల్ కేసులను నమోదు చేయడమయింది.

2. ప్రమేయమున్న సిబ్బందిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడమయింది.

3. జారీలో ప్రమేయమున్న బాతలపల్లిలోని 'శ్రీ సాయి మీ-సేవా కేంద్రం' అనే పేరుగల ఒక మీ-సేవా కేంద్రాన్ని మూసివేసి, శ్రీ పరశురాం అనే పేరుగల మీ-సేవా కేంద్రం నిర్వాహకుడిని పోలీసులు అరెస్టు చేశారు.

4. ప్రత్యేక బృందాలు వారి అధికార పరిధిలోని బ్యాంకులను తనిఖీ చేశాయి. నకిలీ పాసు పుస్తకాలను పొందిన వ్యక్తులపై క్రిమినలు కేసులను నమోదు చేయడమయింది.

---

5. అన్ని మండలాల్లో లభ్యంగా వున్న వినియోగించని మాన్యువల్ పట్టాదారు పాసు పుస్తకాలన్నింటిని స్వాధీనం చేసుకోని, వాటిని జాయింట్ కలెక్టర్ల వ్యక్తిగత సంరక్షణలో వుంచి, ఆ విధంగా అనుసరించాలని కలెక్టర్లందరికి భూ పరిపాలన ప్రధాన కమీషనరు తెలియజేశారు.

6. మాన్యువల్ పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేయరాదని కూడా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇ-పట్టాదారు పాసుపుస్తకాలను మాత్రమే జారీ చేయడమవుతుంది.

7. 10.08.2015 నుండి 31.08.2015 వరకు రికార్డులను తాజాపరచడం కోసం రాష్ట్రమంతటా 'మీ ఇంటికి మీ భూమి' (ఎంఐఎంబి) అనే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాన్ని, ప్రారంభించడమయింది. కార్యక్రమంలో భాగంగా, వెబ్ ల్యాండ్ డేటాను మార్పు చేయడం మరియు తాజా పరచడం కోసం రైతులందరికీ '1-బి ఉదాహ్నతి'ను పంపిణీ చేయడం జరిగింది.

ప్రశ్న నెం.1339(13)

సర్వశ్రీ/శ్రీమతి
వై. విశ్వేశ్వర రెడ్డి
నారాయణ స్వామి
కాకాని గోవర్ధన్ రెడ్డి,
డా|| గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి
అత్తర్ చాంద్ భాషా,
– ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

ప్రశ్న నెం.1413(14)

సర్వశ్రీ/శ్రీమతి
గోరంట్ల బుచ్చయ్య చౌదరి,
డా|| ఆకుల సత్యనారాయణ
కొత్తపల్లి శామ్యూల్ కుమార్,
– ఎం.ఎల్.ఏ.లు,

**గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

ప్రశ్న నెం.1455(15)

సర్వశ్రీ
ఆళ్ళ రామకృష్ణారెడ్డి,
కొడాలి శ్రీవెంకటేశ్వరరావు,
మొహమ్మద్ ముస్తాఫా షేక్,
పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,
డా|| గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,
– ఎం.ఎల్.ఏ.లు,

**గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

ప్రశ్న నెం.1477(16) **శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డి,**
– ఎం.ఎల్.ఏ.లు,

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి, ఎం.ఎల్.ఏ. గారు ఇచ్చిన నోటీసులోని ప్రశ్న నెం. 1477లోని (డి) భండానికి సమాధానం :

1. అర్హులైన లబ్దిదారులు	తెల్లరేషన్ కార్డు / బిపిఎల్ కార్డులను కలిగివున్న రాష్ట్ర బిపిఎల్ జనాభా (పౌర సరఫరాల శాఖ గణాంకాల ప్రకారం దాదాపు 129.44 లక్షల కుటుంబాలు)
2. అర్హతా ప్రమాణం	తెల్లరేషన్ కార్డు / బిపిఎల్ కార్డు
3. అధారపడిన వారికి అర్హతా ప్రమాణం	తెల్లరేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరు
4. ఆర్థిక వర్తింపు	ఒక్కో సంవత్సరానికి ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా రూ. 2.5 లక్షలు
5. ప్రీమియం విరాళం	లబ్దిదారుల నుండి ఏ విధమైన విరాళం వసూలు చేయడం లేదు. పథకం మార్గదర్శకాల ప్రకారం, చికిత్సకయ్యే మొత్తం వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది.
6. సర్వీస్ ప్రొవైడర్	నెట్‌వర్క్ ఆసుపత్రులను ఈ పథకం క్రింద జాబితా పర్చడమయింది. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో డా॥ ఎన్‌టిఆర్. వైద్య సేవ క్రింద ఈ తేదీనాటికి 290 ఆసుపత్రులను జాబితాపర్చడమయింది.
7. వర్తించే వ్యాధులు	1044 వ్యాధులను గుర్తించడమయింది. 1044 వ్యాధులకు గాను, 133 వ్యాధులను ప్రభుత్వ నెట్‌వర్క్ ఆసుపత్రులకు మాత్రమే కేటాయించడమయింది. రోగి నమోదయినప్పటి నుండి డిశ్చార్జ్ అయిన 10 రోజుల వరకు కూడ నగదురహిత చికిత్స అందించడమవుతున్నది.

8. తదనంతర చికిత్స	డిశ్చార్జ్ అయిన తేదీ నుండి ఒక సంవత్సరం వరకు తదనంతర గుర్తించిన 138 వ్యాధులకు నగదురహిత వైద్యం కొనసాగించడమవుతుంది.
9. ఆరోగ్య శిబిరాలు	జిల్లా కలెక్టర్ ఆమోదించిన ట్రస్ట్ కార్యక్రమం ప్రకారం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తాయి. ఆరోగ్య శిబిరాలలో రోగులను పరీక్షించడమవుతుంది. ప్రాధమిక పరీక్షలు చేసి, తదుపరి చికిత్స కోసం రోగులను నెట్‌వర్క్ ఆసుపత్రులకు పంపడమవుతుంది.
10. సామాజిక తనిఖీ	ముఖ్యమంత్రి గారు సంతకం చేసిన లేఖ ద్వారా పథకంలో చికిత్స పొందిన రోగుల ఫీడ్‌బ్యాక్‌ను తీసుకోవడమవుతున్నది.
11. 104 సేవా కేంద్రము	వివిధ వర్గాల ద్వారా అందిన ఇబ్బందులు, పథకం వర్తింపు, ప్రయోజనాలు, వ్యాధులు, నెట్‌వర్క్ ఆసుపత్రుల నగదురహిత వైద్యం, క్లెయిమ్ స్థితి మరియు ఏదైనా ఇతర సమాచారం కోసం సంబంధించిన అందిన ఫిర్యాదులు ఇన్-కమింగ్ మరియు ఔట్ గోయింగ్ ఫోన్ కాల్స్‌ను నిర్వహించే ఒక సమగ్ర కాల్ సెంటర్.
12. పథకం సమీక్ష	ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన గల ధర్మకర్తల మండలి.

ప్రశ్న నెం.1338(17)

సర్వశ్రీ / శ్రీమతి
అనిల్ కుమార్ పోలుబోయిన,
ఎన్.అమరనాధ రెడ్డి,
కోన రఘుపతి,
ఈశ్వరి గిడ్డి,
నారాయణ స్వామి,
కలమాట వెంకట రమణ మూర్తి,
– ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

ప్రశ్న నెం.1405(18)

సర్వశ్రీ / శ్రీమతి
తెనాలి శ్రావణ్ కుమార్,
కాగిత వెంకట రావు,
తంగిరాల సౌమ్య,
బోడె ప్రసాద్,
బి.కె. పార్థసారధి,
– ఎం.ఎల్.ఏ.లు,

**గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

నిత్యావసర సరకులు సక్రమంగా పంపిణీ జరిగే విధంగా చేయడానికి మరియు నిత్యావసర సరకుల మళ్ళింపును నిరోధించడానికి శాఖీయ అమలు, నిఘా అమలు అధికారుల ద్వారా చౌకధరల దుకాణాలను నియతకాలాలలో తనిఖీ చేయడం.

ప్రశ్న నెం.1494(19) **శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి,**
– ఎం.ఎల్.ఏ.,

**గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

కేంద్ర సహాయ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు :-

వరుస సంఖ్య	జిల్లా	మంజూరు చేసిన విద్యార్థుల సంఖ్య	మంజూరు చేసిన మొత్తం	విధులను విడుదల చేసిన విద్యార్థుల సంఖ్య	విడుదల చేసిన మొత్తం
1.	అనంతపురము	15435	32603640	15435	32603640
2.	చిత్తూరు	16405	27388600	16405	27388600
3.	తూర్పు గోదావరి	718	1597400	713	1584360
4.	గుంటూరు	10902	23693580	10902	23693580
5.	కడప	29879	61117560	29877	61115540
6.	కృష్ణా	6026	15056020	6026	15056020
7.	కర్నూలు	28788	60343800	28663	60066460
8.	నెల్లూరు	10476	27273720	10468	27253720
9.	ప్రకాశం	6044	13439100	6044	13439100
10.	శ్రీకాకుళం	123	319180	119	303180
11.	విశాఖపట్నం	1989	6730560	1941	6586520
12.	విజయనగరం	374	986740	358	950700
13.	పశ్చిమ గోదావరి	3903	8974200	3903	8974200
	మొత్తం :	131062	279524100	130854	279015620

బహుళ రంగ అభివృద్ధి కార్యక్రమం (ఎంఎస్‌డిపి) :

వరుస సంఖ్య	జిల్లా	పట్టణం పేరు	మొత్తం వ్యయం			సంబంధిత అధికారులకు ముందస్తు చెల్లింపులు చేయడమయింది
			పిఎస్ఎస్	ఎంఎస్ఎస్	మొత్తం	
1.	అనంతపురము	కదిరి	319.86	107.82	427.68	159.21
2.		గుంతకల్	488.19	163.93	652.13	243.37
		ఉప-మొత్తం	808.05	271.75	1079.81	402.58
3.	కర్నూలు	ఆదోని	711.42	107.82	819.24	354.99
		ఉప-మొత్తం	711.42	107.82	819.24	354.99
4.	కడప	రాయచోటి	897.30	169.38	1066.69	448.17
5.		ప్రొద్దుటూరు	319.86	107.82	427.68	159.21
		ఉప-మొత్తం	1217.16	277.20	1494.37	607.38
6.	గుంటూరు	నరసరావుపేట	768.98	120.32	895.99	383.76
		ఉప-మొత్తం	768.98	120.32	895.99	383.76
	వెరశి మొత్తం		3505.61	777.09	4289.41	1748.71

సి) నిధులను వినియోగించడం కోసం తీసుకోనున్న చర్యలు :

ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు :

కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్పులను ఇ-పాప్ ద్వారా అమలు చేయడమయింది. ఇందులో స్కాలర్‌షిప్పులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేయడమయింది. (లబ్దిదారుకు నేరుగా బదిలీ చేసే (డిబిటి) పథకం).

బహుళరంగ అభివృద్ధి కార్యక్రమం (ఎంఎస్‌డిపి) :

ఎంఎస్‌డిపి కార్యక్రమం అమలు, నిధుల సమగ్ర వినియోగం కోసం అవసరమైన చర్యను తీసుకోవలసిందిగా సంబంధింత జిల్లాల కలెక్టర్లు & జిల్లా మేజిస్ట్రేట్‌లను ఆదేశించడమయింది. అంతేగాక, ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమ సమావేశాల్లో ఎంఎస్‌డిపి ప్రగతిని సమీక్షించి ఎప్పటికప్పుడు పాటింపు నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని కూడా కోరడమయింది.

ప్రశ్న నెం.1616(20)

సర్వశ్రీ
బోండా ఉమా మహేశ్వర రావు,
మోదుగుల వేణుగోపాలరెడ్డి,
– ఎం.ఎల్.ఏ.లు,

**గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా ఃఃః

Answer to the LAQ No. 1616 (S) notice given by Sri Bonda Uma Maheswara Rao & Sri Modugula Venugopala Reddy, Hon'ble MLA's

S. No.	Sample lifted from the District	Nature of sample & Code No.	Analytical Report No. & date	Result of Analysis
1	Visakhapatnam	Pine Apple 028/VSP/DI/04826/ 2015	444/2015-16, dt 19-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
2	-do-	HImachal Apple 028/VSP/DI/04827/2015	449/2015-16, dt 19-08-2015	-do-
3	-do-	Papayya 028/VSP/DI/04828/2015	448/2015-16, dt 19-08-2015	-do-
4	-do-	Green Apple 028C/03794/2015	1897/SFL/2015, 26-08-2015	Sample is **coated with paraffin wax**. Thus violating Regulations 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
5	-do-	Apple 028D/3701/2015	1897/SFL/2015, 26-08-2015	Sample contains Calcium carbide which is prohibited in ripening of fruits and also **coated with paraffin wax**. Thus violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
6	-do-	Grapes 028D/3702/2015	1897/SFL/2015, 26-08-2015	Sample contains Calcium carbide which is prohibited in ripening of fruits as per the Regulations 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction 7on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
7	-do-	Banana 028/VSP/DI/04829/2015	447/2015-16, dt 19-08-2015	-do-
8	-do-	Apples 003/VSP/DII/02782/2015	446/2015-16, dt 19-08-2015	-do-
9	-do-	Bananas 003/VSP/DII/02783/2015	445/2015-16, dt 19-08-2015	-do-
10	-do-	Pomegranate 003/VSP/DII/02784/2015	457/2015-16, dt 19-08-2015	-do-

11	**Vijayawada**	Banana 006DIII/03489/2015	441/2015-16, dt 19-08-2015	-do-
12	-do-	Pomegranate 006DIII/03490/2015	440/2015-16, 19-08-2015	-do-
13	-do-	Black Grapes 006DIII/03491/2015	439/2015-16, dt 19-08-2015	-do-
14	-do-	Apple 006DII/03498/2015	438/2015-16, dt 19-08-2015	-do-
15	-do-	Grapes 006DII/03499/2015	437/2015-16, dt 19-08-2015	-do-
16	**Chittoor**	Pomegranate 010/CTR/DI/04625/2015	452/2015-16, dt 19-08-2015	-do-
17	-do-	Apple 010/CTR/DI/04626/2015	456/2015-16, dt 19-08-2015	-do-
18	-do-	Sapota 010/CTR/DI/04627/2015	459/2015-16, dt 19-08-2015	-do-
19	-do-	Banana 010/CTR/DI/04628/2015	460/2015-16, dt 19-08-2015	-do-
20	**East Godavari**	Mosambi Fruit (బత్తాయి 029/EG/02247/2015	435/2015-16, dt 19-08-2015	-do-
21	-do-	Apple Fruit 029/EG/02248/2015	443/2015-16, dt 19-08-2015	-do-
22	-do-	Green Banana (పచ్చఅరటిపండుగ్) 029/EG/02249/2015	442/2015-16, dt 19-08-2015	-do-
23	**Guntur**	Apples 030/GMC/09025/2015	436/2015-16, 19-08-2015	-do-
24	-do-	Banana 030/GMC/09027/2015	450/2015-16, dt 19-08-2015	-do-
25	-do-	Papaya 030/GMC/09026/2015	455/2015-16, dt 19-08-2015	-do-
26	-do-	Pine Apple 030/GMC/09028/2015	451/2015-16, dt 19-08-2015	-do-

27	**Anantapuramu**	Sapota 013/ATP/DI/04709/2015	453/2015-16, dt 19-08-2015	-do-
28	-do-	Apples 013/ATP/DI/04710/2015	454/2015-16, dt 19-08-2015	-do-
29	**Srikakulam**	Banana 028/SKL/DI/03725/2015	453/2015-16, dt 19-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
30	-do-	Apples 028/SKL/DI/03726/2015		**Results are awaiting**
31	-do-	Apple 001/DII/SKL/03830/2015		**-do-**
32	-do-	Bananas 001/DII/SKL/03833/2015		**-do-**
33	-do-	Banana 028/SKL/DI/04813/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Ethepon which is pesticide listed in the Food Safety and Standards (Contaminants , Toxins & Residues) Regulations, 2011. Hence, it is **Unsafe**.
34	-do-	Black Grapes 028/SKL/DI/04814/2015	-do-	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
35	-do-	Pomegranate DIII 001/03826/2015	-do-	-do-
36	-do-	Apples DIII 001/03839/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
37	-do-	Bananas DIII 001/03840/2015	-do-	Sample contains Ethepon which is pesticide listed in the Food Safety and Standards (Contaminants , Toxins & Residues) Regulations, 2011. Hence, it is **Unsafe**.
38	**Vizianagaram**	Apples 028/VZM/DI-04809/2015	-do-	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
39	-do-	Black Grapes 028/VZM/DI-04810/2015	-do-	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**

40	-do-	Apples 028/VZM/DI-04852/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
41	-do-	Papaya 028/VZM/DI-04853/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
42	-do-	Pomegranate 002/DII/VZM-04023/2015		**Results are awaiting**
43	-do-	Sweet Lime 002/DII/VZM-04024/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
44	**Visakhapatnam**	Papaya Fruits 028/VSP/DI/04836/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
45	-do-	Bananas 028/VSP/DI/04864/2015	**-do-**	Sample contains Ethepon which is pesticide listed in the Food Safety and Standards (Contaminants , Toxins & Residues) Regulations, 2011. Hence, it is **Unsafe**.
46	-do-	Pomegranate 028/VSP/DI/04837/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
47	-do-	Pine Apple 028/VSP/DI/04838/2015	**-do-**	**-do-**
48	-do-	Apple 028D/03703/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
49	-do-	Hyderabad Laddu Melon 028D/03704/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
50	-do-	Apples 028/VSP/DII/04876/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**

51	-do-	Mosambi 028/VSP/DII/04877/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
52	-do-	Papaya 028E/03796/2015	**-do-**	**-do-**
53	-do-	Battai 028E/03797/2015	**-do-**	**-do-**
54	**East Godavari**	Banana Fruit 029/DI/KKD/02287/2015	**-do-**	Sample contains Ethepon which is pesticide listed in the Food Safety and Standards (Contaminants , Toxins & Residues) Regulations, 2011. Hence, it is **Unsafe**.
55	-do-	Lemon fruit (నిమ్మ పండు) 029/DI/KKD/02300/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
56	-do-	Pineapple Fruits 029/DI/KKD/02299/2015	**-do-**	**-do-**
57	**West Godavari**	Banana 029/WG/02263/15	**-do-**	Sample contains Ethepon which is pesticide listed in the Food Safety and Standards (Contaminants , Toxins & Residues) Regulations, 2011. Hence, it is **Unsafe**.
58	-do-	Banana 005DIII/03680/2015		
59	-do-	Mosambi Fruits 005II-0391/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
60	**Krishna**	Bopayya 006DIII/03492/2015	**-do-**	**-do-**
61	-do-	GangiRegi Pallu 006DIII/03493/2015	**-do-**	**-do-**
62	-do-	Mosambi 006DII/04904/2015	**-do-**	**-do-**
63	-do-	Pomegranate 006DII/04905/2015	**-do-**	**-do-**
64	**Guntur**	Bathai Pandlu 030/GMC/01945/2015		**Results are awaiting**
65		Papaya 030/GMC/01946/2015		**-do-**

66	**Prakasam**	Simla Apples 030/PKM/01955/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
67	-do-	Pomegranate 030/PKM/01956/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
68	-do-	Battai Kayalu 030/PKM/01957/2015	**-do-**	**-do-**
69	-do-	Banana Fruits 030/PKM/01958/2015	**-do-**	Sample contains Ethepon which is pesticide listed in the Food Safety and Standards (Contaminants , Toxins & Residues) Regulations, 2011. Hence, it is **Unsafe**.
70	**Nellore**	Pomegranate 030/NLR/01969/2015		**Results are awaiting**
71	-do-	Apple 030/NLR/01969/2015		**-do-**
72	-do-	**Green Banana** 009B/03558/III/2015		**-do-**
73	-do-	Apple 009B/03559/III/2015		**-do-**
74	-do-	Battai 009III/03566/2015		**-do-**
75	-do-	Pomegranate 009III/03567//2015		**-do-**
76	**Kadapa**	Sapota 011/KDP/DI/04405/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
77	-do-	Apples 011/KDP/DI/04406/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
78	-do-	Apples 011/KDP/DI/04407/2015	**-do-**	-do-
79	-do-	Banana 011/KDP/DI/04408/2015		**Results are awaiting**

80	**Chittoor**	Banana 010/DII/04212/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
81	-do-	Banana 010/DII/04217/2015	**-do-**	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
82	-do-	Mosambi 010/DII/04218/2015		**Results are awaiting**
83	-do-	Banana 010/DII/04219/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Ethepon which is pesticide listed in the Food Safety and Standards (Contaminants , Toxins & Residues) Regulations, 2011. Hence, it is **Unsafe**.
84	**Anantapuramu**	Mosambi 013A/04312/2015	-do-	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits as per the Regulation 2.3.5 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
85	-do-	Apples 013A/04313/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**
86	-do-	Hybrid రేగిపండుళ్ 013/ATP/DI/04712/2015		**Results are awaiting**
87	-do-	(Mosambi) బతాంయులు 013/ATP/DI/04711/2015		**-do-**
88	**Visakhapatnam**	Green Apple 028D/03705/2015	Lr. No. 1897/SFL/2015 26-08-2015	Sample contains Calcium Carbide which is prohibited in ripening of fruits and also coated with Paraffin wax, violating Regulations 2.3.5 & 2.3.6 of Food Safety and Standards (Prohibition & Restriction on Sales) Regulations, 2011. Hence, it is **Unsafe**